సంపుటి : 74 సంచిక : 28 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ వైశాఖ శుద్ధ అష్టమి

09-15 మే 2022

వెల : ₹15/-



ఆంధ్రకు బుల్‌డోజర్ రావాలి!



# తాయిలాలతో తంటా!

శ్రీలంకలో ఉత్పన్నమైన సమస్యలు, వాటి వెనుక కారణాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన లేకుండా ఉన్నతాధికారులు దేశ ప్రధాని ముందు మాట్లాడతారని అనుకోవలసిన పనిలేదు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.300/-




వెల : ₹.390/-




వెల : ₹.200/-




వెల : ₹.100/-




వెల : ₹.200/-




వెల : ₹.250/-




వెల : ₹.250/-




వెల : ₹.250/-




వెల : ₹.799/-




వెల : ₹.695/-




వెల : ₹. 799/-




వెల : ₹.595/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ – 2, దూరవాణి : 63035 41244



చీకట్లోనే నక్షత్రాలు కనపడతాయి...
అలాగే కష్టాల్లోనే సత్యాలు తెలుస్తాయి...
శ్రీ జగద్గురు
ఆది శంకరాచార్య
జయంతి (మే 6) సందర్భంగా హిందూ బంధువులకు
శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా – సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

అవాంఛనీయ ఘటనలు వరసగా జరిగిపోతున్నాయి. ఒక పథకం, భారీ ఖర్చు ఉంటే తప్ప, ఇంత పకడ్బందీగా వాటికవే జరగవు. ఇంత పెద్ద దేశంలో, భిన్నత్వంలో ఏకత్వమే ప్రత్యేకతగా ఉన్న భూమి మీద విభేదాలు సహజం. కానీ ఇవాళ కనిపిస్తున్నవి దేశ సమగ్రతకూ, ఆ ఏకత్వానికి ముప్పు తెచ్చేవి. అందరినీ ఒకే గాట కట్టే ఉద్దేశం ఎవరికీ లేకున్నా, మైనారిటీలలో కొందరు సంయమనం, సయోధ్య అనే భావనలకు దూరంగా జరుగుతూ, మెజారిటీ వర్గాన్ని క్షోభకు గురి చేస్తున్నారు. అధికారమే పరమావధిగా, అందుకు బీజేపీని కూల్చడమే లక్ష్యంగా ఆ మైనారిటీల చర్యలకు విచక్షణా రహితంగా, అర్ధరహితంగా కొందరు వత్తాసు పలుకుతున్నారు. వాళ్లెవరు? ఈ దేశంలో హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉంటేనే భిన్నత్వంలో ఏకత్వం నిలబడుతుందన్న శాశ్వత సత్యాన్నీ, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, అందరికీ సమాన హక్కులు, మహిళల ఆత్మగౌరవం, సామాజిక భద్రతలకు భరోసా కూడా అదేనని గుర్తించడానికి నిరాకరిస్తున్న మూర్ఖులే.

కానీ మైనారిటీలను దూరం చేసుకోవడం భారత్ అనే భావనను పరిపూర్ణంగా విశ్వసించే వారి ఉద్దేశం కాదన్నది స్పష్టం. దొంగ ఉదారవాదులు, కుహనా సెక్యులరిస్టులు నిరంతరం ఆడిపోసుకునే ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాటలు, చర్యలు ఎంత హుందాగా ఉన్నాయో దేశంలో చాలామంది గ్రహించారు. హిందువుల సామాజికోత్సవాలను హింసాత్మకం చేయడం, స్వమతమే స్పష్టతనివ్వని హిజాబ్ వంటి అంశంతో శాంతిభద్రతల సమస్యను సృష్టించడం, పాఠశాలల్లో బాహాటంగా క్రైస్తవాన్ని రుద్దడం ఎవరు ప్రారంభించినవి? తాజాగా ఖలిస్తాన్ ఉద్యమాన్ని విమర్శిస్తూ పంజాబ్ శివసేన (బాల్ ఠాక్రే వర్గమని చెప్పుకున్నారు) ప్రదర్శన నిర్వహిస్తే, దానిని ఖలిస్తాన్‌వాదులు హింసాత్మకం చేయడం ఏమిటి? దీనిని బట్టి అక్కడ రైతు ఉద్యమం పేరుతో మొదలైన అరాచకంతో మళ్లీ ఆవహించిన ఖలిస్తానీవాదులను కొత్తగా ఏర్పడిన ఆప్ ప్రభుత్వం పోషిస్తున్నట్టేనా? కొందరు ముస్లింలకు భారత్ ప్రశాంతంగా

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ వైశాఖ శుద్ధ అష్టమి**


### లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**తాయిలాలతో తంటా!** 6లో

(మహిళ)
**సేవా దేవత** 10లో






నేతాజీ – ధారావాహిక
**ఉపసంహారం**
– ఎం.వి.ఆర్. శాస్త్రి 20లో

# జాగృతి

## సంపాదకీయం

ఉంటే నచ్చదు. కానీ, క్రైస్తవులకు, సిక్కులకు కూడా ఈ వేడిలోనే సమస్యలన్నీ గుర్తుకు రావడం ఏమిటి? సందట్లో సడేమియాల్లా భాషా వివాదమూ ఇప్పుడే ఒళ్లు విరుచుకునే ప్రయత్నం చేస్తున్నది. ఈ మధ్యలో లౌడ్ స్పీకర్ల రణగొణ ధ్వని మరొకటి.

‘హింస ఎవరికీ లాభం చేకూర్చదు. ప్రస్తుత వాతావరణంలో అన్ని వర్గాల వారు కలసికట్టుగా ఉండవలసిన అవసరం ఉంద’ని ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్ ఏప్రిల్ 28వ తేదీన పిలుపునిచ్చారు. దేశాన్ని కుదిపేస్తున్న ఘర్షణ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకునే డాక్టర్ మోహన్‌జీ ఈ

# హితబోధ ఎవరికి చేయాలి?

పిలుపునిచ్చారని వేరే చెప్పనక్కరలేదు. మహారాష్ట్రలోని కన్వారామ్ ధామ్‌లో జరిగిన ఉత్సవంలో డాక్టర్ మోహన్‌జీ పాల్గొన్నారు. ఏ సమాజమైనా హింసను పోషించాలనుకుంటే దానికి చేటుకాలం దాపురించినట్టేనని కచ్చితంగా హెచ్చరించారు. మానవత్వాన్ని కాపాడుకోవడానికి మనం అహింసామార్గంలోనే ప్రయాణించాలని అన్నారు. ఇటీవల హిందీ కేంద్ర బిందువుగా మొదలైన వివాదం కూడా ఆయన దృష్టి నుంచి తప్పించుకోలేదు. సింధి భాషనూ, సంస్కృతినీ రక్షించడానికి విశ్వవిద్యాలయం స్థాపించాలని చెబుతూ, ఈ దేశంలోని ప్రతి భాషకు ప్రత్యేకత ఉందనీ, మనది బహుభాషలు మాట్లాడేవారు నివసించే దేశమని గుర్తు చేశారు.

మతాన్ని బట్టి, పార్టీని బట్టి విమర్శించే వారికి తప్ప, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సెక్యులర్ ఆచరణ మిగిలిన అందరికీ కనిపిస్తుంది. దేశమంతా ఒక విధానం ఉండాలన్న ఆలోచన రాగానే ఆయనే అన్ని ప్రార్థనా స్థలాల మీది లౌడ్ స్పీకర్‌ల వినియోగానికి వెంటనే మార్గదర్శకాలు జారీ చేశారు. మే1వ తేదీ వరకు 53,000 అనుమతి లేని లౌడ్ స్పీకర్లు మౌనం దాల్చాయి. 60,000 స్పీకర్లు గొంతు తగ్గించుకున్నాయి. యోగిలోని నిష్పక్షపాత దృష్టికి మరొక నిదర్శనం– అయోధ్యలోని ఒక ఈద్గా మీద అభ్యంతరకర వస్తువులు విసిరిన (ఏప్రిల్ 26–27) ఏడుగురు హిందూ యోధ సంఘటన కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయించడం. దీనికి ప్రతిగా అన్నట్టు ఇతరులకు అసౌకర్యం కలిగించని రీతిలో రంజాన్ మాసంలోని ఆఖరి శుక్రవారం (ఏప్రిల్ 29) అల్విదా నమాజ్‌ను మసీదులలో, లేదా ఇళ్లల్లోనే నిర్వహించుకోవాలని, లౌడ్ స్పీకర్లను నియమాల పరిధిలోనే ఉంచాలని సున్నీ మతగురువు సుఫియాన్ నిజామీ (దారుల్ ఉలుమ్ ఫరాంగి మహల్) ఆదేశించారు. ఇటీవల పెద్ద సమస్యగా పరిణమిస్తున్న వీధులలో నమాజ్‌పై ముస్లింలకు మత గురువులు ఇలాంటి పిలుపునివ్వడం ఇదే తొలిసారి. తాను ప్రాతినిధ్యం వహించే గోరఖ్‌పూర్ ఆధ్యాత్మిక కేంద్రం మీద దాడికి యత్నించిన ముస్లిం మతోన్మాదిని యోగి ప్రభుత్వం చట్ట ప్రకారం అరెస్టు చేయించిందే తప్ప, ‘లేపె’య్యలేదు.

సెక్యులరిజం, మత సహనం హిందువులకు నేర్పించనవసరం లేదు. మైనారిటీలు కొందరు అల్లర్లు చేస్తారు. కానీ ఉదారవాదులు, మీడియా మత సహనం గురించి హిందువులకు సుద్దులు చెప్పడం అలవాటుగా మారింది. ఇంత వేడి వాతావరణంలో కూడా డాక్టర్ మోహన్‌జీ పిలుపు, యోగి చర్య స్మరణీయమైనవి కావా? ఘర్షణలకు కేవలం హిందువులనే తప్పు పట్టే ధోరణే మైనారిటీలకు అలుసైన సంగతి ఇంకెప్పుడు గుర్తిస్తారు? ఎప్పుడు మత ఘర్షణలు జరిగినా, అన్ని సందర్భాలలోను ఇదే పక్షపాత ధోరణి. ఎప్పుడైనా, కనీసం వాస్తవాలు వెలుగు చూసిన తరువాతైనా ‘ఇది తగదు’ అని, మైనారిటీలకు, ముఖ్యంగా మతోన్మాదం తలకెక్కిన ముస్లింలకు ఒక్క ఉదారవాది, ఒక్క సెక్యులరిస్టు, ఒక్క కాంగ్రెస్ నేత, ఒక్క కమ్యూనిస్టు ఇప్పటి వరకు చెప్పాడా?

★

09 మే 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



అంతర్జాతీయం

**మతోన్మాదులకు డ్యురాండ్ రేఖ చెప్పే గుణపాఠం**

26లో



వేదిక

**‘మత్తు’ వదిలించే మరో పోరుకు కదలాలి!**

36లో



4

ధారావాహిక నవల

**లంబసింగి రోడ్డు**

– డా।। గోపరాజు నారాయణరావు

32లో



కథ

**గుంతలు**

– మోహన్ దాసరి

40లో


| | | |
|---|---|---|
| రాష్ట్రానికి బుల్‌డోజర్ రావాలి! (ఆంధ్రప్రదేశ్) | - | 11 |
| మాట తూలనేల? నాలుక కరుచుకోనేల? (తెలంగాణ) | - | 14 |
| అవీ-ఇవీ | - | 16 |
| ఆధ్యాత్మికం | - | 18 |
| దుమారం వెనుక దురాలోచన (చర్చ) | - | 23 |
| విప్లవగీతికల ముషాయిరా అజీజున్ (అమృత్ మహోత్సవ్) | - | 28 |
| కాలం వెంట నడిచిన కలం (పుస్తక సమీక్ష) | - | 30 |
| తాంబూలం-7 (ఆరోగ్యం:ఆనందం) | - | 38 |
| వారెవ్వా! ముంతాజ్! (క్రీడ) | - | 43 |
| వార్తా విశేషాలు | - | 44 |
| బాలజాగృతి | - | 46 |
| వారఫలాలు | - | 48 |
| పదరసం | - | 49 |
| అభిమానుల ఆశలపై నీళ్లుచల్లిన ‘ఆచార్య’ (సినిమా) | - | 50 |

శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం చర్చ సందర్భంగా కొంతమంది ఉన్నతాధికారులు మన ప్రధానమంత్రి ముందు, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకి ఇస్తున్న ఉచితాలు, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అప్పులను ప్రస్తావించి, పరిస్థితి ఇలాగే కొనసాగితే మన దేశంలో కూడా శ్రీలంక ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని, సున్నిత హెచ్చరిక చేసినట్టు ప్రసార మాధ్యమాలు ప్రచారం చేశాయి. దీనికి సంబంధించి అధికారికంగా ఎటువంటి వివరణ వెలువడలేదు. సమావేశ పూర్తి వివరాలు, చర్చ జరిపిన అంశాలు, అధికారులు చెప్పిన అంశాలు, పూర్తి వివరణ అందుబాటులో లేవు. కాబట్టి వాస్తవాలు ఏమిటి అనేది చెప్పటం కష్టమే. కానీ, శ్రీలంకలో ఉత్పన్నమైన సమస్యలు, వాటి వెనుక కారణాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన లేకుండా ఉన్నతాధికారులు దేశ ప్రధాని ముందు మాట్లాడతారని అనుకోవలసిన పనిలేదు. దీనికి తోడు ఒక ప్రముఖ తెలుగ దినపత్రికలో వచ్చిన వార్త ఉంది. 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్ అభిప్రాయం అందులో ఉంది. ఉచితాలతో ఆర్థిక వ్యవస్థకు ముప్పు తప్పదనే ఆయన అన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాలకు ఉచితాలతో మరింత ముప్పు అని ఆయన చెప్పారు. తాయిలాల చుట్టూ తిరిగే రాజకీయం పెనుముప్పు అని తేల్చి చెప్పారు. అలాగే ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక కూడా ఉచితాలు ఆర్థికవృద్ధికి చేటు తెస్తాయా అంటూ పెద్ద విశ్లేషణ ఇచ్చింది. గతం నుంచి ఉచితాల మీద ప్రజల దృష్టి మళ్లింది.



# తాయిలాలతో తంటా!

ప్రధాని మోదీతో సమావేశంలో అధికారుల అభిప్రాయాలు (ఒకవేళ వెల్లబుచ్చి ఉంటే) వాటిని ప్రసారం చేసే క్రమంలో కొంత మార్పులు జరిగి ఉండవచ్చని అనుకోవలసి వస్తుంది. అలా ఎందుకు సందేహించవలసి వస్తుందంటే, శ్రీలంక సంక్షోభం స్థూలంగా విదేశీ మారక ద్రవ్య సంక్షోభం, ఆ దేశం పెద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగినన్ని లేక పోవటంవల్ల, అక్కడి పాలకుల తప్పిదాలవల్ల క్రొత్తగా అప్పుపుట్టక, అక్కడి ప్రజలకి అవసరమైన వస్తువుల్ని దిగుమతి చేసుకోలేక, అనేక వస్తువుల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే మన దేశంలో అటువంటి పరిస్థితి లేదు. మన విదేశీ మారకద్రవ్య నిల్వలు ప్రస్తుతం సంతృప్తికర స్థాయిలో ఉన్నాయి. మన విదేశీ అప్పు కూడా చాలా తక్కువ స్థాయిలో ఉంది. మన పరపతి కూడా అంతర్జాతీయ స్థాయిలో మెరుగుగా ఉన్నది, మన దిగుమతి ఎక్కువగా ఉన్నప్పటికి మన వాణిజ్యలోటు ప్రమాదకర స్థాయి లేదు కాబట్టి మనం కూడా శ్రీలంక వలె ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోతామనే అపోహలు, ఉన్నతాధికారులకి కలుగుతాయంటే వారి అభిప్రాయాలు ప్రసారం చేయటంలో లోపం / పొరబాటు లేదా అసంబద్ధంగా, అసంపూర్ణంగా జరిగి ఉండవచ్చు అనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికస్థితిని ప్రస్తావించారని అంటున్నారు కాబట్టి, పరిస్థితి ఇలాగే కొనసాగితే శ్రీలంక ప్రభుత్వం అప్పులు చెల్లించలేక, వడ్డీలు కట్టలేక డిఫాల్ట్ అయినట్టుగా, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాయిదాల చెల్లింపుల విషయంలో డిఫాల్ట్ అయ్యే ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం చెప్పి ఉండే అవకాశం ఉంది. దేశంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా అప్పులు చేయటం, ప్రభుత్వ ఆదాయంతో పొంతన లేకుండా ఖర్చులు చేయటం చేస్తున్నాయి కాబట్టి వ్యయ నియంత్రణ ఆవశ్యకతను చెప్పే క్రమంలో శ్రీలంక అప్పులను చెల్లించలేని పరిస్థితిని అధికారులు ప్రస్తావించి ఉండవచ్చు.




దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన అనంతరం ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై చర్చ జరిగింది. అప్పట్లో ప్రభుత్వాల ఆదాయం, అవి చేస్తున్న ఖర్చులు, చేస్తున్న అప్పులు, కల్పిస్తున్న సౌకర్యాలు, పెరుగుతున్న అవసరాలు, దేశ అవసరాలకు తగినంతా పెట్టుబడులు సమకూర్చటం, ప్రభుత్వాలు అవలంబించవలసిన ఆర్థిక క్రమశిక్షణ తదితర అంశాలపై చర్చ జరిగింది. ఆ చర్చవల్ల అనేక మార్పులు జరిగాయి. కొన్ని చట్టాలు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు చేసే అప్పులపై పార్లమెంటు, శాసనసభలు, చట్టాల ద్వారా పరిమితులు విధించాలంటూ చట్టం ఏదీ చేయలేదని కాగ్ తన నివేదికలో పదే పదే పేర్కొన్నది. అప్పట్లో దీనిపై కూడా చర్చ జరిగి అటువంటి పరిమితులు విధించటానికి Fical Responsibility and Budgetary Management (FRBM) చట్టాన్ని చేశారు. ఆ చట్టాల ప్రకారం దాదాపు అన్ని రాష్ట్రాలు తమ స్థూల ఉత్పత్తి GSDPలో 25శాతానికి మించకుండా అప్పులు చేసుకోవచ్చని, సాలీనా చేసే



అప్పు GSDPలో 3 నుంచి 5 శాతం లోపు ఉండేటట్టు శాసనాల ద్వారా పరిమితులు విధిం చాయి. అయితే అనేక కారణాలవల్ల మన దేశంలో అనేక ప్రభుత్వాలు ఈ పరిమితులను దాటి అప్పులు చేస్తున్నాయి. 2014-15 తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం చేస్తున్న అప్పులు వేగం పుంజు కున్నాయి. 2013-14లో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ద్రవ్యలోటు రూ. 2.47,650 కోట్లు. అందులో రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ నుంచి సేకరించిన అప్పు రూ. 1,63,570 కోట్లు మిగిలింది. LIC, NABARD, కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న అప్పులు, చిన్న మొత్తాల పొదుపు, ప్రావిడెంట్ ఫండ్ల వంటి మార్గాల ద్వారా సేకరించుకున్నాయి. 2014-15 నుంచి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పులు సాలీనా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | మార్కెట్ అప్పులు | ఇతర మార్గాల ద్వారా సేకరించింది | మొత్తం కో.రూ.ల |
|---|---|---|---|
| 2014-15 | 2,06,440 | 1,20,750 | 3,27,190 |
| 2015-16 | 2,58,367 | 1,62,303 | 4,20,670 |
| 2016-17 | 3,51,670 | 1,82,660 | 5,34,330 |
| 2017-18 | 3,44,616 | 65,878 | 4,10,494 |
| 2018-19 | 3,73,111 | 89,659 | 4,62,770 |
| 2019-20 | 4,97,410 | 27,300 | 5,24,710 |
| 2020-21 | 7,25,274 | 2,06,378 | 9,31,652 |

(సవరించిన అంచనాల ప్రకారం) (Source Min.of fin GaI)

ఇలా రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు చేస్తూ, అలా చేసిన అప్పులను పెట్టుబడులకు మాత్రమే కాక ఇతర అవసరాలకు కూడా ఖర్చు చేస్తున్నాయి. 2012-13 నుంచి దేశంలోని అన్ని రాష్ట్రాల మొత్తం రుణభారం ప్రతి సంవత్సరం (2014-15 మినహా) రెండంకెల స్థాయిలో పెరుగుతున్నది. 2020-21లో అప్పులూ ఎక్కువగా చేయవలసి వచ్చిందంటే అర్థం చేసుకో వచ్చు. ఎందువల్లనంటే ఆ సంవత్సరం కొవిడ్ మహమ్మారి వల్ల ప్రజల ఆదాయాలు తగ్గి ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. అందువల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గింది. కాని ఖర్చులు మాత్రం చేయవలసి వచ్చింది. కాబట్టి అప్పులు చేయక తప్పలేదని అర్థం చేసుకోవచ్చు. కాని 2016, 2017లో కూడా రాష్ట్రాల రుణభారం 19 శాతం, 18.4 శాతం వంతున పెరిగింది.

గత సంవత్సరం అంటే మార్చి 31, 2021 నాటికి రాష్ట్ర ప్రభుత్వాల రుణభారం రూ. 61,49,126 కోట్లు. ఆ భారాన్ని మన రాష్ట్రాల స్థూల ఉత్పత్తి (GSDP)లో పోల్చినప్పుడు 31శాతం దాటింది. GSDP అంచనాలను సవరించి మదింపు చేసినా FRBM చట్టంలో నిర్దేశించిన 25శాతం పరిమితి దాటిపోయింది. 2005-2010 మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ రుణాల కంటే, కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, ఇతర మార్గాల ద్వారా తమకు కావలసిన అప్పులు ఎక్కువగా సేకరించేవి. అందువల్ల అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వాల అప్పులలో మార్కెట్ అప్పుల వాటా 43.5 శాతం ఉండేది. క్రమంగా ఆ పద్ధతి మారి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అప్పులలో 2021-22 నాటికి మార్కెట్ అప్పుల వాటా 65శాతం దాటిపోయింది. ఏదైనా అప్పే! ఎక్కడ నుంచి అప్పు తెచ్చారు అనే అంశానికి ప్రాధాన్యత ఏమి ఉంది అనే సందేహం ఎవరికైనా కలగవచ్చు. LIC, NABARD లేక ఇతర ఆర్థిక సంస్థల నుంచి అప్పు తీసుకుంటే, ముందుగానే అప్పు ఎందుకు చేస్తున్నారో చెప్పాలి. అంటే అప్పుచేసిన నిధులను ఎక్కడ ఎట్లా ఖర్చు చేయ బోతున్నారో చెప్పాలి. వాటి నుంచి అప్పులు తీసు కుంటే ఆ నిధులను మౌలిక సదుపాయాల కల్పనకు పెట్టుబడి, వ్యయానికి మాత్రమే వాడాలి. వాటిని ముందుగా చెప్పిన వాటి మీదే పెట్టుబడి వ్యయంగా మాత్రమే వాడినట్టు వినిమయ పత్రం సమర్పించాలి.


# వార్డెన్, వంటమనిషి కావలెను

కరుణశ్రీ సేవా సమితి ద్వారా సైదాబాద్‌లో కారుణ్య సింధూ అరక్షిత బాలల ఆశ్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే!
ఈ ఏడాది నూతనంగా రెండవ యూనిట్‌గా కారుణ్య భారతి ఆశ్రమం, కేశవగిరి, చాంద్రాయణగుట్టలో ప్రారంభిస్తున్నాం.




ఈ ఆశ్రమంలో పనిచేయుటకు యోగ్యత గల వార్డెన్, వంటమనిషి కావలెను.
వసతి సౌకర్యం ఉంటుంది. తగిన వేతనం ఇవ్వబడును. భార్యభర్తలకు ప్రాధాన్యం.

Note : తల్లి, తండ్రి లేని అనాథ పిల్లలకు ప్రవేశం ఉచితము.
ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

పుప్పాల వెంకటేశ్వర రావు, కార్యదర్శి
7386247393/9849320610/8555800196

అప్పు ఇచ్చిన సంస్థల ప్రతినిధులు వచ్చినప్పుడు కల్పించిన సదుపాయాలు చూపించాలి. అదే మార్కెట్ నుంచి నిధులను అప్పుగా సేకరిస్తే వాటిని ఎలా వినియోగించారని ఎవరికీ చెప్పనవసరంలేదు. ఇతర ప్రభుత్వ వ్యయానికి సంబంధించిన నిబంధనలే ఈ నిధుల వినిమయానికి వర్తిస్తాయి కాని, ప్రత్యేకంగా ఎవరి అజమాయిషీ ఉండదు. అంటే మార్కెట్ నుంచి సేకరించిన అప్పుల వినిమయానికి పాలకులకి అధిక స్వేచ్ఛ ఉంటుంది, కాబట్టి ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వాటివైపే ఎక్కువ దృష్టి పెడుతున్నాయి.

మార్కెట్ నుంచి సేకరించిన అప్పులను కేవలం పెట్టుబడి వ్యయానికే ఖర్చు చేయాలన్న నిబంధన లేదు. మార్కెట్ నుంచి నిధులను అప్పులుగా సేకరించటం చాలా తేలిక. రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ రిజర్వు బ్యాంకుకు నిధుల నిమిత్తం ప్రభుత్వ బాండ్ల వేతనానికి లేఖ రాస్తే చాలు రిజర్వు బ్యాంకు ప్రభుత్వ బాండ్లను వేలం వేసి నిధులు



సమకూరుస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇటీవలి కాలంలో మార్కెట్ నుంచి నిధులను సేకరించటం పెంచింది. 2020–21 నాటికి కేంద్ర ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ. 1,16,97,896 కోట్లు కాగా అందులో ఇలా మార్కెట్ల ద్వారా సేకరించింది రూ. 78,59,506 కోట్లు. అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ల నుంచి నిధులు సేకరించటం వల్ల పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు, బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు లభించటం కష్టమవుతుంది. దానివల్ల వారు తమ అవసారలకు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిధులు సేకరించవలసివస్తుంది. దాంతో పరిశ్రమలు, వ్యాపారవర్గాల పెట్టుబడుల భారం పెరుగుతుంది. వ్యాపారవేత్తల, పారిశ్రామికవర్గాల ఖర్చులు పెరిగితే వస్తు సేవల ఖరీదు పెరుగుతుంది. వర్తమాన కాలంలో అంతర్జాతీయ మార్కెట్లు మన మార్కెట్లతో సమీకృతమయ్యాయి కాబట్టి మన వస్తు సేవల ధరలు పెరిగితే మన ఉత్పత్తుల అమ్మకాలు తగ్గి, దిగుమతులు పెరగటంతోపాటు వాణిజ్యలోటు పెరుగుతుంది. మన ఉత్పత్తులకి గిరాకీ తగ్గితే మన దేశంలో ఉపాధి అవకాశాలు, ఆశించిన మేరకు పెరగవు. పేదరికం కూడా ఆశించిన మేరకు తగ్గదు.

అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, ఉచితాలపై ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇలాంటి సంక్షేమ పథకాల వల్ల రాజకీయ లబ్ధి, అధికార ప్రాప్తి ఉంటుంది. కాబట్టి, పాలక వర్గాలు ఇటువంటి ప్రజాకర్షక పథకాలపై ఎక్కువ ఖర్చు చేయటం అలవాటుగా మారింది. ఇలాంటి ఖర్చులను సమర్థించటానికి అనేక సిద్ధాంతాలు, నివేదికలు తయారవ్వటంలో పాలకవర్గాలకు మరింత బలం చేకూరి, ఆర్థిక క్రమశిక్షణ విస్మరించి కేవలం ప్రజాకర్షణే ధ్యేయంగా పథకాలను ప్రవేశ పెట్టటం జరుగుతున్నది. ప్రజాకర్షక పథకాలు పెరగటంవల్ల ప్రభుత్వ ఆర్థిక వనరులపై వత్తిడి పెరుగుతున్నది. అవసరాలకు తగినంత ఆదాయాన్ని సమకూర్చుకోలేక అప్పులు చేస్తూ, అయినా అవసరాలు పెరుగుతుండటంతో ప్రభుత్వాలు గతంలోవలె మౌలిక సదుపాయాలు కల్పించడానికి పెట్టుబడి వ్యయం చేయడానికి ఆర్థిక వనరులు లేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించటం పెరిగిపోయింది.

క్రమంగా ప్రభుత్వాలు మౌలిక సదుపాయాల కల్పనను ప్రైవేటు భాగస్వామ్యం పేరుతో వాటిని వ్యాపారంగా మార్చింది. సదుపాయాల కల్పనకు బదులుగా సంక్షేమ పథకాలు ఉచితాలపై ప్రభుత్వ పాలకులు ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. ప్రజా సంక్షేమం పేరుతో అనేక రకాల ప్రజాకర్షక పథకాలను అమలు జరపటం పెరిగిపోయింది. మన సంప్రదాయంలో దానానికి అత్యంత ప్రాధాన్యం ఉన్నది. అటువంటి పనే ప్రభుత్వాలు చేస్తుంటే మెచ్చుకోవలసిందిపోయి ఆక్షేపించటం దానిపై చర్చ జరపటం ఎంతవరకు సబబనే సందేహం కలగటం సహజం. ప్రభుత్వాలు తమకు పన్నుల రూపంలో కాని, పన్నేతర రూపంలోకాని సమకూరే ఆదాయంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుతుంటే చర్చకు సహేతుక ఆధారం ఉండదు. అయితే అలా చేయకుండా ఆదాయంతో పొంతన లేకుండా ఉచితాలు, ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తూ వాటికోసం అప్పులు చేయటం, ఇతర వ్యవస్థలను ప్రభావితంచేసి ప్రజలపై అదనపు భారం మోపడం, ఆర్థిక స్థితిని ఇబ్బందికరంగా తయారుచేయటం, ప్రభుత్వం చెల్లించవలసిన చెల్లింపులు వాయిదాలు వేయటం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాబట్టి ఈ అంశాలపై చర్చ జరపవలసిన ఆవశ్యకత ఏర్పడినది. అలాగే సంక్షేమ పథకాలు ఎవరికి వర్తింపచేయాలి, ఏ వర్గాలకి అందించాలి, వాటిపై పరిమితులు ఉండాలా అనే అంశంపై కూడా చర్చ జరగవలసిన అవసరం వుంది. ప్రభుత్వాలు ఇన్ని దశాబ్దాలుగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా దేశంలో పేదరికం ఆశించినంత మేరకు తగ్గకపోవటానికి కేవలం



పథకాల అమలలో లోపం, అవినీతి మార్గాలు కారణమా లేక మన పథకాలు, ప్రోత్సాహకాలు రూపకల్పనలోనే లోపం ఉన్నదా? అలాగే మన నిర్ణయించుకొంటున్న ప్రాధాన్యతలు సరైన లేదా అదే అంశాలపై కూడా చర్చ జరగాలి. ఏటేటా ప్రభుత్వ ఆదాయాలు జరుగుతుండటం దేశంలో పెరుగుతున్న వినిమయాన్ని సూచిస్తుంది కదా.

వినిమయం పెరిగిందంటే ప్రజల ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగినట్టే కదా. ద్రవ్యోల్బణం జనాభా నిఖర పెరుగుదల కంటే ఎక్కువగా ప్రభుత్వా ఆదాయం పెరగటం, అందులో పన్ను రేట్లు పెరగకుండా స్థిరంగా ఉన్న సందర్భంలో కూడా ప్రభుత్వ ఆదాయాలు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు పెరుగుతున్నాయంటే ప్రజల వినిమయం పెరిగినందువల్లనే అట్టి ఆదాయాలు పెరిగాయని భావించాలి. సహేతుకంగా ఆలోచిస్తే ఆ మేరకు ప్రభుత్వాల సంక్షేమ పథకాల వ్యయం క్రమంగా తగ్గాలి కాని, దానికి భిన్నంగా ప్రభుత్వాల రెవెన్యూ వ్యయం కూడా ఆదాయానికి మించిన వేగంతో పెరుగుతున్నది. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యయ నియంత్రణ విషయంలో కొంత మేరకైనా కఠినంగా వ్యవహరించలేకపోతున్నదని చెప్పవచ్చు.

దేశంలో ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వాల రెవెన్యూ లోటు గణనీయంగా పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాల రెవెన్యూ వ్యయం వాటికి వచ్చే రెవెన్యూ ఆదాయం కంటే అధికంగా ఉంటే రెవెన్యూ లోటు వస్తుంది. 2006–07 నుంచి 2015–16 వరకు మూడు సంవత్సరాలు మినహా మిగిలిన అన్ని సంవత్సరాలలో దేశంలో అన్ని రాష్ట్రాల రెవెన్యూ, ఆదాయ, వ్యయాలను పరిశీలించినప్పుడు స్థూలంగా రెవెన్యూ మిగులు నమోదైనది. అంటే దశాబ్దకాలంలో 7 సంవత్సరాలు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా రెవెన్యూ మిగులు సాధించి FABM చట్టంలో నిర్దేశించిన లక్ష్యాలను దాదాపుగా చేరుకున్నాయి. FABM చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమ రెవెన్యూ ఆదాయానికి మించి వ్యయం చేయకూడదు. అలా జరిగినప్పుడు ఆ సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అప్పును పూర్తిగా పెట్టుబడి వ్యయానికి వినియోగించినట్టు అర్థం చేసుకోవచ్చు.




2015-16 తరువాత దాదాపు అన్ని రాష్ట్రాలు వ్యయ నియంత్రణలో సడలింపు ధోరణి అవలంబించి, ఆదాయానికి మించి ఖర్చులు చేయటం, రాజకీయ లబ్ధికి ఉచిత తాయిలాలు, సంక్షేమ పథకాలు ఎక్కువగా అమలు చేయటంవల్ల ఖర్చు పెరిగి ఆదాయం సరిపోక రెవెన్యూ లోటు పూడ్చటానికి అప్పులు చేస్తూ FABM చట్టాన్ని నిర్లక్ష్యం చేశాయి. 2015-16లో రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 3,077 కోట్ల రెవెన్యూ మిగులు సాధించగా 2018-19 రాష్ట్ర ప్రభుత్వాల రెవెన్యూ లోటు రూ. 35,523 కోట్లుగా నమోదైంది. అదే 2019-20 నాటికి దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత అంటే రూ.1,36,702 కోట్ల రెవెన్యూ లోటు నమోదు చేశాయి. దీనికి కొంత కొవిడ్ కారణం అయితే మరికొంత సంక్షేమ పథకాలు, ప్రజాకర్షక పథకాలను కారణంగా చెప్పక తప్పదు. కొవిడ్ ప్రభావం అధికంగా ఉండి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు దెబ్బ తినటంవల్ల 2019-20లో రాష్ట్ర ప్రభుత్వాలు భారీ రెవెన్యూ లోటును నమోదుచేసి సరిపెట్టుకొనే అవకాశం లేదు. ఎందు కంటే ఆ సంవత్సరం దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌తో సహా 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులు సాధించాయి. మిగిలిన రాష్ట్రాలు భారీగా లోటును నమోదు చేశాయంటే దానికి కొవిడ్ కారణమని ఎలా సర్దుకుపోగలం? ఈ 16 రాష్ట్రాలు సాధించిన రెవెన్యూ మిగులును కలపకపోతే మిగిలిన రాష్ట్రాలు ఆ సంవత్సరం నమోదు చేసిన రెవెన్యూ లోటు రెండు లక్షల కోట్ల రూపాయలు మించిపోయింది. FABM చట్టం వల్ల ఆ రాష్ట్రాల నిబద్ధత తగ్గిపోతున్న వైనం ఈ లోటు సూచిస్తుంది. 2016-17 నుంచి 2019-20 మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల రూపంలో, ఇతర పన్నేతర మార్గాలలో సేకరించిన ఆదాయాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| Year | States Own tax Revenue | States Non-Tax Revenue | Total Excluding GOI Transfers & State State of GOI Taxces |
|---|---|---|---|
| 2016-17 | 9,46,453 | 1,71,163 | 11,17,616 |
| 2017-18 | 11,30,460 | 1,79,638 | 13,10,098 |
| 2018-19 | 12,14,845 | 2,18,745 | 14,33,590 |
| 2019-20 | 13,39,940 | 2,39,114 | 15,79,054 |

ప్రతి సంవత్సరం కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటా కేంద్రం అందించే గ్రాంట్లు వగైరాలు కలవకుండానే, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా కనీసం లక్ష కోట్ల రూపాయలు సమకూర్చుకుంటున్నాయి. అయినా సరే ఇంకా రెవెన్యూ వ్యయానికి అప్పులు చేసే స్థితిలో ఉన్నాయంటే వ్యయ నియంత్రణ పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణిలో ఉన్నాయో అర్థం చేసుకో వచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయంలో సగటున 9శాతంవరకు వడ్డీలు కట్టవలసిన స్థితికి చేరుకున్నాయి.

మన తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలు తమ స్వంత ఆదాయం (కేంద్రం నుంచి వచ్చే నిధులను మినహాయించి)లో 15శాతం వరకు వడ్డీలు కట్ట టానికే ఖర్చు అవుతున్నది. అనేక రాష్ట్రాలు గత ఎనిమిది సంవత్సరాలలో అప్పు వాయిదాలు చెల్లించ టానికి కూడా అప్పులు చేస్తున్నాయి. ఇదే కాక ప్రభుత్వ పూచీకత్తుపై తమ అధీనంలోని సంస్థల చేత అప్పు చేయించి ఆ అప్పును కూడా ప్రభుత్వాలు తమ అవసరాలకు వాడుకుంటున్నాయి. ఇది చట్టాల స్ఫూర్తికి విరుద్ధం అయినా వాటిని గురించి మాట్లాడే వారు తగ్గిపోయారు. ఒక్క FABM చట్టమే కాదు, ఇతర అనేక చట్టాలను సైతం సరిగా పాటించడం లేదు. ఉదాహరణ ఏ రాష్ట్రమైనా ఏ వర్గానికైనా విద్యుత్ ఉచితంగా కాని తక్కువ ధరకు కాని పంపిణీ చేయమని తమ ఆధీనంలోని విద్యుత్ సంస్థలను ఆదేశిస్తే, విద్యుత్ చట్టం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యుత్ సంస్థకు ఆ మేరకు నగదు రూపంలో పరిహారం చెల్లించాలి. అలాగే విద్యుత్ సంస్థలు కనీస లాభాలు ఆర్జించే విధంగా చర్యలు తీసుకోవాలి. కాని అనేక రాష్ట్రాలు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయటంలేదు. రైతులతో సహా అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయించి సంస్థలకు ఆ మేరకు డబ్బు పూర్తిగా చెల్లించక పోవడంవల్ల దేశంలో చాలా విద్యుత్ సంస్థలు ఆర్థిక ఇబ్బందులలో కూరుకు పోయాయి. విద్యుత్ సంస్థలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తమకు బొగ్గు తదితర ముడిసరుకు సరఫరా చేసిన సంస్థలకు సరైన సమయంలో చెల్లింపులు చేయకుండా సమస్యలను ఎదుర్కొంటు న్నాయి. ఇలా అనేక ప్రభుత్వ సంస్థలు చెల్లింపులు సకాలంలో చేయలేకపోతున్నాయి. వాటి ఆర్థిక ఇబ్బందులకు ప్రభుత్వం, వారు అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలని వేరుగా చెప్పవలసిన అవసరం లేదు.

దేశంలో ఈ ఉచిత పథకాల అమలువల్ల అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల క్రింద బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన బకాయిలు సకాలంలో చెల్లించక ఆర్థిక క్రమశిక్షణను ఉల్లంఘిం చాయి. చాలా రాష్ట్రాలలో ప్రభుత్వ ఖజానాలో రాబడుల కొరతవల్ల ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించ వలసిన చెల్లింపు సకాలంలో చేయలేకపోతున్నాయి. ప్రభుత్వ బకాయిలను సాధికారికంగా పద్దులలో చూపే వ్యవస్థ, పద్ధతి లేకపోవడంవల్ల దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాల స్థూల బకాయిల వివరాలు లభ్యం అవ్వవు. ఇంక కొంతమంది ఔత్సాహికులు అధ్యయనం జరిపి రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించవలసిన బకాయిలు 3.5 లక్షల కోట్ల మేరకు పేరుకు పోయాయని అంచనావేశారు. రాష్ట్రాల ఆర్థిక స్థితిపై అవగాహన ఉన్నందువల్లనే ఉన్నతాధికారులు మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని, బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు కట్టవలసిన అప్పుల వాయిదా చెల్లింపులు డిఫాల్ట్ అయ్యే ప్రమాదం పొంచి వుందని సుస్పష్టంగా హెచ్చరించి ఉండవచ్చు. ప్రభుత్వాలు తమ ఆర్థిక స్థితితో పొంతన లేకుండా ఇంకా ఉచితాలు ప్రకటి స్తుండటం ఆందోళనకర స్థితికి చేరుకుంది. కొన్ని పథకాలలో లబ్ధిదారులకు 25 లక్షలకు మించి సబ్సిడీలు ఇచ్చే ఆవశ్యకతను పునః పరిశీలించ వలసిన అవసరం ఉంది. అప్పులు చేస్తూ, వడ్డీల భారం మోయలేక, కల్పించవలసిన సదుపాయాలు కల్పించకుండా, రాజకీయ లబ్ధి కోసం ఉచిత పథకాల ప్రకటనలపై గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది గళం విప్పుతున్నారు. కొన్ని రాష్ట్రాలలో హైకోర్టు న్యాయమూర్తులు కూడా వీటిపై తమ వాణి వినిపించారు. ఇప్పటికైనా పాలకులు స్వార్థం కొంత మేరకైనా వీడి ఉచితాలపై సమగ్ర సమీక్ష జరిపి ఆదాయానికి మించి ఖర్చు చేసే సంస్కృతికి స్వస్తి పలకాలి. అవసరమైతే చట్టాలు చేయాలి. ★

## మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



# సేవా దేవత

నర్సు అనే ఆంగ్ల పదానికి సరైన తెలుగు అర్థం ఇప్పటికైతే లేదు. ఆమె చేసిన, చేస్తున్న, చేయనున్న సేవకు ఖరీదు కట్టే షరాబులూ ఈ భూలోకంలో ఉండరు. నిఘంటువులను తిరగేస్తే, ఆ మాటకు అసలు అర్థం– తల్లి అనే స్ఫురిస్తుంది. దాది, పరిచర్య చేసేది, తల్లిలా పోషించేది, ఉపచారాలు అందించేది, సేవాసహాయాలు ఇచ్చేది, అన్ని విధాలా సంరక్షించేది, ఎంతగానో పరిరక్షించేది, జాగ్రత్తగా కాపాడేది, శుశ్రూషలో నిమగ్నమయ్యేది, ఎప్పుడూ అంటిపెట్టుకుని ఉండి కంటికి రెప్పలా చూసుకునేది... ఇలా ఎన్నెన్నో అర్థాలు. ఇవన్నీ అమ్మ తన బిడ్డకు చేసేవే కదా! ఏ మనిషి ఏ ఘటనలోనైనా, సంఘటనలోనైనా తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితికి చేరితే – ఆస్పత్రిలో 'నేనున్నా' అంటూ అందరికన్నా ముందొచ్చేది నర్సే! వైద్యులు వచ్చేముందు, వచ్చి ఉన్నప్పుడు, తిరిగి వెళ్లిన తర్వాత రోగి లేదా బాధితుడు, బాధితురాలికి సదా అండదండగా నిలిచే ఏకైక వ్యక్తి నర్సు ఒక్కరే. వైద్యం చేసేవారికి, పొందేవారికి నడుమ సమన్వయం సాధించే ప్రేమాదరణాల దేవత!! ఈ 12వ అంతర్జాతీయంగా నర్సుల దినోత్సవమనేది ఏటేటా వినిపించే / కనిపించే సందర్భం కావచ్చు. కానీ ఏ పూటకు ఆ పూట గంటగంటకీ కాలంతో పాటే పోటీపడుతూ సపర్యలందించి ఆ చల్లని తల్లికి ఒక వార్షిక ఉత్సవం సరిపోతుందా? రక్తమోడుతూనో తీవ్రతరమైన నొప్పితోనో ఏ క్షణాన ఏం ముంచుకొస్తుందోనన్న నరకయాతనతోనో వైద్యశాలకు చేరిన వ్యక్తి... తిరిగి తన ఇంటికి తనవారి దరికి సురక్షితంగా చేరుకున్నారంటే ఆ ఘనత అంతా ఇంకెవరిది? ముమ్మార్తులా నర్సమ్మలదే.

అన్ని రంగాలకన్నా మిన్న వైద్యం. అది లేనిదే మనిషి లేదు, మనుగడ ఉండదు. సర్వసహజంగా విద్య, వైద్యం ఈ రెండే జాతికి ప్రాణావసురాలంటారు. చదువుతో మనిషి ఎదుగుతాడు. వైద్యసాయం అందితేనే బతుకుతాడు. వైద్యం, సాయం– ఈ ఉభయ విభాగాల ఏకరూపమే నర్సు. అందుకే సమాజంలో అంతటి ప్రథమస్థానం – ప్రధాన స్థాయి. ఇది మనం రాసేటప్పుడో చదివేటప్పుడో, చెప్పేటప్పుడో వినేటప్పుడో తెలిసొచ్చేది కాదు. కళ్లు విప్పార్చి చూస్తే తప్ప అర్థం కాదు, వాస్తవం బోధపడదు. ఏకరూప దుస్తుల్లో, ఎటువంటి పరిస్థితులలోనైనా చెదరని చిరునవ్వుతో, ఎప్పటికప్పుడు ఒంటినీ ఆస్పత్రి పడకనీ శుభ్రంగా ఉంచుతూ మాతృమూర్తిని తలపిస్తుంది నర్సమ్మ. అందువల్లనే తాను అమ్మ అయింది; తెలుగుకీ ఆంగ్లానికీ ప్రపంచంలోని మరి ఏ ఇతర భాషకీ అందనంత ఎత్తున నిలిచిన సేవా దేవతగా వెలుగుతోంది. ఆ వృత్తిని మనసారా ఇష్టపడి స్వీకరించిన వారి మీద సంఘంలో కొందరికి చిన్నచూపు. మరికొందరిలో లేనిపోని దురభిప్రాయాలు. ఇవన్నీ చాలవన్నట్లు – నర్సుల పని పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపైన ఇంకొంత మందికి అవగాహన లేమి. ఎందరు ఎన్ని అనుకుంటున్నా ఏవి ఎలా ఉన్నా పగలూ రాత్రీ తేడా లేకుండా వైద్యశాల గదుల్లో తమవంతు సేవల్ని మౌనంగా చేసుకు వెళుతున్న ఆ సేవాతత్పర స్త్రీ మూర్తులకు ఎన్నెన్ని వందనాలందించినా తక్కువే. ఇది ఎంతైనా పవిత్ర వృత్తి. గౌరవం, హుందాతనాల మేళవింపు. ఇతరులు ఆరోగ్య సంరక్షణకు తమ సమయాన్నీ శక్తిని వినియోగిస్తున్న స్వచ్ఛంద సేవా ప్రక్రియ. నిజానికి ఎంత వేతనమిచ్చినా వారికది సరిపోయేంత కాదు, ధనంతో కొలిచే వ్యవస్థ ఇంత వరకూ పుట్టలేదు. ఎందుకంటే అవన్నీ నిరుపమానాలు, అనిర్వచనీయాలు. ఆ సేవాసహాయాలు గణాంకాల నడుమ ఇమిడే సాదాసీదావి కానేకావు. ఎంత ఓపిక ఉంటే అంత ఆదుకుంటారు, ఎంతెంత ఓరిమి ఉంటే అంతగా అండ నిలుస్తారు? ఫ్లోరెన్స్ నైటింగేలా వారందరికీ ఆదర్శనీయ, స్ఫూర్తి ప్రదాత.

### అంతరాలు లేని తీరు

ఇప్పటికి రెండొందల సంవత్సరాల క్రితం సంగతి. ఇదే మే 12వ తేదీన ఇటలీలో పుట్టిన నైటింగేల్ అటు తర్వాత విదేశీనగరమైన లండన్‌లోని స్త్రీల ఆస్పత్రికి సూపరింటెండెంట్ అయ్యారు. మొట్టమొదటగా నర్సుల శిక్షణ వ్యవస్థను నెలకొల్పడంతోపాటు, నర్సింగ్ గురించిన సూచనల పుస్తకాన్నీ వెలువరించారు. మానవతా సుమం పరిమళించిన వేళ తాను అహోరాత్రాలూ అందించిన వైద్యసేవల విశ్వవ్యాప్త గుర్తింపు అందుకున్నాయి. ఫలితంగా, ఆ వైద్య దీపిక పుట్టినరోజును ప్రపంచ స్థాయిని పరిగణిస్తూ సంబంధిత అంతర్జాతీయ మండలి ప్రకటన చేసింది. అది మొదలు ఐదున్నర దశాబ్దాలుగా ప్రతీ సంవత్సరమూ నర్సుల దినోత్సవం కొనసాగుతూ వస్తోంది. ఏటేటా నిర్వహణలోని ఈ విశేష కార్యక్రమం వనితా స్ఫూర్తివంతుల పాత్ర ప్రాధాన్యతను ఎలుగెత్తి చాటుతోంది. అనేకానేక స్థితిగతులను తట్టుకుంటూ వైద్యసేవలు ప్రసాదిస్తున్న వారిని దేశ వ్యాప్తంగా గుర్తించి పురస్కారాలందించటం భారత్‌లోనూ సాగుతోంది. కేంద్ర పాలిత ప్రాంతాల మొదలు స్థానిక స్వచ్ఛంద సంస్థలవరకు సేవాతత్పరతకు ప్రశంసా సూచకంగా బహూకృతులందిస్తున్నారు. ఆరోగ్యపరంగా పరరక్షణ, స్వీయ సంరక్షణ... రెండు బాధ్యతలూ నర్సులకు కీలకమైనవే. ఆస్పత్రిల్లోని బాధితులను చూసుకోవడంతో వారికి ఎటువంటి అంతరాలూ ఉండవు. ఏ విధమైన భేదాలకూ తావు అన్నదే కనిపించదు. కరోనా విలయంగా నర్తించిన 2020లో నర్సింగ్ సిబ్బంది ఎంతగా ప్రాణాలకు తెగించి సేవలందించారో ఏ ఒక్కరైనా మరవగలరా? మృత్యురక్కసి కోరలు చాచిన తరుణంలో 'ఆదుకునేందుకు మేం ఉన్నామం'టూ



జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

ముందువరసలో నిలిచిన జీవనదాతలకు ఏమిచ్చి రుణం తీర్చుకుంటుందీ జాతి? అదే సంకల్ప దీక్షతో ఆ సంవత్సరమంతటినీ నర్సులకే అంకితంచేసి తనను తాను గౌరవించుకుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ. కోటి మాటలకంటే ఒక్క చేతి స్పర్శతో ఆలంబనకు తాత్పర్యం తెలిపే నర్సులను మించి దీపధారులు ఇంకెవరు?

వారిది అసాధారణ సహకారం. అనంతమైన కరుణాకటాక్షం. ఆశావాదాన్ని కలిగించి పెంచి పోషించి విస్తరించే సేవాగుణం. ఎటువంటి సవాలుకైనా దీటైన జవాబు ఇవ్వగల సహనశీలతత్వం. ఆరోగ్యమనేది ప్రతి మనిషికీ ప్రాథమిక హక్కు అయితే, దాన్ని చివరికంటా పరిరక్షించడంలో ఎప్పుడూ ముందుండేది నర్సులే. రహదారిని ఏర్పరచినా, అందులో పయనం సుభద్రంగా కొనసాగేలా

> **అదిగో ఆ తలుపు, తలపు నర్సులది. పరిపూర్ణ స్వస్థత కలిగి వెనుదిరిగి వెళ్తున్న వ్యక్తికి తలుపు తెరిచేదీ, ఆ మనిషి యోగక్షేమాలే లక్ష్యంగా తలపులను చేతలుగా మార్చేదీ నర్సు వృత్తి, ప్రవృత్తి. వైద్యశాల అత్యవసర చికిత్స గదిలో ఎవరు ఉన్నా ఆ ఆశల్ని, గది బయటి కుటుంబీకులు- బంధుమిత్రుల ఆశయాల్ని సజీవంగా నిలబెట్టే శతకోటి కాంతి తారక ఆమె. మనసారా నమస్కరిద్దాం. మనవి అనుకున్న అన్ని దినోత్సవాలకీ ఊపిరులూదేది తానే.**

చేసినా ఆ చలవంతా వారిదే. ఎంత చేసినా కొంతైనా కృతజ్ఞత లభించనితనం నర్సులను బాధిస్తూనే ఉంది. గడియారంతో పోటీ పడి పరుగులు తీసేవారికి పని వత్తిడి ఇంతా అంతా కాదు. ఆ భారం ఇంత అని కొలిచే ఉపకరణాలేవీ ఇప్పటికీ లేవనాలి మరి. మిగతా ఉద్యోగాలవారికంటే విరామం, విశ్రాంతి, సెలవు, సంతోషం వీరికి చాలా చాలా తక్కువ.

నిత్య జీవితంలో ఏ విధమైన వత్తిళ్లు ఉన్నా, ఎటువంటి వ్యక్తిగత కలతలు ఎదురైనా- అవేవీ పైకి కనిపించనంత ఓర్పూ నేర్పూ రోజూ నిరూపితం కావాలి. శుభాకాంక్షలు, మెచ్చుకోళ్లలో కాలం గడిపే ప్రజాప్రతినిధులు, అధికారులు నర్సుల సంక్షేమం మాట వచ్చేసరికి మౌనాన్ని ఆశ్రయిస్తారు, లేదంటే ఏ రోజుకు ఆ రోజు తాజా భరోసాలతో తమ పని ముగిసిందనిపిస్తున్నారు. వైద్యులైతే ఆస్పత్రులకు వస్తుంటారు, తిరిగి వెళ్తుంటారు. అన్ని వేళలా ఆస్పత్రి రోగులు/ బాధితుల సమక్షంలోనే ఉండి తోడు నీడగా సేవలందించే నర్సుల గురించి ఇప్పుడు ఎవరు పట్టించు కుంటున్నారు?

**ఊపిరి, ఆశల సిరి**

ఇదే సందర్భంలో 'తట్టి చూసుకున్న తలుపు' సినారె కవిత తలపుకొస్తుంది. అర్ధరాత్రి తలుపుతట్టిన శబ్దం వినిపించింది / 'ఎవరది' అని తలపునడిగాను. 'ఎవరూ లేరు, నన్ను నేనే తట్టి చూసుకుంటున్నా' అంది / ఎందుకంటే/ నువ్వు నిద్రాఘట్టంలో ఉన్నప్పుడు నాకూ ఆవులింత మొదలైంది. సాధ్యం కాదు కదా. నన్ను నేనే విదిలించుకుని అక్కడే విశ్రమిస్తే నీకు రక్షణ ఉండదుగా' అని బదులిచ్చింది / 'ఉన్నదున్నట్లుగా కళ్లు మూసుకున్నా. మరి అది నిద్రకు దారితీయదు కదూ' అని ఉలిక్కిపడ్డా. తటాలున నన్ను నేనే తట్టి చూసుకున్నా, నువ్వు విన్న ఆ శబ్దం అదే' అంది తలుపు. అదిగో ఆ తలుపు, తలపు నర్సులది. పరిపూర్ణ స్వస్థత కలిగి వెనుదిరిగి వెళ్తున్న వ్యక్తికి తలుపు తెరిచేదీ, ఆ మనిషి యోగక్షేమాలే లక్ష్యంగా తలపులను చేతలుగా మార్చేదీ నర్సు వృత్తి, ప్రవృత్తి. వైద్యశాల అత్యవసర చికిత్స గదిలో ఎవరు ఉన్నా ఆ ఆశల్ని, గది బయటి కుటుంబీకులు- బంధుమిత్రుల ఆశయాల్ని సజీవంగా నిలబెట్టే శతకోటి కాంతి తారక ఆమె. మనసారా నమస్కరిద్దాం. మనవి అనుకున్న అన్ని దినోత్సవాలకీ ఊపిరులూదేది తానే. సాటి అయినా ఆమెకు ఆమె! ★





# రాష్ట్రానికి బుల్‌డోజర్ రావాలి!

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుకు కూడా బుల్‌డోజర్ వైద్యం అవసరమని బీజేపీ వ్యాఖ్యానించింది. అసలే అక్రమ కట్టడం. అందులో మాటు వేసిన మతోన్మాదులు ప్రశాంతంగా సాగుతున్న హనుమాన్ జయంతి శోభాయాత్రను గేలి చేశారు. రాళ్లు రువ్వారు. మరీ మతోన్మాదం తలకెక్కిన ముస్లిం కుర్రాళ్లు హిందువులు పరమ భక్తిగా పూజించే హనుమాన్ ప్రతిమ మీద బీర్ సీసాలు కూడా విసిరారు. ఎందుకు వచ్చారో తెలియదు. ఎప్పుడు వచ్చారో తెలియదు. మూడు లేదా నాలుగు వందల మంది ముస్లింలు అక్కడి మసీదులో దాగి శోభాయాత్ర అక్కడికి వచ్చిన సమయానికి రెచ్చిపోయారు. ఆశ్చర్యంగా, ఆ మూకలో ఉదారవాద, సెక్యులర్ పార్టీల ప్రముఖులు కూడా ఉన్నారు. ఆ మసీదు పేరు ఖుద్దూస్ మసీదు. ఇవన్నీ పరిశీలించిన తరువాతే బీజేపీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇన్‌చార్జి మురళీధరన్ బుల్‌డోజర్ వైద్యం గురించి ఆలోచించమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సూచించారు. కానీ ఆ ఉన్మాదుల మీద చర్యలు తీసుకోవడానికి వెనువెంటనే ముఖ్యమంత్రి కదిలి ఏదో చేస్తారని ఎవరూ నమ్మడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా బుజ్జగింపు శృతి మించి, ముస్లిం మతోన్మాదుల ఆగడాలు బుల్‌డోజర్ వైద్యం వరకు వెళ్లాయని హెచ్చరించడానికే ఆ ప్రకటన.

ఈ సమాచారం తెలుగు రాష్ట్రాలకి చేరడానికీ, తరువాత దేశవ్యాప్తం కావడానికీ జరిగిన ఆలస్యమే బాధాకరమైనది. పాలకులు, మీడియా, ఉదారవాద, సెక్యులర్ పార్టీలు హిందువులకు చేస్తున్న ద్రోహంలో ఇదంతా భాగమని చెప్పడానికి ఇది చాలు. పాలకులలో నానాటికీ హిందువుల పట్ల పెరుగుతున్న అలక్ష్యానికి ప్రబల నిదర్శనం కూడా. మసీదు అంటే ఆ వర్గానికి పవిత్రమైనదని మనం అనుకుంటాం. కానీ హిందూధర్మాన్ని వికృత సంకేతాలతో అక్కడ నుంచి అవహేళన చేయడం, బీరు సీసాలు విసరడం పాపకార్యం కాదని చెప్పక చెప్పారు. 'అది అక్రమంగా కట్టిన మసీదు. దానిని కూల్చేయమని కోర్టు ఎప్పుడో ఆదేశించింది. అది జరగలేదు. సరిగ్గా అక్కడ నుంచే రాళ్లు విసిరారు. బీరు సీసాలు విసిరారు' అని బీజేపీ ఎంఎల్‌సీ వాకాటి నారాయణరెడ్డి ట్వీట్ చేశారు. దీనిని పోలీసు యంత్రాంగం ఆలస్యం లేకుండా ఖండించింది. అసలు మసీదు నుంచి రాళ్లే రాలేదని బుకాయించింది. 'రాళ్లు రువ్వడమే కాదు, బీరు సీసాలు విసరడమే కాదు, మత దురహంకారాన్ని వ్యక్తీకరించే నినాదాలు కూడా ముస్లింలు చేశారు. 'ప్రశాంతంగా సాగుతున్న

హిందువుల ఊరేగింపుకు దక్కిన మర్యాద ఇది. హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉన్న ఈ దేశంలో హిందువుల దుస్థితి ఇదీ. హిందూ దేవతలను, దేవుళ్లను దూషించినా దిక్కు లేదు. శాంతి, సెక్యులరిజం అంటూ పాఠాలు వల్లె వేస్తే కనీసం మనం రోడ్ల మీదకు వచ్చే స్వేచ్ఛ కూడా మిగలదు. ఇప్పటికైనా హిందువులు మేల్కోవాలి' అని కూడా ఎంఎల్సీ తన ట్వీట్ ద్వారా ఆక్రోశం వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆత్మకూరులో ముస్లిం మతోన్మాదులే రెచ్చిపోయి మసీదు అక్రమ నిర్మాణం కోసం ఎంత అల్లరి సృష్టించారో ఇంకా మరచిపోక ముందే నెల్లూరు పట్టణంలో అలాంటి రగడే సృష్టించారు. ఈ ఘటనలన్నింటిని విడివిడిగా చూడలేం. అంటువ్యాధిలా విస్తరిస్తున్న మతోన్మా దానికి ఇది రుజువు.

**ఏం జరిగింది?**

హనుమాన్ జయంతికి దేశంలో చాలాచోట్ల హిందువులు తలపెట్టినట్టే నెల్లూరు పట్టణంలో కూడా



శోభాయాత్రను తలపెట్టారు. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో తితిదే కల్యాణ మండపం వద్ద ఉన్న శబరి శ్రీరామక్షేత్రం నుంచి స్టోన్‌హౌస్‌పేటలోని ప్రభుత్వ పాఠశాల వరకు దాదాపు 11 వేల మంది (కొన్ని జాతీయ చానెళ్లు 15,000 మంది అని పేర్కొన్నాయి) భక్తులు కాషాయ జెండాలు చేతబూని పాల్గొన్నారు. 7,200 ద్విచక్ర వాహనాలు యాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జైశ్రీరామ్, జైజై హనుమాన్, భారత్‌మాతాకీ జై నినాదాలతో ఉత్సాహంగా కదిలింది యాత్ర. కొందరు హిందూ యువకులు కర్రలు, కత్తులు, ఉరుమి వంటి ఆయుధాలతో వీధులలో చేసిన వీరోచిత విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వాటిని తిలకించిన ప్రజలు ఉత్సాహంతో జయజయ ధ్వానాలు చేశారు. కనీవినీ ఎరుగని రీతిలో ఇలా వేలాదిమంది హిందువులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ హనుమాన్ శోభాయాత్ర కొందరు ముస్లింలలో కలవరం రేకెత్తించింది. కోర్టు, మసీదు మీదుగా వెళ్తున్న యాత్ర, కోలాహలాన్ని చూడగానే మసీదులోనే కాపు కాసిన కొందరు ముస్లింలు రెచ్చగొట్టే నినాదాలు చేశారు. అసహ్యకర రీతిలో వేళ్లు చూపుతూ, సజ్ఞలు చేస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. కర్రలు చూపుతూ, చేతులు ఊపుతూ బెదిరింపులకు దిగారు. అయినప్పటికీ హిందూ భక్తులు ఏమాత్రం ఉద్రేక పడకుండా తమ ఊరేగింపును యథావిధిగా శాంతియుతంగా కొనసాగించారు. పోలీసులు కూడా సదరు మసీదు గేట్లు మూసివేసి, గేటుకు అడ్డంగా వాహనాలను నిలిపి అప్రమత్తంగా వ్యవహరించడంతో సమస్య తాత్కాలికంగా సద్దు మణిగింది. కానీ మసీదులో సుమారు 400 నుంచి 500 మంది ముస్లింలు అప్పటికే గుమికూడి ఉన్నట్లు సమాచారం. అసలు ఆ సమయంలో అంతమంది ఆ మసీదులో ఎందుకు గుమిగూడారన్న ప్రశ్నతో సహా ఆ సంఘటన చుట్టూ ఇప్పుడు అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదంతా ఏమిటి? హిందూ జాగృతిపై ఉక్రోషమేనా? అదే అయితే ఎందుకు? హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులని ముస్లింల అభిప్రాయమా? ముస్లిం బుజ్జగింపు ధోరణిలో భాగంగా రాజకీయ పార్టీలు కూడా ఇదే నమ్ముతున్నాయా?

రాజ్యాంగం చెబుతోన్న లౌకికవాదాన్ని హిందువులు తప్ప ముస్లింలు, క్రైస్తవులు అనుసరించడం లేదనేది దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఏళ్ల తరబడి జరుగుతున్న సంఘటనలను బట్టి ఎవరికైనా అర్థం అవుతోంది. హిందువులు ఎంత శాంతియుతంగా వున్నా ఈ అన్యమత అవలంబీకులు మాత్రం హిందూయిజాన్ని నామరూపం లేకుండా నాశనం చేద్దామనే ప్రయత్నాలు చేస్తున్నాయి. పథకం ప్రకారం హిందూధర్మాన్ని అవమానించడం, ఆలయాలను ధ్వంసం చేయడం, మసీదులు, చర్చిలు ఎక్కడపడితే అక్కడ నిర్మించడం, అన్యమతాల సాహిత్యం విస్తృతంగా ప్రచారం చేయడం, గ్రామాల్లో విచ్చలవిడిగా అన్యమత ప్రచారం చేయడం, మతమార్పిడిలు ముమ్మరంగా చేయడం తీవ్రంగా జరుగుతోంది. లౌకిక పార్టీలుగా చెలామణి అయిన కాంగ్రెస్ అన్యమత దుర్మార్గాలను పెంచి పోషిస్తే దానికి తాను ముక్కల్లా పుట్టుకొచ్చిన స్థానిక పార్టీలు మరింత ప్రోత్సహిస్తున్నాయి. ఏపీలో వైకాపా ప్రభుత్వం, కాంగ్రెస్‌ను మించి పరమతాలను ప్రోత్సహిస్తూ, ముస్లింల, క్రైస్తవుల పార్టీగా మారిపోయింది.

**అదో అక్రమ కట్టడం**

హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా కొందరు ముస్లింల ద్వారా రెచ్చగొట్టే నినాదాలు వెలువడిన ఆ మసీదు ఓ అక్రమ కట్టడం. ఆ కట్టడాన్ని కూల్చేయమని 2003లోనే సుప్రీంకోర్టు తీర్పిచ్చింది. ఓట్ల కక్కుర్తితో పార్టీలు, ప్రభుత్వాలు ఇన్నాళ్లూ ఉదాసీనంగా వ్యవహరించాయి. స్థానిక హిందువులు కూడా అంతా మనవారేగా అనుకుని మిన్నకున్నారు. కానీ ఇప్పుడు రామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులు ఉత్సవాల మీద దేశంలో చాలా చోట్ల జరిగినట్టే ఇక్కడ కూడా జరిగింది. ఆ అక్రమ కట్టడం నుంచే కొందరు ముస్లింలు రెచ్చగొట్టే నినాదాలు చేస్తూ వేలితో వెకిలి వెక్కిరింతలు. కవ్వింపులు– బెదిరింపులకు పాల్పడడంతో ఇప్పుడు దాని మనుగడపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ దారుణం రాజస్తాన్‌లోని కరౌలి, ఢిల్లీలోని జహంగీర్‌పురి, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో ఏం జరిగిందో ఏ పార్టీకి సంబంధం లేనివారికి కూడా గుర్తు చేసింది. మసీదు కట్టిన స్థలం ప్రజాపనుల శాఖకు చెందినదని ఎంఎల్సీ వాకాటి చెబుతున్నారు. కొన్నేళ్ల క్రితమే ముస్లింలు ఆక్రమించారు. ఈ మసీదును కూల్చేయమని నాలుగేళ్ల క్రితమే హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. కానీ ప్రభుత్వాలకీ, అధికారులకీ ఆ దమ్ము లేదు. ముస్లిం జోలికి వెళ్లడం కన్నా, కోర్టు ధిక్కారమే సులభమని వారంతా భావిస్తున్నట్టే ఉంది. ఇంత జరిగిన తరువాత ఇక తాము ఉపేక్షించబోమని, కోర్టు ధిక్కారం కింద మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామని వాకాటి హెచ్చరించారు. ఆ మసీదులో మతోన్మాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారి మీద కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. నగరంలో మత సామరస్యాన్ని కాపాడడానికి చర్యలు తీసుకోవలసిందిగా ఇప్పటికే కలెక్టర్‌కు బీజేపీ, హిందూ సంస్థలు వినతి పత్రం సమర్పించాయి. ఫలితం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

ఇంత తీవ్రత ఉన్న ఘటనను కూడా మీడియా సకాలంలో, సరైన రీతిలో స్పందించడం చేయలేదన్నది నిజం. పైగా ఫ్రంట్‌లైన్ అనే పత్రిక వెబ్‌సైట్ తమకే పోలీసులు ప్రత్యేకంగా చెప్పినట్టు కొన్ని జుగుప్సాకర రాతలు రాసింది. మసీదు నుంచి రాళ్లు రువ్విన మాట నిజం కాదట. ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, బజ్రంగ్‌దళ్ సంస్థల సభ్యులు మూడు వేల మంది ఈ యాత్రలో ఉన్నారట. నెల్లూరు



తురగా నాగభూషణం

మెయిన్ రోడ్డులోని కోర్టు ప్రాంగణం దాకా ప్రశాంతంగా వచ్చిన ఊరేగింపును అక్కడ పోలీసులు మళ్లించే ప్రయత్నం చేశారట. అక్కడే ఖుద్దూస్ మసీదు ఉంది. కానీ ఊరేగింపు నిర్వహిస్తున్నవారు పోలీసుల మార్గదర్శ కాలు పాటించడానికి నిరాకరించారట. మసీదు దగ్గర నుంచి వేగంగా ఊరేగింపు సాగాలని కోరినా వినలేదట. పైగా అక్కడికి వచ్చే సరికే లౌడ్ స్పీకర్ల శబ్దం పెంచారట. ఊరేగింపులో ఉన్న ద్విచక్ర వాహనాలు హారన్ మోతలు కూడా పెరిగాయట.

నెల్లూరు పోలీసు సూపరింటెండెంట్ ఈ పత్రికకే చెప్పిన విషయాలు కూడా గమనించదగినవే. ఆ విశేషాలు ఇవి: అది నమాజ్ వేళ కాదు. అయినా తాము నమాజ్ చేయడానికి వచ్చామంటూ కొంత మంది యువకులు అక్కడికి చేరారు. శోభా యాత్రలోని కొందరు రెచ్చగొట్టే తీరులో ఇచ్చిన సంకేతాలతో ఆ యువకులు అల్లాహెూ అక్బర్ అంటూ నినాదాలు చేశారు. ఒక్క ముస్లిం యువకుడు మాత్రం అసహ్యకరమైన భంగిమను సంకేతిస్తూ వేలు చూపించాడు (బయటకొచ్చిన వీడియోలో కనీసం ఐదారుగురు ఈ పనిచేస్తున్నట్టు కనిపిస్తుంది). చిత్రం ఏమిటంటే, ఉదారవాద, సెక్యులర్, ప్రజాస్వామ్య పార్టీ ఏదైనా అందులోని ముస్లింలంతా హిందువుల పట్ల వ్యతిరేక కత విషయంలో ఏకత్రాటిపై స్థిరంగా ఉంటారు. నెల్లూరు ఎస్పీ చెప్పిన విషయమే దీనిని రుజువు చేస్తున్నది. నెల్లూరు డిప్యూటీ మేయర్ షేక్ ఖలీల్, ఇండియన్ నేషనల్ లీగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీ హుసేన్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం నాయకుడు షేక్ జఫార్, వైఎస్ఆర్‌సీపీ నాయకుడు షేక్ సిద్దికి, ఇంకొందరు ప్రముఖ ముస్లింలు అక్కడ ఉన్నారు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి?

**ప్రభుత్వాల మద్దతు**

రాష్ట్రంలో హిందూధర్మం, హిందువులపై జరుగుతున్న దాడులకు అన్యమతవ్యాప్తి, అసహనం ప్రధాన కారణం. మత వ్యాప్తి ప్రధానంగా ముస్లిం, క్రైస్తవ మతాలు పుట్టాయి. వ్యక్తిలో భూతదయ, శాంతి, ప్రేమ, వైరాగ్యం పుట్టించి వారిలో దైవత్వాన్ని ప్రేరేపించడం మతాల ప్రధాన ఉద్దేశంగా ఉండాలి. కాని ముస్లిం, క్రైస్తవ మతాలు మాత్రం మనదేశంలో ఎప్పుడూ ఈ ఉద్దేశంతో పనిచేయలేదు. ఆ మతాలు పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు చేస్తున్న హింసాత్మక సంఘటనలను బట్టి అవి మత వ్యాప్తికే 100 శాతం ప్రాధాన్యం ఇస్తున్నాయని చరిత్రకారులు భావిస్తున్నారు.

మత రాజ్యాలను ఏర్పాటుచేయడం కోసం ప్రజలందరినీ తమ మతాల్లోకి మార్చి వేస్తున్నాయి. ఇలాంటి ప్రయత్నాల వల్ల ప్రపంచంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిణామాలు అందులో భాగమే. ఇక్కడ అన్యమతాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. దీనికి స్థానిక పార్టీల కుళ్లు రాజకీయమే కారణం. ఓట్ల కోసం అన్య మతాలను ప్రోత్సహిస్తూ హిందువులను పట్టించు కోవడం మానేశాయి. హింసకు పాల్పడినా తప్పు పట్టలేదు సరికదా హిందువులనే దోషులుగా చూడటంతో అన్యమతాల అరాచకం పెరిగి పోయింది. దీనికి పోలీసులు వత్తాసు పలకడమే ఇంకా పెద్ద విషాదం. ఇదే నేటి దుస్థితికి కారణం.

**తమ అజెండా అమలుచేస్తున్న అన్యమతాలు**

పాలించేది తమ ప్రభుత్వమే, ఇక తమకు అడ్డులేదని ఈ రెండు మతాల వారు భావించారు. ఎవరికి వారు మతమార్పిడులకు తీవ్రంగా ప్రయత్నించసాగారని మూడేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను తెలియచేస్తున్నాయి. హిందూధర్మంపై దాడులు, ఆలయాలు, విగ్రహాలు, రథాల ధ్వంసం, దగ్ధం వంటి సంఘటనలు జరిగాయి. హిందూ సమాజం మొత్తం ఈ దురదృష్ట సంఘటనలతో బాధపడినా ప్రభుత్వం స్పందించలేదు. దీనికి తోడు హిందువులను ఊచకోత కోసిన టిప్పుసుల్తాన్ విగ్రహం ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడం, మసీదులు, చర్చిల అక్రమ నిర్మాణం, వాటిని అడ్డుకుంటే భౌతిక దాడులకు పాల్పడటం, తిరుమల కొండ మీద భక్తులకు మదర్ థెరిసా సంస్థ మిషనరీలు వచ్చి కరపత్రాలు పంచడం, శ్రీశైలంలో గోడల మీద యోహాను సువార్త వాక్యాలు రాయడం, శ్రీశైలంలో కర్ణాటక భక్తునిపై గొడ్డలితో దాడి చేయడం, రామచంద్రాపురం మండలం, కె. గంగవరం గ్రామంలోని రామాలయంలో కూటములు నిర్వహించడం, ఈ అకృత్యాన్ని అడ్డుకున్న హిందూ భక్తులపై దాడిచేసి కేసు పెట్టడం, శ్రీశైలంలో స్వామివారికి తెచ్చే పూలగంపల చాటున మద్యం బాటిల్స్ సరఫరా చేయడం, అన్నదాన సత్రం వెనుక బెల్టుషాపులు నడవడం, గోశాలలో నెలకు నాలుగైదు ఆవులు మరణించడం, పాపాలచెరువు ప్రాంతంలో గంజాయి సాగు, పెద్దకాకాని పుణ్యక్షేత్రంలోని క్యాంటీన్‌లో మాంసాహారం తయారీ హిందూధర్మాన్ని, పుణ్య క్షేత్రాల పవిత్రతను అవమానించే సంఘటనలే.

**స్నేహభావమే అలుసా?**

రాయిని, చెట్టుని, ప్రకృతిని సైతం దైవంలా భావించే హిందువులు, పరమతాల దైవాలను సైతం తమ దైవంగానే ఆరాధిస్తారు. అదే పాపమైపోయింది. చర్చిలకు సైతం వెళ్లే హిందువులు, మేరీమాత తిరునాళ్లు, ముస్లింల రొట్టెల పండుగలో సైతం భారీగా కనిపిస్తారు. కాని హిందువుల సహనాన్ని, మత సామరస్యాన్ని అన్యమతాలు చేతకాని తనంగా భావిస్తున్నాయి. ఇందుకు హిందువులను వెర్రివాళ్లుగా చూస్తున్నాయని చెప్పినా అసత్యం కాదు. నిరక్షరాస్యులు, అమాయకులైన హిందువుల పేద రికాన్ని, అనారోగ్యాలను ఆసరాగా తీసుకుని, వారికి మేలు చేస్తామని నమ్మించి మతమార్పిడులకు పాల్పడుతున్నారు.

> ఆంధ్రప్రదేశ్‌లో అన్యమతాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. దీనికి స్థానిక పార్టీల కుళ్లు రాజకీయమే కారణం. ఓట్ల కోసం అన్య మతాలను ప్రోత్సహిస్తూ హిందువులను పట్టించు కోవడం మానేశాయి. హింసకు పాల్పడినా తప్పు పట్టలేదు సరికదా హిందువులనే దోషులుగా చూడటంతో అన్యమతాల అరాచకం పెరిగి పోయింది. దీనికి పోలీసులు వత్తాసు పలకడమే ఇంకా పెద్ద విషాదం. ఇదే నేటి దుస్థితికి కారణం.

హిందూధర్మం కర్మ సిద్ధాంతం గురించి చెబుతుంది. వ్యక్తులు చేసే పాపపుణ్యాలే పునర్జలని, మోక్షసాధన దిశగా జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలని చెబుతుంది. కాని పరలోకంలో లభించే సుఖాల గురించి, పాపాలను క్షమించడం గురించే క్రైస్తవం చెబుతోంది. దీనిని అడ్డం పెట్టుకుని క్రైస్తవాన్ని నమ్మితే ధనం లభిస్తుందని, రోగాలు నయమవుతాయని, పరలోకంలో సుఖం లభిస్తుందని, చేసిన పాపాలు ఒక్కక్షణంలో తమదేవుడు క్షమిస్తాడని అమాయకులను నమ్మించి ఆకర్షిస్తున్నారు. ఏడాదికోసారి కూడా గుళ్లకు వెళ్లే అలవాటులేని హిందువులను వారం వారం చర్చిలకు రప్పించుకుని హిందూ దేవుళ్లను తిట్టించి, వారి ఆదాయంలో పదోభాగం హక్కుగా పొందుతున్న పాస్టర్ల మోసాన్ని ఈ అమాయకులు తెలుసుకోలేకపోతున్నారు. పుట్టిన మనిషి చావక తప్పదని, అనారోగ్యానికి గురైన రోగిని బతికించేది వైద్యం కాని దేవుడు కాదని ఈ అమాయకపు గొర్రెలు తెలుసుకోలేకపోతున్నారు. హిందువులను అశాంతికి గురిచేయమని ఇస్లాం చెప్పనప్పటికీ కొందరు ముస్లింలు ఆ మార్గంలోనే నడుస్తున్నారు. ఆ మతం చెప్పిన విగ్రహారధన హిందువుల ఆలయాలు, విగ్రహాలు ధ్వంసానికి కారణమైంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# మాట తూలనేల?

**తెలంగాణలో దాదాపు అన్ని రాజకీయ పార్టీల నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రి ప్రయోగిస్తున్న భాష ప్రజాస్వామిక వాదులను విభ్రాంతికి గురి చేస్తున్న మాట నిజం. విపక్ష నేతలతో పాటు, పత్రికా విలేకరులను, తన సభకు వచ్చిన వారి మీద కూడా ముఖ్య మంత్రి కేసీఆర్ పరుష పదజాలం ఉపయో గించడం తెలిసిందే. గాజు మేడలో ఉన్న వారు ఎప్పుడూ రాళ్లు వేయరాదని చక్కని నానుడి. ఇప్పుడు అదే జరుగు తున్నది. తెరాస నేతలు ప్రయోగిస్తున్న భాషనే విపక్షాలు కూడా యథాతథంగా ప్రయోగి స్తున్నాయి. అయితే తెలంగాణ మంత్రుల, నేతల వాచాలత వాళ్లనే ఇరుకున పెడుతోంది. ఇందుకు తాజా ఉదాహరణ, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని మౌలిక వసతుల మీద కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, వాటి మీద ప్రతి విమర్శలు.**

టీఆర్ఎస్ పాలన మినహా దేశంలో ఎవరూ ప్రజారంజక పాలన అందించలేరనే అతిశయం అధికారపార్టీ ముఖ్యనేతలు, నేతల ప్రసంగాల్లో, వ్యాఖ్యల్లో ఎప్పుడూ ప్రస్ఫుటిస్తూ ఉంటుంది. అదే క్రమంలో సీఎం కేసీఆర్ కుమారుడు, తెలంగాణ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బూమరాంగ్ అయ్యాయి. అత్యుత్సాహంతో, ఆవేశంతో ఆయన చేసిన ప్రసంగం తెలుగు రాష్ట్రాల్లో కలకలం సృష్టించింది. అటు సహజంగానే ఏపీ మంత్రులు, అధికార పార్టీ నాయకుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శల వర్షం కురిసింది. చిత్రంగా ఆ రాష్ట్ర విపక్ష పార్టీల నేతల నుంచి కేటీఆర్ ప్రకటనకు మద్దతుగా స్పందన వచ్చింది. మరోవైపు ఇటు సొంత రాష్ట్రం తెలంగాణలో ప్రతిపక్షాల విమర్శలను తట్టుకోలేని దుస్థితి అధికార పార్టీకి వచ్చింది. దీంతో, నాలుక్కరుచుకున్న కేటీఆర్ చివరకు వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.



కేటీఆర్

పక్క రాష్ట్రంలోని మౌలిక వసతుల మీద మంత్రిగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వెంటనే రాజకీయ రూపం సంతరించు కున్నాయి. క్రెడాయ్ సమావేశంలో మాట్లాడిన మంత్రి కేటీఆర్, సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లిన తన ఆంధ్రప్రదేశ్ స్నేహితులు తమ రాష్ట్రంలో పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని తనతో చెప్పినట్లు తెలిపారు. ఎప్పుడో సంక్రాంతికి మిత్రులు చెప్పిన విషయాలు ఇప్పుడు ఎందుకు ప్రస్తావించవలసి వచ్చింది. సందర్భం ఏమిటి? కేవలం సొంత డబ్బా అనిపించు కోవడానికే అన్న అభిప్రాయం వచ్చింది. ఏపీలో కరెంట్ లేదని, నీళ్లు లేవని, రోడ్లన్నీ ధ్వంసమయ్యా యని, కనీసం తిరగడానికి కూడా వీలులేదనీ, ప్రయాణం నరక ప్రాయంగా ఉందనీ, హైదరాబాద్ వచ్చే వరకు ప్రశాంతంగా ఉండలేకపోయామనీ ఆ స్నేహితులు చెప్పినట్లు కేటీఆర్ ఆ మీటింగ్‌లో బాంబు పేల్చారు. పరోక్షంగా తెలంగాణలో సకల హంగులు, సదుపాయాలు ఉన్నాయన్న అభిప్రాయం ఆయన వ్యాఖ్యల్లో ప్రస్ఫుటించింది.

ఈ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. పక్క రాష్ట్రానికి చెందిన మంత్రులు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. కేటీఆర్‌పై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఏపీకి వస్తే అభివృద్ధి చూపిస్తామని ఏపీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు. ఆమెది మరీ వింత పరిస్థితి. ఆమె మంత్రి అయిన సందర్భంగా కేసీఆర్ ఆశీస్సులు తీసుకోవడానికి వెళ్లిన సమయంలోనే ఇటు కేటీఆర్ ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల మీద ఇలాంటి చులకనతో కూడిన ప్రకటన చేశారు. ఇక హైదరాబాద్‌లో రాత్రంతా కరెంట్ లేదని ఇంకో మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన వ్యాఖ్యలను ఉపసంహ రించుకోవాలన్నారు. ఏపీ కంటే హైదారాబాద్ లోనే కరెంట్ కోతలు ఎక్కువగా ఉన్నాయని, తాను స్వయంగా హైదరాబాద్‌లోనే ఉండి వస్తున్నాని, అక్కడ కరెంటే లేదన్నారు. అంతేకాదు, జనరేటర్ వేసుకొని వచ్చానన్నారు. కేటీఆర్‌కు ఎవరో ఫోన్ చేసి చెప్పారని, కానీ తాను మాత్రం స్వయంగా అనుభవించా నన్నారు. బాధ్యత కలిగిన వ్యక్తి అలా మాట్లాడటం తప్పన్న బొత్స.. తమ ఘనత ఏదైనా ఉంటే చెప్పుకోవచ్చున్నారు.

మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసమే కేటీఆర్ అలా మాట్లాడారన్నారు. పంచాయితీ రాజ్ శాఖలోనే 10 వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు నిర్మించామన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు రానున్నాయని, ఎవరో ఒకర్ని కించపరిస్తే ఓట్లు వస్తాయనే కేటీఆర్ ఏపీని విమర్శించారని పెద్దిరెడ్డి అన్నారు. కేసీఆర్ పిట్టకథలు చెప్పి తెలంగాణ తెచ్చారని, కేటీఆర్ కూడా అలాగే పిట్టకథలు చెబుతున్నారని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కౌంటరిచ్చారు. అటు తెలంగాణలో రోడ్లు అస్సలు బాగాలేవని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఈ క్రమంలోనే కేటీఆర్ వ్యాఖ్యలు ఎన్నికల స్టంట్‌గా మరికొందరు ఏపీ నేతలు కొట్టిపారేశారు. దీనిపై టీఆర్ఎస్-వైఎస్సార్‌సీపీ నేతల మధ్య మాటల యుద్ధం ఘాటుగానే సాగింది.

అంతేకాదు, ఎప్పుడూ ప్రభుత్వాల వైఖరులపై విమర్శలు చేస్తూ వార్తలలో ఉండే సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కూడా కేటీఆర్ వ్యాఖ్యలపై అనుకూలంగా స్పందించారు. ఏపీలో రోడ్ల పరిస్థితి, అప్రకటిత విద్యుత్ కోతలపై తెలంగాణ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఏపీ మంత్రులు తప్పుబడుతున్నప్పటికీ, తానుమాత్రం ఏకీభవిస్తున్నట్లు ప్రకటించారు. అక్కడితో ఆగకుండా ఆంధ్ర-తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించి ఏపీలో రోడ్ల దుస్థితి, తమిళనాడులో రోడ్ల గురించి వీడియోలు రికార్డ్ చేసి మరీ ఆధారాలతో సహా వివరించారు. ఏపీలో రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని పక్క రాష్ట్ర రహదారులు చక్కగా ఉన్నాయని తేడాను పోల్చారు. ఈ రెండింటి మధ్య పోలికలు చూస్తుంటే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. నగరి మండలంలో తన స్వగ్రామమైన అయనంబాకం గ్రామానికి వెళ్లే రోడ్లు దారుణంగా ఉన్నాయని నారాయణ ఎత్తిచూపారు.

ఇక, కేటీఆర్ వ్యాఖ్యలతో ఇటు.. తెలంగాణ లోనూ విపక్షాలు విమర్శల వర్షం కురిపించాయి.

సుజాత గోపగోని, 6302164068

# నాలుక కరుచుకోనేల?

ముందు ఇల్లు చక్కదిద్దుకొని ఇతరుల గురించి మాట్లాడాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. తెలంగాణలో రోడ్ల పరిస్థితి ఇక్కడ అనుభవిస్తున్న ప్రజలకు మాత్రమే తెలుసని, హైదరాబాద్‌లో, ఏసీ రూముల్లో మాత్రమే ఉండే కేటీఆర్‌కు ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశాయి. దీంతో, కేటీఆర్ దిగిరాక తప్పలేదు. ఈ వ్యాఖ్యలు చేసిన రోజే అర్ధరాత్రి సమయానికి స్పందించారు. ట్విట్టర్ వేదికగా వివరణ ఇచ్చారు. క్రెడాయ్ సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలు ఏపీలోని తన స్నేహితులకు తెలియకుండానే కొంత బాధ కలిగించి ఉండొచ్చంటూ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని.. ఎవరినో బాధ పెట్టాలనో.. కించపరచాలనో అలా మాట్లాడ లేదంటూ చెప్పుకొచ్చారు. ఏపీ సీఎం జగన్‌ను సోదర సమానుడిగా భావిస్తున్నానని చెప్పిన ఆయన.. జగన్ నాయకత్వంలో ఏపీ అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నట్లు ట్వీట్‌లో వెల్లడించారు.

ఏమైనా ఇటీవలికాలంలో కేటీఆర్ ఆవేశంతో చేస్తున్న వ్యాఖ్యలు ఆయన పీకకే చుట్టుకుంటున్నాయి. తమ ప్రభుత్వం గొప్పలను చెప్పుకునే క్రమంలో ఇతర రాష్ట్రాలపై చిన్నచూపు చూస్తూ, కించపరుస్తూ కామెంట్లు చేస్తుండటం వివాదాస్పదమవుతోంది. క్రెడాయ్ ప్రాపర్టీ షోలో చేసిన ప్రసంగం ఇలాగే బెడిసి కొట్టింది. మరొక పొరుగు రాష్ట్రం కర్ణాటకను కూడా ఆయన విడిచిపెట్టలేదు. ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం పైనా కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై ఇలాంటి ప్రతిస్పందనే వచ్చింది. కర్ణాటక సీఎంతో పాటు నెటిజన్ల నుంచి మంత్రి కేటీఆర్‌కు విమర్శలు ఎదురైనాయి. బెంగళూరులో పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు అధ్వానంగా ఉన్నాయని ఓ పారిశ్రామికవేత్త ట్వీట్ చేస్తే బ్యాగులు సర్దుకొని హైదరాబాద్‌కు వచ్చేయాలని కేటీఆర్ ట్విట్టర్‌లో ఉచిత సలహా ఇచ్చారు. అంతటితో ఆగకుండా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరున్న బెంగళూరును అక్కడి ప్రభుత్వం ఆగం చేస్తుందన్నట్టుగా కామెంట్ చేశారు. స్వరాష్ట్రంలో బీజేపీ మీద ఉన్న


రోజా

వ్యతిరేకత కర్ణాటక శాఖ మీద కూడా ఉందన్న రీతిలో కేటీఆర్ వ్యాఖ్యలు ఉన్నాయి. అందుకే కేటీఆర్ వ్యాఖ్యలకు కర్ణాటక సీఎం బసవరాజు బొమ్మై తీవ్రంగా స్పందించారు. దేశంలో వస్తున్న ఎఫ్‌డీఐల్లో 40% కర్ణాటకకే వస్తున్నాయని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేకుంటే వందలాది స్టార్టప్‌లు, రీసెర్చ్ సెంటర్‌లు బెంగళూరులో ఎందుకున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బీటీ సెక్టార్‌లో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలే తప్ప ఇలాంటి వ్యాఖ్యలు మంచిది కాదని హితవు పలికారు.

సమతామూర్తి విగ్రహావిష్కరణకు మోదీతో పాటు కేసీఆర్ పాల్గొనకపోవడం, నాడు జరిగిన రగడ జనం మరచిపోలేదు. కానీ ఎలాంటి వత్తిడి కారణంగానో మరి, కేటీఆర్ మాత్రం ఆ పూర్వాపరాలన్నీ మరచి పోయినట్టే వ్యాఖ్యానించారు. సమతామూర్తి విగ్రహావిష్కరణ సందర్భంగా ప్రధాని పర్యటనకు సీఎం కేసీఆర్ దూరంగా ఉండాలని ప్రధాని ఆఫీస్ సమాచారం ఇచ్చిందని కేటీఆర్ కామెంట్లు చేస్తే, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ గట్టి సమాధానం ఇచ్చారు. తనకు ఆరోగ్యం సహకరించనందున పర్యటనకు దూరంగా ఉన్నానని స్వాక్షాత్తు కేసీఆర్ కూడా నాడు ప్రకటించారు. ఫిబ్రవరి 5న ప్రధాని


బొత్స

పాల్గొన్న కార్యక్రమంలో సీఎం కూడా పాల్గొనాల్సి ఉందని, ఆయనకు ఆరోగ్యం బాగాలేదని సీఎంవోనే సమాచారం ఇచ్చిందని జితేంద్ర స్పష్టత నిచ్చారు. తర్వాత ప్రధాని టూర్ సమయంలో పీఎంఓ వద్దన్నదంటూ కేటీఆర్ నేషనల్ మీడియాకు చెప్పడం కూడా వివాదమైంది. అలాగే టెస్లా కంపెనీ తెలంగాణలో ఏర్పాటు చేయాలన్న కేటీఆర్‌కు విదేశీ విధానాలపై అవగాహన లేదంటూ కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు వరుస ట్వీట్లు చేశారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



# రొహింగ్యాల బడి మూత



మన పొరుగునే ఉన్న బంగ్లాదేశ్‌లో 7,30,000 మంది రొహింగ్యాలు శరణార్థులుగా ఉన్నారు. అక్కడ ఉన్న కటుపులాంగ్ శిబిరం ప్రపంచంలోనే అతి పెద్ద రొహింగ్యా శరణార్థి శిబిరం. దీని పక్కనే నయాపారా శిబిరం కూడా ఉంది. ఈ రెండు కాక్స్ బజార్ అనే చోట ఉన్నాయి. వీళ్లంతా 2017 నాటి మైన్మార్ సైనిక తిరుగుబాటు తరువాత వచ్చినవారే. వీళ్ల పిల్లల కోసం ఖాయాపురి అనే చోట స్థాపించిన పాఠశాలను మార్చిలో బంగ్లాదేశ్ ప్రభుత్వం మూసివేయించింది. రొహింగ్యాలే ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు పాఠశాలల్లో నాలుగు లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. కొద్దికాలం నుంచి ఆ బడులను వరసగా మూయిస్తున్నారు. కారణం ఏమిటి? ఎవరి ఇష్టమొచ్చినట్టు వాళ్లు ఒక పాఠశాల తెరిచి, నడుపుకుంటామంటే మా నిబంధనలు అంగీకరించవని బంగ్లా అధికారులు చెప్పారు. ఈ పాఠశాలని రొహింగ్యాలలో ఒక వర్గం నాయకుడు మాస్టర్ మొహిబ్ ఉల్లా స్థాపించాడు. గడచిన సెప్టెంబర్‌లో ఇతడిని ప్రత్యర్థి వర్గం కాక్స్ బజార్ శరణార్థి శిబిరంలోనే కాల్చి చంపింది. 600 మంది విద్యార్థులు ఉన్న ఖాయాపురి పాఠశాలలో మైన్మార్‌లో ఏం బోధించారో, దానినే కొనసాగించారు. ఎందుకంటే ఎప్పటికైనా వీళ్లంతా మళ్లీ మైన్మార్ వెళ్లిపోతామని అనుకుంటున్నారట. ఇక్కడ అర్థం చేసుకోవలసినది, వాళ్లకి ఆశ్రయం ఇస్తే, ఇక అనుమతులు, నిబంధనలు ఏమీ లేకుండానే, ఏ దేశాన్నయినా తమ సొంతమన్నట్టు భావిస్తారన్నమాట. ★

# విభూతి పెట్టుకుంటే గాడిద!

తమిళనాడులో క్రైస్తవం యథేచ్ఛగా పరిఢవిల్లుతున్నది. తనని మతం మారమని ఉపాధ్యాయులు కాల్చుకు తిన్నారని తమిళనాడులోని తిరుప్పూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని చెప్పింది. విభూతి పెట్టుకుని వచ్చినందుకు గాడిద అని తిట్టారని కూడా ఆ బాలిక చెప్పింది. దేవుళ్లలో అత్యంత బలశాలి ఎవరు అని ఒకసారి ఆ ఉపాధ్యాయుడు ప్రశ్నించాడు. అందుకు వెంటనే ఈ బాలిక పరమ శివుడు అని చెప్పింది. శివుడు కాదనీ, జీసస్ అని ఆ ఉపాధ్యాయుడు 'సరి చేశాడు'. చేతిలో నీళ్లు పట్టుకుని ఈ బాలిక దగ్గర జీసస్ గురించి ఏదో చదివి, తరువాత పొట్ట నిమిరారు. అంటే ఇది మతమార్పిడి ప్రక్రియ కావచ్చు. తరగతి గదిలో ప్రార్థన చేయమని పిల్లలను ఇక్కడ ఉపాధ్యాయులు ఆదేశించేవారు. మనలని రక్షిస్తున్నది ఎవరు అని ఒకసారి ఒక ఉపాధ్యాయుడు పిల్లలను అడిగాడు. పిల్లలంతా తలా ఒక పేరు చెప్పారు. చివరికి ఆ ఉపాధ్యాయుడు వీళ్లెవరూ కాదు, జీసస్ అని చెప్పాడు. ఇదంతా ఇండియా టుడే ఇచ్చిన కథనంలోని భాగం.

ఈ విషయం ఆ బాలిక ఇంట్లో చెబితే తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కానీ పోలీసులు గొడవను సర్దుబాటు చేయడానికే ప్రయత్నించారు. చివరికి ఫిర్యాదు రాసిమ్మంటే ఆయన రాసి ఇచ్చాడు. ఎలాంటి న్యాయం చేస్తారో చూడాలని మాత్రం ఆయన అన్నారు. ఇదంతా డీఎంకే ప్రభుత్వం అండదండలతోనే సాగుతోందని బీజేపీ విమర్శించింది. మతాంతరీకరణలు చాలా ప్రమాదమని, రాష్ట్రంలో వెంటనే మత మార్పిడుల నిరోధక బిల్లు తీసుకురావాలని బీజేపీ అధికార ప్రతినిధి నారాయణ్ త్రిపాఠి కోరారు. ఇది స్టాలిన్ పాలన. ఎలాంటి ఫలితం ఉంటుందో చూద్దాం! ★



# ఏపీ పోలీసులా, మజాకా!

ఈ ఫొటోలో కింద కూర్చున్న ఇద్దరు పిల్లలు కనిపిస్తున్నారు. అది తరగతి గది కాదు. హోంవర్క్ చేయనందుకో, అల్లరి చేసినందుకో ఉపాధ్యాయుడు వాళ్లని బయట కూర్చోబెట్టలేదు. అది పోలీస్ స్టేషన్. అక్కడికి తీసుకొచ్చి ఆ ఇద్దరు బాలురని కూర్చో బెట్టినది సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ పోలీసులు. వీళ్లు ఆటలాడుతుండగా వైఎస్ఆర్‌సీపీ బ్యానర్‌ని కొంచెం చిరిగిందట. ఆ విషయం ఆ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆ ఇద్దరిని తీసుకొచ్చి స్టేషన్‌లో కూర్చోబెట్టారు, అదీ కథ. అధికార పార్టీ అంటే మాటలా! వాళ్లలో ఒకడు మూడో తరగతి విద్యార్థి, మరొకడు నాలుగో తరగతి విద్యార్థి. దర్యాప్తులో భాగంగానే ఆ పిల్లలను మేము పోలీస్ స్టేషన్‌కు పిలిపించామని, వాళ్ల తల్లిదండ్రులను కూడా పిలిచామని, వీళ్లు అధికార పార్టీ ఫ్లెక్సీలకి నష్ట కలిగించారని సత్తెనపల్లి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ జయరామ్ ప్రసాద్ వాస్తవం ఒప్పుకున్నారు. అది పిడుగురాళ్ల పోలీసు స్టేషన్. ఆ పిల్లలది అక్కడికి దగ్గరలోని జానపాడు. ఏప్రిల్ 24న ఈ సంఘటన జరిగింది. నానా ప్రశ్నలు వేసి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఉంచి తరువాత పంపేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఈ అత్యుత్సాహం మీద బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏమంటుందో చూడాలి. ★

## ఇతరులు బైబిల్ చదవనక్కరలేదు




కర్ణాటకలో బైబిల్ రుద్దుడు వ్యవహారానికి శుభం కార్డు పడేలాగే ఉంది. మంచిదే మరి! ఈ వివాదం మొత్తం తన మనసును గాయపరిచిన మాట నిజమే అయినా, క్రైస్తవేతరులు మిషనరీ పాఠశాలల్లో బైబిల్ చదవవలసిన అవసరం లేదనీ, బైబిల్ తరగతులకు హాజరు కావలసిన అవసరం కూడా లేదని బెంగళూరు ఆర్చ్‌బిషప్ పీటర్ మాచాడో మొత్తానికి వెల్లడించారు. క్లియరెన్స్ ఉన్నత పాఠశాలలో ప్రతి విద్యార్థి పుస్తకాల సంచిలో బైబిల్ కూడా ఉండాలని ఒక ఆదేశం అమలవుతున్నదని హిందూ సంస్థలు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. హిజాబ్ రగడ ఇంకా సద్దుమణగక ముందే మళ్లీ కర్ణాటకలో ఈ వివాదం చెలరేగింది. పైగా తమ పిల్లలు తమ పుస్తకాల సంచులలో బైబిల్ పెట్టుకుని ఉండాలన్న షరతుకు తాము బద్ధులమేనని తల్లిదండ్రుల చేత సంతకాలు చేయించుకున్నారు. బైబిల్ చదివించడం, క్రైస్తవాన్ని బోధించడం ఆ పాఠశాలలో జరుగుతున్నదా అనే అంశం మీద రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. ఇదే పీటర్ మనసును గాయపరిచిందట. మా పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా క్రైస్తవుడిగా మారలేదని నేను ధైర్యంగా చెబుతున్నాను అని కూడా పీటర్ చెప్పారు. క్రైస్తవేతర విద్యార్థులు బైబిల్ చదవ నవసరం లేదని, ఆ మత గ్రంథం బోధించే తరగతులకు వెళ్లక్కరలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. అలాగే త్వరలోనే వ్యక్తిత్వ వికాస గ్రంథంగా భగవద్గీతను పాఠశాలల్లో ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు. ఈ పాఠశాల విషయం ఇప్పటికీ బాలల హక్కుల పరిరక్షణ జాతీయ సంస్థ దృష్టికి వెళ్లింది. ★



## బీహెచ్‌యూలో ఇఫ్తార్ రగడ

దేశం మొత్తం ఉమ్మడి పౌరస్మృతి గురించి ఆలోచిస్తూ ఉంటే, ఈ వైస్ చాన్సలర్ సుధీర్ కె జైన్ మాత్రం ఇంతవరకు లేని బుజ్జగింపు రాజకీయాలు మొదలుపెట్టారని అంటున్నారు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్‌యూ) విద్యార్థులు. కొందరు విద్యార్థులు వీసీ నివాసం ఎదుటే ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. 27వ తేదీ రాత్రి వీసీ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. చరిత్రలో ఇంతవరకు లేనిది ఇప్పుడు ఇఫ్తార్‌ను ఈయన ప్రారంభించారని శుభమ్ అనే విద్యార్థి ఆరోపించారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ విశ్వవిద్యాలయం సంస్కృతికి భిన్నంగా వీసీ వ్యవహరిస్తున్నారని విద్యార్థులు నినాదాలు చేశారు. ఆయన విశ్వవిద్యాలయ ప్రాంగణానికి రాజకీయాలు అంటిస్తున్నారని కూడా వారు మండిపడ్డారు. నేను ఐదేళ్లుగా ఈ ప్రాంగణంలోనే ఉన్నాననీ, ఏనాడూ ఇఫ్తార్ విందు జరగలేదనీ ఒక విద్యార్థి చెప్పారు. కానీ వీసీ పత్రికా ప్రకటన ఇచ్చి మరీ ఇఫ్తార్ ఇస్తున్నారని, పైగా కొద్దికాలంగా ఈ సంప్రదాయం ఉందని అబద్ధం చెప్పాడని కూడా విద్యార్థులు చెబుతున్నారు. ఈ వీసీ విందు ఇవ్వడానికి మహిళా మహా విద్యాలయాన్ని ఎన్నుకున్నాడని, ఆ విధంగా విద్యార్థినులలో చీలిక తేవడానికి తన హిందూ వ్యతిరేక బుద్ధి ప్రదర్శిస్తున్నాడని ఆశీర్వాద్ దుబే అనే విద్యార్థిని చెప్పారు. వీసీ హిందూ వ్యతిరేకత నిజమనే చెబుతున్నారు. ఇంతకు ముందున్న వీసీ జీసీ త్రిపాఠి నవరాత్రి ఉత్సవాలకు విద్యార్థులకు ఫలహారాలు పంపేవారు. ప్రస్తుత వీసీ ఆ సంప్రదాయాన్ని నిలిపివేశారని కూడా చెబుతున్నారు. ఇఫ్తార్ విందులు కావాలంటే అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయానికి పోవాలని కూడా విద్యార్థులు నినదించారు. అయితే ఘనత వహించిన జేఎన్‌యూలో శ్రీరామనవమి వేడుకలపై దాడి మాటేమిటి? ఇలాంటి సామరస్యం అన్నిచోట్లా ఉండనక్కరలేదా? ★

## పాకిస్తాన్ వాళ్లని టర్కీ రానివ్వదట



కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కట్టబెట్టిన 370 ఆర్టికల్‌ను రద్దు చేసినప్పుడు పాకిస్తాన్‌తో కలసి మరో రెండు దేశాలు అంతర్జాతీయ స్థాయిలో కాకిగోల చేశాయి, గుర్తుందా? ఒకటి ఇరాన్, రెండోది టర్కీ. ఇప్పుడు టర్కీకి పాకిస్తానీలంటే కంపరం పుట్టుకొచ్చింది. విచ్చలవిడిగా నేరాలకు పాల్పడుతున్న పాకిస్తానీల మీద ఓ కన్నేసి ఉంచాలని, కఠినంగా ఉండాలని కూడా ఇప్పుడు నిర్ణయించింది. పాకిస్తానీలకు వీసాలు జారీ చేసే విషయంలోను నిబంధనలను బిగించింది. వాళ్లకి ఇస్తున్న తాత్కాలిక నివాసాల అనుమతులు కూడా తాజాగా నిలిపివేశారు. కొద్దిరోజుల క్రితమే నలుగురు నేపాలీలను పాకిస్తానీలు అపహరించి పెద్ద ఎత్తున డబ్బు అడిగారు. పైగా ఈ అపహరణ ఉదంతం టర్కీలోని ప్రముఖ నగరం ఇస్తాంబుల్‌లోనే పెద్ద కూడలి తక్సిమ్ స్క్వేర్‌లో జరిగింది. 10,000 యూరోలు చెల్లిస్తే వదిలిపెడతామని షరతు పెట్టారు. అపహరణ ముఠాలో అంతా 16–35 సంవత్సరాల వాళ్లేనట. పాకిస్తానీ నేరగాళ్లకి తన మన భేదం లేదు. ఇంతక్రితం ఒక పాకిస్తానీని కూడా అపహరించి 50,000 యూరోలు పట్టుకు రమ్మన్నారు. ఇస్తాంబుల్‌తో పాటు, రాజధాని టర్కీలో కూడా చాలామంది పాకిస్తానీలు నివాసం ఉంటూ ఏవో పనులు చేసుకుంటున్నారు. వీళ్ల సంఖ్య తక్కువేమీ కాదు. పర్యాటకం పేరుతో ప్రతి నెల టర్కీకి పాకిస్తానీలు వచ్చి పడుతూ ఉంటారు. ఈ తాజా అరెస్టులకు ముందు మరొకటి జరిగింది. తుంటి మీద కొడితే మూతి పళ్లు రాలాయని, అక్కడ ఇమ్రాన్ పదవి దిగిపోగానే ఇటు టర్కీ కొంతమంది పాకిస్తానీలని వెంటనే నిర్బంధంలోకి తీసుకుంది. తరువాత దౌత్యకార్యాలయం జోక్యం చేసుకుని విడిచిపెట్టింది. ★



# రెక్కలు తెగిన

ఇప్పుడంటే పర్వతాలు పర్వతాలలాగే ఉన్నాయి కానీ, ఒకప్పుడు పర్వతాలకు రెక్కలు ఉండేవి. దాంతో అవి వాటి ఇష్టానుసారం ఎక్కడిపడితే అక్కడికి వెళుతుండేవి. అలా వెళ్లే క్రమంలో గగనతలంలో వాటికి అడ్డు వచ్చిన అల్పప్రాణులు వాటికింద పడి నలిగి చచ్చిపోయేవి. గగన విహారం చేసే దేవర్షులు, గంధర్వ కిన్నెర కింపురుషులకు ఆ పర్వతాల విహారం తీవ్ర అంతరాయం కలిగించేవి. దాంతో అందరూ కలిసి దేవేంద్రుడికి మొరపెట్టుకున్నారు. ఫలితంగా దేవేంద్రుడు పర్వతాలకున్న రెక్కలన్నింటినీ తన వజ్రాయుధంతో ఖండించి వేశాడు. ఆ సందర్భంలో మైనాక పర్వతం ఒక్కటి మాత్రం తెలివిగా తప్పించుకోగలిగింది. ఆ ఉదంతమే ఇప్పుడు చెప్పుకుందాం.

సురపతి ఇంద్రుడి వాహనమైన ఉచ్చైశ్రవం గగన తలాన శరవేగంగా దూసుకు వెళ్తోంది. అల్లంత దూరంలో రెండు పర్వతాలు తమ రెక్కలను అల్లల్లాడిస్తూ ఎగురుతూ వెళుతున్నాయి. ఇంద్రుడు తన వాహనం మెడను మృదువుగా నిమిరాడు. యజమాని ఆలోచనను పసిగట్టినట్లుగా ఉచ్చైశ్రం తన వేగాన్ని తగ్గించుకుని ఆ రెండు పర్వతాల మధ్యకి దూరింది. ఇంద్రుడి చేతిలోని వజ్రాయుధం తళుక్కున మెరిసింది. ఆ మెరుపులో ఒక పర్వత పక్షం తెగిపోయి కనిపించింది. మరుక్షణంలోనే మరో పర్వతం రెక్కకూ అదే గతి పట్టింది. దాంతో ఆ రెండు పర్వతాలూ వేగాన్ని కోల్పోయి నేలచూపులు చూడసాగాయి. మిగిలిన ఆ రెండు రెక్కలనూ కూడా ఛేదించేందుకు వీలుగా ఉచ్చైశ్రం పర్వతాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నట్లు పయనించడంతో వజ్రాయుధం వీరవిహారం ఫలితంగా పర్వతాల ఇరుపక్షాలూ తెగిపోయి మొండిగా భూమి మీదికి పడిపోసాగాయి. చూస్తుండగానే ఆ పర్వతాలు రెండూ పెద్ద శబ్దంతో నేలకూలడాన్ని ఇంద్రుడు తృప్తిగా చూశాడు.

తన పని అంతటితో ఆగిపోనట్టుగా ఉచ్చైశ్రవం ఆకాశవీధుల్లో పరుగులు తీస్తూ పోవడం, గగన మార్గాన విహరిస్తున్న పర్వతాల వద్ద ఆగడం, సురసార్వభౌముడి వజ్రాయుధం చివాల్న వాటి రెక్కలను ఖండించడం, అవి పడబోయే ప్రదేశంలో ఉన్న ప్రాణులను వాయుదేవుడు ముందే ఎగరేసుకుని సురక్షిత ప్రాంతాలకు చేర్చడం... ఇలా ఇంద్రుడు పర్వతాల రెక్కలను ఖండించే కార్యక్రమం దాదాపు పూర్తి కావచ్చింది.

ఇంతలో మైనాక పర్వతం వంతొచ్చింది. మైనాకుడి మస్తిష్కంలో భయంతోపాటు అసలు సురపతి తమ రెక్కలను నరకడం ఎందుకు ఆరంభించాడో గుర్తు తెచ్చుకోసాగాడు. పర్వతాలన్నీ తమకు రెక్కలున్నాయి కదా అని అల్లల్లార్చుకుంటూ ఎక్కడకు పడితే అక్కడ

## ఆధ్యాత్మికం



అత్తివృక్షం చరిత్ర అపూర్వమైనది. అత్తి కలపతో రూపొందిన విష్ణు మూర్తి శిల్పం ఈనాటికీ కాంచీపురం వరదరాజస్వామి ఆలయ పుష్కరిణిలో నుండి 42 సంవత్సరాలకి ఒకసారి భక్తుల దర్శనార్థం బయటకు తీసుకుని వస్తారు.

అంతటి విశిష్టమైన అత్తి కలపకి ఎంతో విశిష్టత ఉంది. జ్యోతిష్య పరంగా కూడా అత్తి వృక్షం నవగ్రహాలలోని శుక్రుని అంశగా చెబుతారు.

శుక్రుని ఆధిపత్యం కలిగిన ఈ అత్తి వృక్షం మిక్కిలి శక్తిమంతమైనది. శుక్రుని చేతలు వ్యత్యాసంగా వుంటాయి. శుక్రుడు ప్రత్యక్షంగా ఎవరితోను విరోధం పెట్టుకోడు. మరుగున దాగి ఎదుర్కొంటాడు. అలాగే ఈ అత్తి వృక్షం పువ్వు పూయడం కనిపించదు. కాని కాయలని చూస్తాము.

దాంపత్యంలో కలతలు వున్నవారు, అత్తమామలు, ఆడపడచులతో సమస్యలు వున్నవారు, జాతకంలో శుక్రగ్రహం నీచస్థానాల్లో వున్నవారు, చెడుఫలితాలు అనుభవిస్తున్న వారు, పరిహారంగా ఇంటిలో

### ❊ 'మొక్క'బడి ❊

ఒక అత్తి మొక్కని నాటి పెంచవచ్చును.

ఈ పరిహారం ద్వారా కూడా సమస్యలు తీరి ఇంట సుఖ శాంతులు లభిస్తాయి. అత్తి వృక్షం వలన కలిగే వైబ్రేషన్స్ వలన భార్యాభర్తల మధ్య ఐక్యత కలిగిస్తుంది.



దోర్బల పూర్ణిమాస్వాతి

# పర్వతాలు



వాలడం, ఆయా ప్రదేశాలలో ఉన్న ప్రాణికోటి కాస్తా వాటి కింద పడి ప్రాణాలు కోల్పోవడం, అంతటితో ఆగకుండా కొన్ని గగన విహారం కూడా చేస్తూ ఆకాశయానం చేస్తున్న మునుల సంచారానికి, దేవ గంధర్వుల దివ్యవిమానాలకు అడ్డు వస్తుండడంతో వారు సురపతికి మొరపెట్టుకున్నారు. మరికొన్ని మరీ దుడుకుగా సురసార్వభౌముడి నందనవనానికి కూడా దూసుకుపోయి అక్కడి ప్రశాంత వాతావరణాన్ని భంగపరచడంతో ఇంద్రుడు దేవగురువైన బృహస్పతి సలహా మేరకు వాటి రెక్కలను ఖండించాలని సంకల్పించడం... అన్నీ కళ్లముందు కదలాడాయి.

రెక్కలు తెగి మొండిగా మారిపోయిన తన ఆకృతిని ఊహించుకోవడానికి కూడా భయమేసింది.

దాంతో ఇంద్రుడి కంట పడకుండా తన దిశను రకరకాలుగా మార్చుకుంటూ పోతున్నాడు. అయితే ఉచ్చైశ్రవం వేగం ముందు తన రెక్కల చలన శక్తి చాలదు కాబట్టి తన మిత్రుడైన వాయుదేవుడి సాయం తీసుకోదలచుకున్నాడు.

తన మనస్సులో వాయువును తలచుకోగానే సర్వవ్యాపి అయిన వాయుదేవుడు మైనాకుడి ముందు ప్రత్యక్షమయ్యాడు. కుశలప్రశ్నలయ్యాక మిత్రుడి ఆందోళనను తెలుసుకుని రెక్కలు కోల్పోకుండా ఉండేందుకు ఏం చేయాలో ఒక ఉపాయం చెప్పాడు. ఆ ఉపాయం మైనాకుడికి నచ్చడంతో ఇద్దరూ కలసి సముద్రుడి దగ్గరకు బయలుదేరారు. వాయుదేవుడు తన బలంతో, వేగంతో మైనాకుడిని సముద్రుడి వద్దకు చేర్చాడు. సముద్రుడిని పిలిచి మిత్రుడు మైనాకుడికి ఆశ్రయం ఇవ్వమని కోరాడు. సముద్రుడు ఆనందంగా అంగీకరించాడు. ఇంద్రుడి కంటపడకుండా సముద్రంలో దాగి సురక్షితంగా ఉండిపోయాడు.

మిత్రుడు వాయుదేవుడు తనకు చేసిన సాయాన్ని వందల ఏళ్ల తర్వాత కూడా గుర్తుంచుకున్నాడు మైనాకుడు. సీతాన్వేషణకోసం సముద్ర లంఘనం చేస్తున్న పవన పుత్రుని తన మీద సేదతీరవలసిందిగా బతిమాలడం మైనాకుడి మర్యాదకు నిదర్శనం.

ఇక్కడ మనం గుర్తుంచుకోవలసింది ఏమిటంటే, దేవుడు ప్రతి జీవికీ కొన్ని ప్రత్యేకతలు ఇస్తాడు. బలగర్వంతో విచక్షణారహితంగా వాటిని దుర్వినియోగం చేస్తే రెక్కలు తెగిన పర్వతాల్లా నేలకూలక తప్పదు. అదేవిధంగా ఆపద వచ్చినప్పుడు ఏదోవిధంగా బయటపడటం, చేసిన సాయాన్ని గుర్తుంచుకోవడం విజ్ఞుల లక్షణం. ★

---

అత్తి కలపతో చేసిన పీట మీద ఆసీనులై చేసే ధ్యానం, భూమ్యాకర్షణ శక్తికి లోను కాదు. మనం ఉచ్చరించే మంత్ర శక్తి సంపూర్ణ ఫలం మనకి దక్కుతుంది.

*మంత్రం:*

*న మంత్రం నో యంత్రం*
*తదపి చ న జాని స్తుతి మహోబీ'*

*'న ఛ ఆవాహనం ధ్యానం*
*తదపి ఛ న జానే స్తుతి – కదాః'*
*'న జానే ముద్రిస్తే తదపి*
*ఛ న జానే విలబనమ్బీ'*

*'పరమ్ జానే*
*మాతాస్త్వదను చరణమ్*

# అద్వితీయమైన చరిత్ర గల అత్తివృక్షం



*క్లేశ హరణం'...*

*లౌకిక ప్రయోజనాలు*

అత్తి పండ్లను వరం–పండ్లుగా భావిస్తారు. ఎందుకంటే దాని ప్రయోజనాలు. ఇది మానవులు తినే పండ్లలో పురాతనమైనది. అత్తి చెట్టు 100 సంవత్సరాల వరకు జీవించగలదు.

అత్తి పండ్లను సాంప్రదాయ ఔషధంగా ఉపయోగిస్తారు. ఉదయాన్నే ఒక ఎండిన అత్తిని తినడం గుడ్డు తినడం అంత మంచిది. ఆరోగ్యకరమైనదీ, వీటిలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి.

రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే పొటాషియం అత్తిపండులో పుష్కలంగా ఉంది. అదేవిధంగా మాంగనీస్, కాల్షియం, డైటరీ ఫైబర్ అధికంగా ఉండే అత్తి పండ్లను రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లకు ముఖ్యమైన వనరు.

అత్తి మలబద్ధకం నుండి ఉపశమనం పొందటానికి అత్తి పండ్లు సహాయపడతాయి. ఇందుకోసం 2 నుండి 3 అత్తి పండ్లను రాత్రిపూట నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తేనెతో తినడం వల్ల మీరు మలబద్ధకం నుండి ఉపశమనం పొందవచ్చు.

అదేవిధంగా అత్తిపండ్ల వల్ల ఉబ్బసం లక్షణాల నుండి ఉపశమనం లభిస్తుంది. హానికర కొవ్వు, ట్రై గ్లిజరైడ్లను తగ్గించడంలో అత్తిపండ్లు సహాయపడతాయి. ★



# నేతాజీ 43

చివరికొచ్చాం. ఇంతకీ ఇప్పుడు ఎక్కడున్నాం?

మనం చెప్పుకున్నది దేశాన్ని చెరపట్టిన బ్రిటిష సామ్రాజ్యం మీద రాజీపడకుండా వీరోచితంగా పోరాడి, స్వాతంత్ర్యం సాధించిన నేషనల్ హీరో నేతాజీ సుభాస్ చంద్ర బోస్ కథ. స్వాతంత్ర్యానికి అతడే కారకుడు లేక ప్రధాన కారకులలో ఒకడు అయినప్పుడు స్వతంత్ర భారతంలో కనీసం మిగతా సోకాల్డ్ కారకులతో సమానంగా అయినా ఆయనకు సముచిత గౌరవ స్థానం లభించాలి కదా? మట్టి మనుషులను గట్టి యోధులుగా మలచి, 40 వేల సైన్యంతో తెల్ల దొరతనంతో భీకర సంగ్రామం చేసి, మాతృభూమి శృంఖలాలు తెంచగలిగిన మహా వీరుడిని, దేశం కోసం రక్తం ధారవోసిన అతడి స్వాతంత్ర్య సైన్యాన్ని జాతి తగినరీతిలో సన్మానించి, అవ్యాజాదరణ చూపి,కృతజ్ఞత ప్రకటించి ఉండాలి కదా? జరిగిందేమిటి?

జాతీయోద్యమకాలంలో జేబులు కొట్టి జైలుకెళ్ళినవారు కూడా లంచాలు ఇచ్చి, పైరవీలు చేసి స్వాతంత్ర్య యోధులన్న గుర్తింపు సంపాదించారు. భూముల మాన్యాలు, పెన్షన్లు బతికినంత కాలం తేరగా అనుభవించగలిగారు. నిజమైన యుద్ధం చేసిన నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్‌ను మాత్రం తలచిన దిక్కు లేదు. స్వతంత్ర భారత మొదటి ప్రధాని గద్దె నెక్కగానే చేసిన మొదటి పని ఆ స్వాతంత్ర్య సైన్యాన్ని ఎత్తివెయ్యటం! జాతికి చేసిన సేవకు గుర్తింపుగా ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు ఇవ్వకపోగా భారత సైన్యంలో వెనకటి కొలువు నుంచే స్వాతంత్ర్య యోధులను బర్తరఫ్ చేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొడ్డి, తుపాకీ పట్టి యుద్ధం చేసిన ఆ దేశభక్తులకు కనీసం స్వాతంత్ర్య యోధులన్న గుర్తింపు లేదు. తామ్ర పత్రాలు, మాన్యాలు, పెన్షన్లు ఏవీ వారికి దక్కలేదు. ఇండియన్ నేషనల్ ఆర్మీ అనేది ఒకటి ఉండేదనీ, దేశ విముక్తి కోసం నేతాజీ నాయకత్వంలో అది సాయుధ యుద్ధం చేసిందనీ నవతరంలో చాలామందికి తెలియదు. నేతాజీ పేరుగాని, పటంగాని సైనిక, ప్రభుత్వ కార్యాలయాలలో ఎక్కడా కనపడకూడదని సర్కారువారి అజ్ఞ! 1978 జనవరి 23న జనతా ప్రభుత్వం పుణ్యం కట్టుకునేంతవరకూ పార్లమెంటులో నేతాజీ చిత్రపటమే ఉండేది కాదు.




స్వాతంత్ర్యానికి పూర్వం ఊరూరా నేతాజీ చౌక్‌లు, నేతాజీ విగ్రహాలు, నేతాజీ యువజన సంఘాలు కనిపించేవి. స్వాతంత్ర్యం అనబడేది వచ్చాక సుభాస్ చంద్ర బోస్ పేర ఒక గౌరవ చిహ్నం గాని, ఏ ప్రభుత్వ సంస్థకూ ఆయన పేరుగాని, కరెన్సీ నోట్ల మీద ఆయన బొమ్మగాని లేకుండా, ఆయన ఉజ్వల చరిత్రను ఎవరూ తలవకుండా కాంగ్రెసు ప్రభుత్వాలు గట్టి జాగ్రత్తలు తీసుకున్నాయి. స్వాతంత్ర్య సంగ్రామ ప్రధాన సేనాపతి సుభాస్ చంద్ర బోస్ అన్న సంగతే భావి తరాలకు తెలియకుండా, ఆయన సమీకరించి నడిపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ పోరాటమే చరిత్రకు ఎక్కకుండా నెహ్రూ – ఇందిర ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలకు అబద్ధాల మసి పూశాయి. నేతాజీ కుటుంబం తమ ఇంటిని "నేతాజీ భవన్"గా మార్చి సొంత వనరులతో చేయిస్తున్న కార్యక్రమాలే తప్ప ఆ జాతీయ వీరుడి సంస్మరణకు ప్రభుత్వపరంగా చేసింది పెద్దగా లేదు.

స్వాతంత్ర్య సైన్యాన్ని ఆదరించి అక్కున చేర్చుకోవటానికయితే ప్రాణం ఒప్పదు. ఆ సైన్యం చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రజలు ఇచ్చిన సొత్తును కాజెయ్యటంలో మాత్రం మన వాళ్లు వాహినీవారి "పెద్దమనుషులు"!

తూర్పు ఆసియాలోని ప్రవాస భారతీయులు భారత స్వాతంత్ర్యం కోసం తమ దగ్గర ఉన్న నగలు, నగదు, ఆస్తులు సర్వస్వం నేతాజీకి విరాళంగా సమర్పించారు. స్వాతంత్ర్య పోరాటాన్ని సోవియట్ భూభాగం నుంచి కొనసాగించటానికి రష్యాకు బయలుదేరిన నేతాజీ మొత్తం బంగారం బార్లను, ఆభరణాలను, రత్నాలను బ్యాంకు నుంచి తెప్పించి తన వెంట తీసుకుపోవాలనుకున్నాడు. 1945 ఆగస్టు 17న సైగాన్ విమానాశ్రయానికి నాలుగు పెట్టెల్లో ఆయన సుమారు 80 కిలోల బంగారాన్ని పట్టు కెళ్లాడు. అధికారులు అనుమతించక పోవటంతో 40 కిలోల బంగారం ఉన్న రెండు పెట్టెలను సైగాన్‌లోనే వదిలి, వెనుక నుంచి వేరే విమానంలో వాటిని

## ఉపసం

పట్టుకురమ్మని ఎస్.ఏ. అయ్యర్ తదితరులను ఆదేశించాడు. ఎన్నో కోట్లు విలువ చేసే ఆ స్వర్ణ సంపద ఏమైందో, ఎవరు కాజేశారో దేవునికెరుక!

నేతాజీ వెంట తీసుకు వెళ్లిన రెండు పెట్టెలు విమాన ప్రమాదంలో బాగా కాలిపోయాయి. శిథిలాలను గాలించి జపాన్ అధికారులు 14 కిలోల బంగారాన్ని మాత్రం రికవర్ చెయ్యగలిగారు. దాన్ని పెట్టెలో పెట్టి సీలు వేసి హబీబుర్ రహమాన్ ద్వారా టోక్యో పంపించి అక్కడ ఎస్.ఏ. అయ్యర్, ఐఐఎల్ పెద్ద ముంగా రామమూర్తిలకు అప్పగించారు. అ ఇద్దరు ప్రబుద్ధులూ మొత్తం నిధిని నొక్కేశారని ఐఎన్ఏ సర్కిల్స్‌లో పెద్ద గోల అయింది. ఆ వైనాన్ని టోక్యోలోని ఇండియన్ మిషన్ అధికారులు న్యూఢిల్లీకి మూడు సార్లు వివరంగా ఫిర్యాదు చేశారు.

ఆదర్శ ప్రధాని నెహ్రూ ఆ ఫైలు చూసి కూడా మౌనంగా ఉన్నాడు. ప్రజా విరాళాల అమూల్య నిధిని ఏమి చేశావని తన పంచన చేరిన అయ్యర్‌ను గట్టిగా నిగ్గదియ్యవలసింది పోయి "గొడవ కాకుండా ఆ సంగతి "సర్దుబాటు "చేసి రమ్మని అదే అయ్యర్‌ను ఎంక్వయిరీ మిషమీద టోక్యోకు పంపించాడు. ఆ విషయంలో చేసిన "సేవ"కు ప్రతిఫలంగా అయ్యర్‌ను తన పంచవర్ష ప్రణాళికల పబ్లిసిటీ అడ్వైజరుగా నియమించాడు.

# హారం



ఎం.వి.ఆర్. శాస్త్రి

నేతాజీ వెంట మొదట ఉన్న 80 కిలోల బంగారంలో అయ్యర్ అండ్ కో నిర్వాకం అల్లరి అయ్యాక ఢిల్లీలోని నేషనల్ మ్యూజియానికి చేరింది 11కిలోలు మాత్రమే. మిగిలింది ఏమైందంటే ఎవరూ చెప్పరు. బంగారం గోల్ మాల్‌లో నెహ్రూకూ పెద్ద భాగం ఉన్నదనీ, ఒక ఐసిఎస్ అధికారిని ప్రత్యేకంగా ఫారిన్ పంపించి ఐఎన్ఏ బంగారం పెట్టెలను నెహ్రూ నేరుగా తన ఇంటికి తెప్పించుకున్నాడనీ డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి ఎప్పుడో 1978లోనే పబ్లిగ్గా అభియోగం మోపాడు. కాంగ్రెస్ పెద్దలు కుయ్ అనలేదు. అపురూప స్వర్ణ నిధిని హరించిన పాపంలో ఎవరి వాటా ఎంత అన్నది నేటికీ శేష ప్రశ్నే.

మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహా నాయకుడు ఆత్మార్పణం చేసి ముప్పావు శతాబ్దం గడచిన తరవాత కూడా ఆయన మరణించిన సంగతే మనము గుర్తించము. అంగీకరించము. సుభాస్ చంద్ర బోస్‌కు జననమే తప్ప రికార్డుల ప్రకారం మరణం లేదు. స్వాతంత్ర్య ప్రదాత అయిన మహనీయుడు మరణించి 75 ఏళ్లయినా ఆయన చితాభస్మాన్నీ, ఆస్థికలను దేశానికి తీసుకొని వచ్చి శ్రద్ధాంజలి ఘటించాలన్న ఆరాటం మనలో కన పడదు. నేతాజీ త్యాగానికీ, శౌర్యానికీ, జాతికి చేసిన మహోపకారానికీ తగిన స్మృతిచిహ్నాలను నలు మూలలా నెలకొల్పలేకపోయామన్న ఆవేదన మనలను పెద్దగా బాధించటం లేదు. ఆస్థికల పాత్ర నేటికీ జపాన్‌లోని రెంకోజీ మందిరంలోనే పట్టించు కునే దిక్కులేకుండా, మన నిర్లిప్తతకూ, నిష్క్రియా పరత్వానికీ ప్రత్యక్ష ప్రతీకగా పడి ఉన్నది.

ఓటమి ఎరుగని సాహస వీరుడిగా నేతాజీ పట్ల ఎనలేని ఆరాధనాభావం వల్ల తమ అభిమాన నాయకుడు మరణించాడంటే కొత్తలో ఎవరూ నమ్మలేకపోయారు. అంతకుముందు అనేక సందర్భా లలో లాగే మృత్యువును జయించి, అజ్ఞాతవాసం నుంచి బయటపడి మళ్ళీ తమ మధ్యకు వస్తాడన్న ఆశతో, నేతాజీ మరణాన్ని జనం అంగీకరించలేక పోయారు. పైగా సుభాస్ మరణించ లేదు; అతడికి శ్రాద్ధకర్మలు చేయవద్దు అని మహాత్మా గాంధీ అంతటివాడే వారించాడు. బోస్ కుటుంబ సభ్యులు కూడా సుభాస్ బతికే ఉన్నాడని నమ్మారు. నేతాజీ రష్యాలో ఉన్నాడని, చైనాలోనో టిబెట్‌లోనో కనపడ్డాడని, త్వరలో స్వదేశానికి తిరిగొస్తాడని వదంతులు రావటంతో ఆయన మరణంపై అయోమయం నెలకొన్నది. కాబట్టి జపాన్‌లో భద్రపరచిన చితాభస్మం మీద మొదట్లో ఎవరికీ దృష్టి పోలేదంటే అర్థం చేసుకోవచ్చు. కానీ కాలం గడిచేకొద్దీ నాయకుడు మరి లేడు అన్న యథార్థం తేటతెల్లమయ్యాకకూడా దివంగత మహానేతకు జాతి సముచిత రీతిలో స్మృత్యంజలి ఘటించకపోవటం దేశానికి అవమానం. జాతికి సిగ్గుచేటు.

సుభాస్ చంద్రబోస్ అంటే జవహర్లాల్ నెహ్రూకు పడదు. తనలాంటి వారినే కాదు– తమ రాజకీయ ఇలవేలుపు గాంధీని కూడా ఎదిరించి, జాతీయ కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్ష పదవికి పోటీ చేసి, పెద్ద మెజారిటీతో గెలుపొందగలిగిన బోసునూ, అతడికున్న ప్రజాబలాన్నీ తలచుకుంటే నెహ్రూకు హడల్! నెహ్రూ తన రైవల్ (ప్రత్యర్థి) అని బోస్ ఏనాడూ అనుకోకపోయినా నెహ్రూ మాత్రం ఎప్పుడూ బోసును తన రైవల్‌గానే చూశాడు. బోసుకు గుర్తింపు



ఎంత పెరిగితే జనంలో తన గుర్తింపు అంత తగ్గుతుం దని... బోసుకు గౌరవం ఎంత దక్కితే దేశంలో తన గౌరవం ఆ మేరకు చిన్నబోతుందని నెహ్రూ భయపడ్డాడు. కాబట్టి నేతాజీ బలిదానం గురించి నిజం ఎరుక పడకుండా, నేతాజీకి సముచిత జాతీయ నివాళి అర్పించబడ కుండా తాను రాజ్యమేలినంత కాలం అడ్డంపడ్డాడు. కచ్చ మనస్తత్వంలో తండ్రిని మించిన కూతురు కాబట్టి... గాంధీ పేరు తగిలించు కుని, నెహ్రూ వారసత్వం పుణికి పుచ్చుకున్న ఇందిర కూడా అదే దుర్విధానాన్ని తాను గద్దె మీద ఉన్నంత కాలం కొనసాగించింది. అంతవరకూ అర్థం చేసుకోగలం.

మధ్యలో ఒక ఏణ్నర్థం లాల్ బహదూర్ శాస్త్రి, మూడేళ్ళ జనతా విఫల ప్రయోగం మినహాయిస్తే 1946 నుంచి 43 ఏళ్ల పాటు సాగిన నెహ్రూ వంశాధిపత్యం 1989తో ముగిసింది. సోనియా తోక కత్తిరించి స్వతంత్రంగా వ్యవహరించగలిగిన దార్శనికుడు పి.వి. నరసింహారావు 1991 తరవాత ఐదేళ్ళపాటు ప్రధానమంత్రిగా ఉన్నాడు. నేతాజీ మిస్టరీని ఛేదించటానికి ప్రతిపక్ష నాయకుడుగా ఉండగా ఇందిరా గాంధీతో హోరాహోరీగా కొట్లాడిన అటల్ బిహారీ వాజపేయి ఆరేళ్లు దేశాన్ని ఏలాడు. ఆయన ఐదేళ్ల హయాం పుణ్యకాలమంతా ముఖర్జీ కమిషన్ ఎడతెగని విచారణ తోనే సరిపోయింది. మధ్యలో పదేళ్ళ సోనియా బినామీ పాలన తరవాత 2014 నుంచీ ప్రపంచఖ్యాతి పొందిన నరేంద్ర మోది పరిపాలన ఇప్పుడు సాగుతున్నది. మోది వచ్చాక పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వాలు దాచిపుచ్చిన రహస్య దస్తాలను బహిర్గతం చేసి, నేతాజీ కుటుంబీకులను స్వయంగా కలిసి, నేతాజీకి నివాళిగా కొన్ని చర్యలు చేపట్టి మునుపటి ప్రభుత్వాల మీద నయం అనిపించు కున్నాడు. కానీ అసలైన చితాభస్మ వ్యవహారం మాత్రం నేటికీ అలాగే మిగిలింది.

దీనికి పూర్తిగా ప్రభుత్వాలనే తప్పుపట్టీ ప్రయోజనం లేదు. పివి నరసింహారావు హయాంలో ఏమైంది? ప్రధాని పివి చొరవ తీసుకుని విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీని దేశాంతరం పంపించి బోస్ భార్యను, కుమార్తెను చితాభస్మ స్వీకారానికి అంగీకరింప జేశాడు. ఎప్పుడో చేయవలసిన పని

**నేతాజీకి సముచిత నివాళికి సంబంధించినంత వరకూ ప్రధాన వైఫల్యం ప్రజలది. వారిని కదిలించి, మంచి చెడ్డ ఎరుకపరచి, ముందుకు నడిపించలేని మేధావి వర్గానిది. జాతిపట్ల బాధ్యత మరచిన ఒపీనియన్ మేకర్లది. నేతాజీ పోరాడింది మన కోసం. మన స్వాతంత్ర్య కోసం. మన జాతి ఉజ్వల భవిష్యత్తు కోసం. వేలమంది యోధులను సమీకరించి, దేశం కోసం రక్తం ధారవోయమని ఉద్బోధించి, కత్తుల వంతెన మీద వట్టికాళ్ళతో నడిపించి, మహా సంగ్రామం చేయించి, ఆఖరికి తన ప్రాణాలనే అర్పించి స్వాతంత్ర్య ఫలాన్ని సాధించి పెట్టిన జాతీయ వీరుడి దివ్యస్మృతిని సముచిత రీతిలో గౌరవించుకోవటం జాతిజనుల ప్రాథమిక బాధ్యత.**



కనీసం అర్ధ శతాబ్దం లేటుగా అయినా కదిలిందని ఆయనను అందరూ మెచ్చుకున్నారా? లేదు. అదేదో భయంకరమైన నేరం అయినట్టు గోలగోల అయింది. బోస్ భార్యకు లంచమిచ్చి, బలవంతపెట్టి తప్పుడు పనికి ఒప్పించ జూస్తున్నారని దుమారం లేచింది. ప్రజామోదం లేని కారణంగా ఆ ప్రయత్నం ముందుకు వెళ్లలేదు.

రేపు నరేంద్ర మోది ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకున్నా అంతే. ఎవడో జపాన్ సైనికుడి అస్థికలను, బూడిదను నేతాజీకి చెందినవిగా ఎలా ఒప్పుకుంటాం? అసలు విమాన ప్రమాదంలో నేతాజీ మరణించాడని రుజువేమిటి– అని మీడియా, మేధావి గణం, ప్రతిపక్ష బాకాలు అలవాటైపోయిన అరుపులతో తోడేళ్ళలా మీద పడతాయి. నేతాజీ ఏమయ్యాడో తేల్చటానికి ఇంకో జుడీషియల్ కమిషన్ వేయాలని మళ్ళీ ఎవరో డిమాండు చేస్తారు. నేతాజీ మిస్టరీ అంతు తేల్చటానికి మోదీ సర్కారు ఎందుకు భయపడుతున్నది అంటూ సిక్యులర్, లిబరల్ మీడియా షరా మామూలుగా రణగొణ ధ్వని చేస్తాయి.

**ఇలా ఎంత కాలం?**

విమాన ప్రమాదంలో నేతాజీ మరణాన్ని చట్టబద్ధంగా ఏర్పాటైన రెండు విచారణ సంఘాలు ధ్రువీకరించాయి. ఆ విచారణల తీరు తెన్నుల గురించి ఎన్ని అక్షేపణలు ఉన్నా అవి చేసిన నిర్ణయాల వరకూ తప్పు పట్టవలసిన పని లేదు. ఖోస్లా కమిషన్ సిఫారసులను ఆమోదించిన పూర్వపు ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేసి కొత్తగా ఇంకో కమిషన్ వేయాలంటూ 1978లో జనతా హయాంలో లోక్ సభలో ప్రొఫెసర్ సమర్ గుహ తీర్మానం పెడితే ఏమైంది? ఇందిరా గాంధీ ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలన్నిటినీ కొట్టివేయటమే పనిగా పెట్టుకున్న జనతా ప్రభుత్వం దానికీ సై అన్నదా? లేదు. హోమ్ మంత్రి చరణ్ సింగ్ అంగీకారం తెలపబోతుండగా ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి కలగ జేసుకున్నాడు. ఖోస్లా కమిషన్ సిఫారసులు సరిగా లేవని అంగీక రించినప్పటికీ, కొత్తగా ఇంకో కమిషన్ వేసినందువల్ల ప్రయోజనం ఉండదని 1978 ఆగస్టు 28న ఆయన లోక్ సభలో విస్పష్టంగా ప్రకటించాడు. అంటే విమాన ప్రమాదంలో నేతాజీ మృతిని అంగీకరించిన పూర్వ ప్రభుత్వ నిర్ణయాన్ని జనతా ప్రభుత్వం కూడా ధృవీకరించింది.




అలాగే – 1999లో ఎన్.డి.ఎ. ప్రభుత్వం నియమించిన ముఖర్జీ కమిషన్ విమాన ప్రమాదం, అందులో నేతాజీ మరణం అబద్ధమంటూ ఇచ్చిన నివేదికను తరువాత వచ్చిన యు.పి.ఎ.ప్రభుత్వం తిరస్కరించింది. ఆ తరవాత మళ్లీ ఎన్.డి.ఎ గద్దె నెక్కింది కదా? కొత్తగా వచ్చిన నరేంద్ర మోది ప్రభుత్వం ఆ తిరస్కరణ నిర్ణయాన్ని తిరస్కరించి ముఖర్జీ నివేదికను ఔదలదాల్చిందా? లేదు.

అంటే రాజ్యమేలేది ఏ కూటమి అన్నదానితో నిమిత్తం లేకుండా ఇప్పటివరకూ అన్ని ప్రభుత్వాలూ 1945 ఆగస్టు 18న తైపేలో నేతాజీ మృతి చెందిన వాస్తవాన్ని అంగీకరించాయి. ఆ నాడు మరణం నిజమని ఒప్పుకున్నాక, మారుపేరుతో నేతాజీ పార్థివ కాయాన్ని దహనం చేయటమూ నిజమే, అక్కడ సేకరించిన అస్థికలూ, చితాభస్మమూ నేతాజీవే అని ఒప్పుకుని తీరాలి కదా? ఆ భస్మ పాత్ర ఇంకా జపాన్ లోనే ఎందుకు ఉండాలి? దానిని ఇకనైనా స్వదేశానికి ఎందుకు తీసుకురారని మనం గట్టిగా అడగవద్దా? అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీసి, వెంటపడి ఆ పని చేయించవద్దా? ప్రమాదంలో నేతాజీ మృతి నిజం కాక పోతే అసలు నిజం ఏది? అప్పుడు కాకపోతే నేతాజీ ఎప్పుడు ఎక్కడ మరణించాడు అన్నది ఇప్పటివరకూ ఏ ఒక్కరూ నిర్ద్వంద్వంగా నిరూపించ లేనప్పుడు బోస్ మరణం మిస్టరీ అంటూ ముదనష్టపు వాగుళ్ళు ఇంకెంత కాలం వాగుతారని అందరం ఒక్క గొంతుతో ఉరమవద్దా?

ప్రజల నుంచి వత్తిడి లేనిదే, ప్రజాభిప్రాయం సంఘటితమై వెంటపడనిదే, జాతి జాగ్రతం కానిదే ఏ పనీ కాదు. ఏ ప్రభుత్వమూ కదలదు. నేతాజీకి సముచిత నివాళికి సంబంధించినంత వరకూ ప్రధాన వైఫల్యం ప్రజలది. వారిని కదిలించి, మంచి చెడ్డ ఎరుకపరచి, ముందుకు నడిపించలేని మేధావి వర్గానిది. జాతిపట్ల బాధ్యత మరచిన ఒపీనియన్ మేకర్లది. నేతాజీ పోరాడింది మన కోసం. మన స్వాతంత్ర్య కోసం. మన జాతి ఉజ్వల భవిష్యత్తు కోసం. వేలమంది యోధులను సమీకరించి, దేశం కోసం రక్తం ధారవోయమని ఉద్బోధించి, కత్తుల వంతెన మీద వట్టికాళ్ళతో నడిపించి, మహా సంగ్రామం చేయించి, ఆఖరికి తన ప్రాణాలనే అర్పించి స్వాతంత్ర్య ఫలాన్ని సాధించి పెట్టిన జాతీయ వీరుడి దివ్యస్మృతిని సముచిత రీతిలో గౌరవించుకోవటం జాతిజనుల ప్రాథమిక బాధ్యత. అది గుర్తు చేయాలన్నదే ఈ రచన వెనుక తపన.

**(అయిపోయింది)**



భారతదేశానికి సెక్యులరిజం నేర్పే అసంబద్ధ చర్యకి కొన్ని హక్కుల సంఘాలు, సర్వే సంస్థలు పూనుకోవడం కొత్తకాదు. ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతంలోనే మత ఘర్షణలు జరిగే దేశంలో ఈ రగడ ఎవరిదో వాళ్లకి తెలియదు. అమెరికాలోనో, జర్మనీలోనో లేకుంటే మరొక దేశంలోనో ఉండి భారత్ మీద విషం చిమ్ముతూ ఉంటారు. ఇదంతా మైనారిటీల తెరచాటు నాటకం. డిజ్‌మ్యాంటిల్ గ్లోబల్ హిందుత్వ వంటి సదస్సుల తమాషా. దీనికి కొందరు భారతీయులే వంత పాడడం కొసమెరుపు. అందుకే భారత్‌లో మత స్వేచ్ఛ కనుమరుగై పోతున్నదంటూ నిత్యం చేసే ఆ ప్రచారాన్ని ప్రభుత్వం బుట్టదాఖలు చేస్తున్నది. మానవ హక్కులు నాశనమైపోతున్నాయనీ, మైనారిటీలను అణచివేస్తున్నారని భారతీయులను అభిశంసించే పేరుతో హిందుత్వ మీద దాడి చేస్తూ ఉంటారు. కానీ కశ్మీర్‌లో పండిట్‌ల సంగతి, ఈ దేశంలో పది రాష్ట్రాలలో మైనారిటీలుగా హిందువుల హక్కుల సంగతి వీళ్లకి పట్టదు. ఒక్క తీగ కదిపితే చాలు, మొత్తం ఆ డొంకంతా కదులుతుంది. ఇదంతా హిందూ వ్యతిరేక, భారత వ్యతిరేక, పాక్,చైనా అనుకూల బీరకాయ పీచు.

# దుమారం వెనుక దురాలోచన

యునైటెడ్ స్టేట్స్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రెలిజియస్ ఫ్రీడమ్ (యుఎస్‌సీఐఆర్ఎఫ్) ఏప్రిల్ 25న విడుదల చేసిన తన నివేదికలో భారత్‌ను 'ప్రత్యేక ఆందోళనకారక దేశం' (సీపీసీ)గా 'బ్లాక్ లిస్టు'లో పెట్టాలని మళ్లీ సిఫారసు చేసింది. ఈ తంతు 2020 నుంచి కొనసాగుతూ వస్తోంది. ఈవిధంగా వరుసగా మూడోసారి కూడా యూఎస్‌సీ ఐఆర్ఎఫ్ ఈవిధంగా సిఫారసు చేసిందంటే, ఈ కమిషన్‌లో భారత వ్యతిరేక లాబీ ఎంత తీవ్రంగా ఉన్నదీ వ్యక్తమవుతోందనేది న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్, నార్త్ బ్లాక్ అధికారుల అభిప్రాయం. ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడం యాక్ట్ (ఐఆర్ఎఫ్ఏ) కింద 1998లో అమెరికా ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసింది. అమెరికా వెలుపల సార్వజనీకమైన మతస్వేచ్ఛ హక్కు ఏవిధంగా అమలవుతున్నదీ, పరిశీలించి ఏటా యుఎస్ ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం ఈ సంస్థ పని. ఈ నివేదికలను ఇప్పటివరకు భారత్ పెద్దగా ఖాతరు చేయలేదు.




**జమలాపురపు విఠల్‌రావు**

సీనియర్ జర్నలిస్ట్


అవి ఏకపక్షంగా ఉండటమే ఇందుకు కారణం. ఈ వివక్షాపూరిత నివేదికలను మన విదేశాంగశాఖ ఖండిస్తూ వస్తోంది. ముఖ్యంగా గత మూడేళ్ల నుంచి ఈ సంస్థ వరుసగా భారత్‌ను 'ప్రత్యేక ఆందోళనకారక దేశం'గా పేర్కొంటూ వస్తున్నదంటే, ఈ సంస్థపై పెరుగుతున్న భారత వ్యతిరేక లాబీ ప్రభావంతో పాటు, పశ్చిమ దేశాల్లో భారత వ్యతిరేకతను పెంచిపోషించడం కోసం అవసరమైన "వనరులను" ఏవిధంగా వినియోగిస్తున్నదీ అర్థమవుతుంది.

కొద్దివారాల క్రితం యుఎస్‌లో పౌరహక్కుల సంఘాలు, విశ్వాస ముఠాలుగా చెప్పుకుంటున్నవారు యుఎస్‌సీఐఆర్ఎఫ్‌కు ఒక లేఖరాస్తూ 'మతపరమైన మైనారిటీలను ఇబ్బందులకు గురిచేస్తున్న దేశంగా భారత్‌ను గుర్తించాలని' సిఫారసు చేశాయి. ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్, హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్, జూబ్లి కాంపెయిన్ యుఎస్ఏ, ఇంటర్నేషనల్ క్రిస్టియన్ కన్‌సర్న్, ఇండియా సివిల్ వాచ్ ఇంటర్నేషనల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అమెరికన్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్, దళిత్ సాలిడారిటీ ఫోరమ్ ఇన్ ది యుఎస్ఏ, కామెరూన్ అమెరికన్ కౌన్సిల్, ఆసియన్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ ఫెలోషిప్, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ముస్లిమ్స్ ఆఫ్ అమెరికా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ పీస్ అండ్ జస్టిస్, జస్టిస్ ఫర్ ఆల్, దార్ ఎల్ ఎమాన్, కౌరిడి అలైన్ బైబిల్ చర్చ్, న్యూ లైఫ్ చర్చ్, ఫ్రెష్ హార్ట్ మినిస్ట్రీస్, గ్రీన్ ట్రీ గ్లోబల్ పొకేన్ ఫాదర్ హుడ్ ఇనిషియేటివ్, ఇండియన్ ముస్లిం అసోసియేషన్ ఆఫ్ కరోలినాస్, క్రిస్టియన్ ఫ్రీడమ్ ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ ఆసియన్ క్రిస్టియన్ ఫ్రంట్ వంటి సంస్థలు ఈ లేఖపై సంతకాలు చేశాయి.

**చేటు చేస్తున్న లాబీయింగ్ సంస్థలు**

యుఎస్‌సీఐఆర్ఎఫ్ సంస్థ పేర్కొన్న జాబితాలోని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ఆంక్షలు విధించవచ్చు. ముఖ్యంగా లాబీయింగ్ సంస్థలు, ఈ జాబితాలో పేర్కొన్న దేశాల్లో పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే కాదు, ఆయా దేశాలకు అంతర్జాతీయంగా ఉన్న మంచిపేరును దెబ్బతీయడానికి కృషిచేస్తాయి. 2021, నవంబర్‌లో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ మతస్వేచ్ఛను పాటించని నేరానికి పాల్పడుతున్న పది దేశాల జాబితాను ప్రకటించారు. విచిత్రమేమంటే ఇందులో భారత్ పేరు లేదు. 2020లో అప్పటి విదేశాంగ మంత్రి మైక్ పాంపియో కూడా భారత్ పేరును ఈ జాబితాలో చేర్చడానికి సుతరామూ అంగీకరించలేదు. 2020 వార్షిక నివేదికలో భారత్‌ను సీపీసీ చేర్చాలని నివేదిక రూపొందించిన మహానుభావుడు హారిసన్ హాకిన్స్. ఈయన దక్షిణాసియాకు సంబంధించి సీనియర్ విధాన విశ్లేషకుడు. అంతేకాదు యునైటెడ్ కింగ్‌డమ్‌కు గతంలో పాక్ రాయబారిగా వ్యవహరించిన అక్బర్ అహమ్మద్‌కు అత్యంత ఆప్తుడు. ఇక 2021 నుంచి యుఎస్‌సీఐఆర్ఎఫ్ చీఫ్‌గా ఉన్న నదేన్ మైంజా భారత్‌లో తీవ్రస్థాయి మతస్వేచ్ఛ ఉల్లంఘనలు జరుగుతున్నాయని, ఇందుకు సంబంధం ఉన్న భారత సంస్థలు, అధికార్లపై ఆంక్షలు

విధించాలంటూ మళ్లీ సిఫారసు చేశారు. అటువంటి వారి ఆస్తులను స్తంభింపజేయడం, యుఎస్‌లోకి రాని వ్వకుండా నిరోధించడం వంటి చర్యలు చేపట్టాలని కూడా ఆమె కోరారు. నడేన్ మైంజా 2018లో యుఎస్‌సీఐఆర్‌ఎఫ్‌లో చేరారు. అంతకుముందు ఆమె పాకిస్తాన్‌కు నమ్మకమైన మిత్రుడైన యుఎస్ రాజకీయవేత్త రిక్ సాంటోరమ్ కోసం పనిచేశారు. ఈమె 'పేట్రియాట్ వాయిస్' అనే సంస్థకు అధ్యక్షురాలు కూడా. దీన్ని 2012లో సాంటోరమ్ నెలకొల్పారు. ఈ సంస్థలో ఆమె సహచరుడిగా పనిచేస్తున్న టెర్రీ అలెన్ 'ఫిడిలిస్ గవర్నమెంట్ రిలేషన్స్' (ఎఫ్‌జీఆర్) అనే లాబీయింగ్ సంస్థలో భాగస్వామి. ఈ ఎఫ్‌జీఆర్‌ను ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ (ఐఏఎంసీ)అద్దెకు తీసుకుంది. ఇందుకు ప్రధాన కారణం యుఎస్‌సీఐఆర్‌ఎఫ్‌లో భారత వ్యతిరేక లాబీయింగ్ జరపడానికి, ఎఫ్‌జీఆర్‌ను ఉపయోగించుకోవడం. ఐఏఎంసీకి అధినేతగా రషీద్ అహమ్మద్ పనిచేస్తున్నారు. ఈయన 2008-17 మధ్యకాలంలో ఇస్లామిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (ఐఎంఎఎన్ఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కోవిడ్ నిధుల దుర్వినియోగం చేశారంటూ ఈ సంస్థపై ఆరోపణ లున్నాయి. ఇదే సంస్థకు చెందిన డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ జాహిద్ మహమ్మద్ పాకిస్తాన్ నేవీకి చెందిన మాజీ అధికారి.

**యుఎస్‌సీఐఆర్‌ఎఫ్‌కు ఎందుకింత అక్కసు?**

అమెరికాలో పనిగట్టుకొని భారత వ్యతిరేక




ప్రచారం చేసే ఇస్లామిస్ట్ గ్రూపులైన ఐఏఎంసీ, జామాత్ అనుబంధ సంస్థలకు అనుకూలంగా యుఎస్‌సీఐఆర్‌ఎఫ్‌లోని ప్రముఖ అధికార్లు వ్యవహ రిస్తుంటారని 'డిజ్‌ఇన్‌ఫో ల్యాబ్' ఇటీవల విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. ఇది ఒక ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ సంస్థ. ఇటీవలి సంవత్సరాల్లో యుఎస్‌సీఐఆర్‌ఎఫ్ భారత్ పట్ల తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తోంది. దేశంలో మైనారిటీల పట్ల మానవ హక్కుల ఉల్లంఘనను భారత ప్రభుత్వం పట్టించు కోవడంలేదంటూ మనదేశాన్ని సదా అప్రతిష్టపాలు చేయడానికి యత్నిస్తున్న ఈ యు.ఎస్. ఫెడరల్ కమిషన్ వెనుక ఎవరున్నారనేది 'డిజ్ ఇన్‌ఫో ల్యాబ్' నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం ఇస్లామిస్ట్ గ్రూప్ ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ (ఐఏఎంసీ), 2013-14 నుంచి యుఎస్‌సీ ఐఆర్ ఎఫ్‌లో పెద్ద ఎత్తున లాబీయింగ్ నిర్వహించి పలుకుబడిని సంపాదించింది. దీని వ్యవస్థాపకుడు షేక్ ఉబాయిద్. ఇస్లామిక్ సర్కిల్ ఆఫ్ నార్త్ అమెరికా (ఐసీఎన్ఏ)లో ఒకప్పుడు ప్రముఖ పాత్ర పోషించారు. 2005లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీని అమెరికా రాకుండా నిషేధించడంలో ప్రముఖ పాత్ర పోషించింది ఐసీఎన్ఏ సంస్థనే. ఐఏఎంసీ వ్యవహారశైలిపై మనదేశ మీడియాలో గతంలో ఎన్నోమార్లు వార్తలు వచ్చాయి. 2021 డిసెంబర్‌లో, త్రిపురలో




మతఘర్షణలు చెలరేగినప్పుడు తప్పుడు వార్తలను ప్రచారం చేసిందన్న కారణంగా 'చట్ట విరుద్ధ కార్యకలాపాల (నిరోధక) సవరణ చట్టం' (యూఏపీఏ) కింద ఈ సంస్థపై కేసు నమోదైంది. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంలో ఐఏఎంసీ మాజీ భారత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీని ఆహ్వానించడం అప్పట్లో పెద్ద వివాదం సృష్టించింది. 2013-14 నుంచి షేక్ ఉబాయిద్, ఐఏఎంసీతో కలిసి యుఎస్‌సీఐఆర్‌ఎఫ్‌లోను ప్రముఖ స్థానాల్లో ఉన్నవారితో ముఖ్యంగా ఇప్పటి యు.ఎస్. ఫెడరల్ కమిషన్ ఛైర్ పర్సన్ నడేన్ మైంజాతో కలిసి పనిచేస్తూ భారత్‌ను సి.పి.సి. జాబితాల్లో చేర్చేందుకు కృషిచేస్తున్నాడు. ఐఏఎంసీ మొట్ట మొదటిసారి, ఫెడ్రిస్ గవర్నమెంట్ రిలేషన్స్ (ఎఫ్‌జీఆర్) లాబీయింగ్ సంస్థ అధ్యక్షుడు టెర్రీ అలెన్‌కు కొంత మొత్తం చెల్లించి భారత్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టేందుకు యుఎస్‌సీ ఐఆర్‌ఎఫ్‌లో లాబీయింగ్ చేసినట్టు ఆరోపణ లున్నాయి. కేవలం ఈ లాబీయింగ్ ప్రభావం వల్లనే భారత్ మ్యాపులో జమ్ము-కశ్మీర్, లద్దాక్, అరుణాచల్ ప్రదేశ్‌లు లేకుండా 2014లో యుఎస్‌సీఐఆర్‌ఎఫ్ ప్రచురించింది. ఇదిలావుండగా ప్రస్తుత యుఎస్‌సీ ఐఆర్‌ఎఫ్ చీఫ్‌గా వ్యవహరిస్తున్న నడేన్ మైంజాకు, భారత్‌కు చెందిన ఆంత్రోపాలజిస్టు, చరిత్రకారిణి, ఫెమినిస్టు అంగనా చటర్జీ సంస్థ 'హార్డ్‌వైర్డ్ గ్లోబై'లో భాగస్వామ్యం ఉందని చెబుతారు. మరి ఈ అంగనా చటర్జీ, ఐఎస్ఐ ఏజెంట్ గులాం నబీ ఫాయ్‌కి అత్యంత సన్నిహితురాలుగా పేరుంది. అంతే కాకుండా 'కొయిలేషన్ అగెనెస్ట్ జీనోసైడ్' సంస్థకు షేక్ ఉబాయిడ్, అంగనా చటర్జీలు వ్యవస్థాపక సభ్యులు. ఈమె తరచుగా వాషింగ్టన్‌లో కశ్మీర్‌పై ఐఎస్ఐ నిర్వహించే కార్యక్రమాలకు హాజరవు తుంటారని డిసిన్‌ఫో ల్యాబ్ బయటపెట్టింది.

**బర్మా టాస్క్ ఫోర్స్**

ఇస్లామిక్ సర్కిల్ ఆఫ్ నార్త్ అమెరికాకు అనుబంధ సంస్థే బర్మా టాస్క్ ఫోర్స్ (బీటీఎఫ్) అని అధికార్లు చెబుతున్నారు. ఈ బీటీఎఫ్ వ్యవస్థాపకుల్లో షేక్ ఉబాయిద్ కూడా ఉన్నాడు. ఐసీఎన్ఏ పూర్వ రూపం "హల్ఖా-ఇ- హబాబ్-ఇ- ఇస్లామీ" (హెచ్ఏఐ). ఇది 1968లో ఏర్పాట యింది. 1971లో "బెంగాల్‌లో మేధావుల జీనోసైడ్"కు కారకుడుగా నేరం నిరూపితమైన అష్రాఫుజ్ జమాన్ ఖాన్‌కు "ఐసీఎన్ఏ క్వీన్స్ చాప్టర్ న్యూయార్క్"తో సంబంధాలున్నాయి. బర్మా టాస్క్ ఫోర్స్ వ్యవస్థాపకుల్లో ఈయన కూడా ఒకడు. జమాత్-ఇ-ఇస్లామీ, హిజ్‌బుల్ ముజాహిద్దీన్ వ్యవస్థాపకుడు సలావుద్దీన్‌తో ఐసీఎన్ఏకున్న సంబంధాలు జగద్విదితమే. ఎఫ్‌జీఆర్‌ను, బర్మా టాస్క్ ఫోర్స్ (బీటీఎఫ్) కూడా అద్దె ప్రాతిపదికన తన ఆధీనంలో ఉంచుకుంది. బీటీఎఫ్ కూడా

భారత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. యుఎస్ కాంగ్రెస్‌లో కూడా భారత్‌కు వ్యతిరేకంగా లాబీయింగ్ జరిపేందుకు ఎఫ్‌జీఆర్‌ను ఈ సంస్థ ఉపయోగించు కుంటోంది. ఐఎస్ఐ ఏజెంట్ గులాం నబీ ఫాయ్‌కి ఆశ్రయం ఇచ్చింది. 2011లో 3.5 మిలియన్ యుఎస్ డాలర్లను అమెరికానుంచి పాకిస్తాన్‌కు అక్రమ బదలాయింపు కేసులో ఎఫ్‌బీఐ ఆయన్ను దోషిగా నిర్ధారించింది. ఇతడు కశ్మీరీ వేర్పాటు వాదులకు లాబీయింగ్ ఏజెంట్‌గా ఐఎస్ఐ తరపున పనిచేస్తాడన్నది లోక విదితమే. యుఎస్‌సీఐఆర్ఎఫ్‌కు చెందిన అనురిమ భార్గవ కూడా భారత్‌కు వ్యతిరేకంగా విద్వేష ప్రచారంలో పాలుపంచు కుంటున్నారు. జార్జ్ సోరస్ స్థాపించిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్‌లో ఈమె సభ్యురాలు. భారత్, రష్యా, చైనాల్లోని జాతీయవాదాన్ని సోరస్ తీవ్రంగా వ్యతిరేకిస్తారు.



యుఎస్‌సిఆర్ఐఎఫ్‌కు చెందిన చాలామంది సీనియర్ అధికార్లు... ఐఏఎంసీ, జమాత్ అనుబంధ సంస్థలైన 'బర్మా టాస్క్ ఫోర్స్', 'జస్టిస్ ఫర్ ఆల్' వేదికలపై తరచుగా కనిపించడమే కాదు, 2018-20 మధ్య కాలంలో భారత్ పట్ల తమ విద్వేషాన్ని వెళ్లగక్కడం గమనార్హం. రొహింగ్యాలకు సహాయం పేరుతో బర్మా టాస్క్‌ఫోర్స్ 2018లో 'జకాత్'ను సేకరించి, 'ఫెడిలిస్ గవర్నమెంట్ రిలేషన్స్' సంస్థకు కొంత ముట్టజెప్పి లాబీ నడిపిన పుణ్యమాని యుఎస్‌సీఆర్ఐఎఫ్ తన నివేదికలో సీపీసీ కింద భారత్‌ను తక్కువ చేస్తూ, వ్యతిరేకిస్తోందన్న ఆరోపణ లున్నాయి. విచిత్రమేమంటే బర్మా టాస్క్‌ఫోర్స్‌ను జస్టిస్ ఫర్ ఆల్ సంస్థ కూడా నిర్వహిస్తుంది. 'డిజ్ఇన్ఫో ల్యాబ్' ప్రకారం ఈ సంస్థకు కావలసిన అన్ని వనరులను చికాగోకు చెందిన 'సౌండ్ విజన్' అనే మల్టీమీడియా సంస్థ సమకూరుస్తుంటుంది. ఈ సౌండ్ విజన్‌ను 1988లో జమాత్‌కు చెందిన 'ఐసీఎన్ఏ' నెలకొల్పింది. ఐసీఎన్ఏ మ్యాగజైన్ 'ది మెసేజ్ ఇంటర్నేషనల్' హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాది సయ్యద్ సలావుద్దీన్‌ను కశ్మీర్‌ను భారత్ నుంచి వేరుచేయడానికి ఎంతో కృషి చేశారంటూ గతంలో పొగడ్తలతో ముంచెత్తడం గమనార్హం.

**ఊపందుకున్న భారత వ్యతిరేక ప్రచారం**

ఇదిలావుండగా ఈ పరిణామాలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తున్న పశ్చిమదేశాల్లోని మన అధికార్లు చెప్పిన దాని ప్రకారం, పశ్చిమదేశాల్లో ఇటీవల భారత వ్యతిరేక సదస్సులు, సమావేశాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. ఇందులో పాల్గొనేందుకు భారత్‌కు చెందిన 'ప్రభావశీలుర'ను అన్ని ఖర్చులూ భరించి ఆయా సమావేశాలకు ఆహ్వానించి, 'మతసహనం'పై వారి అభిప్రాయాలను వ్యక్తం చేయమంటారు. ఈవిధంగా వ్యక్తం చేసిన అభిప్రాయాల సారాంశం, యుఎస్‌సీఐఆర్ఎఫ్ నివేదికకు ప్రధాన ఆధారం. ముఖ్యంగా పాకిస్తాన్ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేసేవారు ఈవిధంగా భారత వ్యతిరేక దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు.

**భారత్‌పై ప్రభావం ఎంత?**

మనదేశ కేంద్ర నాయకత్వం పటిష్టమైన రీతిలో, వ్యూహాత్మక విదేశాంగ విధానంతో ముందుకెళు తోంది. అమెరికా, రష్యా, యు.కె, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ వంటి అగ్రదేశాలు, యూరప్ దేశాలు మనదేశ భాగస్వామ్యం, సహకారం లేకుండా ముందడుగు వేయలేని స్థితిలో ఉన్నాయి. ఎందుకంటే అన్ని గ్రూపుల్లో సభ్యులుగా ఉంటూ, మన దేశ హితం కోసమే దేశ నాయకత్వం పనిచేస్తుండటం, అన్ని దేశాల్లోను ఆలోచనను రేకెత్తిస్తోంది. ప్రస్తుతం 40 దేశాలు మన విదేశాంగ విధానాన్ని ఒక నమూనాగా తీసుకోవడం ఇందుకు ఉదాహరణ. భారత సహాయ సహకారాలు లేకుండా ఇండో-పసిఫిక్ రీజియన్‌లో అమెరికా తన వ్యవహారాలను నడపలేదు. అమెరికాలో మానవహక్కుల ఉల్లంఘనపై వేలెత్తి చూపే స్థాయికి భారత్ ఎదిగింది. భారత్‌తో వ్యవహ రించే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించు కోవాల్సిన పరిస్థితి ఆయా దేశాల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో యుఎస్‌సీఐఆర్ఎఫ్ నివేదికపై అమెరికా ప్రభుత్వం పెద్దగా దృష్టిపెట్టే అవకాశం ఉండదు. కాకపోతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కొరుకుడు పడని భారత్‌ను ఇబ్బంది పెట్టడానికి ఎప్పుడైనా ఈ నివేదికను అమెరికా ఉపయోగించు కోవచ్చు. కానీ తమదేశంలోని నల్లజాతివారిపై వివక్షను భారత్ ఎత్తిచూపితే దానివద్ద సమాధానం ఉండదు. ఇది ఇప్పటికే అమెరికా గడ్డ పైనే మన విదేశాంగ మంత్రి జయశంకర్ కుండబద్దలు కొట్టారు.




వాస్తవాలను తోసిరాజని, లాబీయింగ్‌లు, లంచాలు మెక్కి తయారుచేసే నివేదికలకు ఎప్పటికీ విలువ ఉండదు. తమ మతాల వ్యాప్తికోసం విపరీతంగా పోటీ పడుతున్న 'క్రైస్తవ', 'ముస్లిం' సంస్థలు, మత సహనంపై మాట్లాడటమే విచిత్రం. 'నిజం' ఎప్పుడూ నిప్పులాగానే ఉంటుంది. దాన్ని అడ్డుకోవాలనుకునే తాటాకుల వంటి 'అబద్ధాలు' భస్మం కాకమానవు. ★

పది మాసాల క్రితం అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, ఇమ్రాన్‌ఖాన్ నాయకత్వం లోని నాటి పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. అఫ్ఘానిస్తాన్ నుంచి అమెరికా నిష్క్రమిస్తే దక్షిణాసియాను శాసించే కీలక స్థానంలోకి తాను నిలబడవచ్చునన్న ఆశ పాకిస్తాన్‌లో కనిపించింది. కశ్మీర్ కోసం తాను జరుపుతున్న ఒక అసంబద్ధ పోరాటానికి అఫ్ఘాన్ కొత్త ప్రభుత్వం నుంచి మద్దతు లభిస్తుందని పాక్ ఆశపడుతున్న సంగతిని కూడా అప్పుడు కొందరు రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. కానీ ఆరుమాసాల గడవకుండానే అఫ్ఘాన్, పాక్ దాదాపు బద్ధశత్రువులుగా నిలబడ్డాయి. ఇది ఆ రెండు దేశాలకు, భారతదేశంలోని కొన్ని మతోన్మాద ముస్లిం శక్తులకు కూడా గొప్ప గుణపాఠం. భారతదేశం మళ్లీ విడిపోయే ప్రమాదం ఉందనీ, ముస్లింలు ఆయుధం పట్టే పరిస్థితి తీసుకు రావద్దంటూ ఉన్మాదులు వాచాలత ప్రదర్శిస్తున్న వేళ ఈ అంశాన్ని ఆ ప్రత్యేక కోణం నుంచి చూడాలి.



# మతోన్మాదులకు ఢ్యురాం

పాకిస్తాన్ కేంద్రంగా, అఫ్ఘాన్ కేంద్రంగా పనిచేసే కొన్ని పదుల ముస్లిం ఉగ్రవాద సంస్థల ఆశయం ప్రపంచాన్ని ఇస్లామీకరణ చేయడమే. లష్కరే తాయిబా, అల్ కాయిదా, ఐఎస్ఐఎస్ మొదలు, పాకిస్తాన్ నిఘా విభాగం ఐఎస్ఐ అజెండాలో ముస్లిం వ్యాప్తి ఒక ప్రధాన అంశమే. ఇది ఎంతవరకు ఆచరణ సాధ్యమన్న ప్రశ్నకు సరైన సమాధానం లభించదు. కేవలం మతమే ప్రజలను, దేశాలను కలిపి ఉంచుతుందా? మత ప్రాతిపదికగా ఆయా దేశాలు మనుగడ, ప్రగతి సాధిస్తాయా? మతం ఆధారంగా అంతర్జాతీయ సంబంధాలు సాధ్యమా? వీటిలో ఏ ప్రశ్నకైనా జవాబు దొరకడం కష్టమే. ఈ విషయాన్ని ఇస్లామిక్ సంస్థలు గ్రహించడం లేదన్నది విశ్లేషకుల అభిప్రాయం. ఒకే మతంలోని వివిధ వర్గాల మధ్య... ఒకే మతాన్ని పాటిస్తున్న వివిధ దేశాల మధ్య పొడసూపుతున్న విభేదాలు, ఆధిపత్య పోరాటాలు, యుద్ధాలను చూసినప్పుడు ఆ పోకడ, అలాంటి ఏకశిలా సదృశ రాజ్యం అవాస్తవమనిపిస్తుంది. దీనిని అఫ్ఘాన్-పాక్ తాజా ఘర్షణలతోనే నిర్ధారించనక్కరలేదు. చరిత్ర, ఇస్లాంలోని వివిధ వర్గాలు, దేశాల మధ్య గతంలో జరిగిన, జరుగుతున్న ఘర్షణలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.

గత ఏడాది తాలిబన్ పరమైన మధ్య ఆసియా దేశం అఫ్ఘానిస్తాన్. నాలుగు వైపులా భూ సరిహద్దులే ఉన్న ఈ ఇస్లామిక్ దేశంలో సున్నీలు మెజార్టీ వర్గం. షియాలు మైనార్టీలు. ఈ రెండు వర్గాల మధ్య శతాబ్దాలుగా సోదరభావం లేదు. ఎప్పుడూ ఉప్పూ నిప్పే. ఇది అఫ్ఘాన్‌లో మాత్రమే కనిపించే పరిణామం అనుకోరాదు. అన్ని దేశాల్లోనూ ఇదే తలనొప్పి. చిత్రంగా షియాల ఆధిపత్యం గల దేశాల్లో సున్నీలదీ ఇదే పరిస్థితి. ఈ చేదు నిజాన్ని గుర్తించకుండా ఇస్లాం దేశాలన్నీ ఏకం కావాలని కొన్ని అతివాద తీవ్రవాద సంస్థలు పిలుపునివ్వడంలో అర్థం లేదు. తాజా పరిణామాలు కూడా ఇదే చెబుతున్నాయి. గత నెలాఖరులో అఫ్ఘాన్‌లో సున్నీల మెరుపుదాడి చేసి షియాలను ఊచకోత కోశారు. ఈ ఘటనల్లో 35 మంది ప్రాణాలు కోల్పోయారు. వందమందికి పైగా గాయపడ్డారు. ఉత్తర అఫ్ఘాన్‌లో ఎక్కువగా ఉండే మైనార్టీ షియాలను లక్ష్యంగా చేసుకుని ఐసిస్ (ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా) ఉగ్రవాద ముఠా ఈ దాడులకు పాల్పడింది. ఈ విషయాన్ని ఆ సంస్థే స్వయంగాప్రకటించింది. మజర్-ఇ-షరీఫ్ నగరంలోని డొకెన్ మసీదులో రంజాన్ ప్రార్థనలు జరుగుతుండగా బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 31 మంది మరణించారు. 87మందికి పైగా గాయపడ్డారు. దేశంలోని పెద్ద నగరాల్లో మజర్-ఇ-షరీఫ్ ఒకటి. ఉత్తర కుందుజ్ ప్రావిన్స్ లోనూ బాంబు పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో వాహనంలో వెళుతున్న నలుగురు వ్యక్తులు ప్రాణాలు వదిలారు. అంతకు ముందు రాజధాని కాబూల్ నగర శివార్లలో గల దస్త్-ఇ-బర్చిలో రహదారి పక్కన బాంబు పేలుడు జరగ్గా ఇద్దరు పిల్లలు గాయపడ్డారు. ఈ దాడులకు తామే బాధ్యుల మని ఐసిస్ ప్రకటించడం గమనార్హం. షియా-సున్నీ వర్గాల మధ్య రక్తపాతం కూడా పాత సంగతే. అయితే ఈ ఘటనలు ఒక సరికొత్త అంశాన్ని తెరపైకి తీసుకు వస్తున్నాయి. అదే-ఒకే మతంలోని రెండు వర్గాల మధ్య సోదరభావం లేదు. కానీ తమది శాంతిని కోరే మతమంటూ ప్రపంచాన్ని నమ్మించాలని అనుకుంటున్నాయి. ఆఖరికి పవిత్ర రంజాన్ మాసం కూడా ఈ రక్తపాతాన్ని ఆపలేకపోతున్నది. అఫ్ఘాన్ లోను, పాకిస్తాన్‌లోను ఇదే దృశ్యం. సున్నీ ఆధిపత్యం గల ఆ దేశంలో మైనార్టీ షియాలపై వివక్ష సర్వ సాధారణమని ఇవన్నీ రుజువు చేస్తాయి. అన్ని మతాలూ శాంతి, సామరస్యాన్ని ప్రబోధిస్తాయి. సోదరభావాన్ని కలిగి ఉండాలని చెబుతుంటాయి. హింసకు దూరంగా ఉండాలని సూచిస్తుంటాయి. తోటివారికి చేతనైన మేరకు, శక్తిమేరకు సేవ చేయాలని పేర్కొంటాయి. మానవసేవే మాధవసేవన్న హిందూ సూక్తిని మనం ఇక్కడ గమనించాలి. ఇవన్నీ ఇస్లాంను ప్రబోధించే, ఆచరించే వర్గాలకు తెలియవని అనుకోలేం.

సున్నీ, షియా ఒక దేశ అంతర్గత సమస్య అనే వరకే పరిమితం కాలేదు. అది ఇస్లాం దేశాల మధ్య కూడా సమస్యగా ఉంది. ఆయా దేశాలు షియా, సున్నీ దేశాలుగా చీలిపోయాయి. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటివి సున్నీ ఆధిపత్య దేశాలు. ఇరాన్ వంటి కొన్ని దేశాలు షియా ఆధిపత్య దేశాలు. సౌదీ అరేబియా, ఇరాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి అందరికీ తెలిసిందే. 90ల్లో యుద్ధానికి దిగిన ఇరాన్, ఇరాక్



# డ్ రేఖ చెప్పే గుణపాఠం

గోపరాజు విశ్వేశ్వరప్రసాద్

ఇస్లామిక్ దేశాలే. వీటిల్లో ఇరాన్ షియా, ఇరాక్ సున్నీల ఆధిపత్యం గల దేశాలన్నది జగద్విదితం. నాటి యుద్ధం ఎంతటి మారణహోమానికి దారితీసిందో తెలిసిందే. ఇప్పటికీ ఆ రెండు దేశాల మధ్య పొసగని పరిస్థితి నెలకొంది.

1947లో భారత్–పాక్ విడిపోయాయి. పూర్తిగా ఇస్లాం మత ప్రాతిపదికగా పాకిస్థాన్ ఆవిర్భవించింది. కానీ మతం ఒక్కటే ఆ దేశాన్ని ఒకటిగా ఉంచలేక పోయింది. బంగ్లాదేశ్ ఆవిర్భావమే ఇందుకు నిదర్శనం. పాకిస్తాన్ లోనూ, నేటి బంగ్లాదేశ్ లోనూ ముస్లింలదే ఆధిపత్యం. రెండు దేశాల్లోనూ సున్నీలే మెజార్టీ వర్గీయులు. అయినప్పటికి మతం, వర్గం వారిని కలిపి ఉంచలేకపోయిందన్న చేదు నిజాన్ని గుర్తించాలి. ఏడో దశకం ప్రారంభంలో పాక్ నుంచి వీడిపోయేందుకు స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావానికి ఉద్యమం నడిచింది. భారత్ మద్దతుతో చివరికి స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భవించింది. పాకిస్తాన్ మాట్లాడే ఉర్దూను, బెంగాలీ మాట్లాడే తూర్పు బెంగాలీలు (నేటి బంగ్లాదేశ్) నిర్మొహమాటంగా నిరాకరించారు. బంగ్లా విమోచనోద్యమానికి భాష ఒక కారణం. ముస్లింల భాషగా మతం ఆదేశించిన దాని కంటే, తమ పూర్వీకులు మాట్లాడిన భాషనే బంగ్లావారు ఎంచుకున్నారు.

కాబట్టి ఈ మొత్తం చారిత్రక అనుభవానికి పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ బంధాలు మినహాయింపు కాదు. నిజానికి కొనసాగింపు. ఆ రెండు దేశాలను డ్యూరాండ్ రేఖ విభజిస్తోంది. ఇది బ్రిటిష్ ఇండియాకూ, అఫ్ఘానిస్తాన్‌కూ మధ్య 1893లో నాటి అఫ్ఘాన్ పాలకుడు అమీర్ అబ్దుల్ రహమాన్, భారత విదేశ కార్యదర్శి మోర్టిమర్ డ్యూరాండ్ నిర్దేశించారు. భారత విభజన తరువాత అఫ్ఘాన్ ఈ సరిహద్దును వ్యతిరేకించింది. అలాగే పష్తూన్ తెగవారు ఉన్న ప్రాంతాలను పాకిస్తాన్ సరిహద్దు లోపల ఉంచడాన్ని కూడా ఆ దేశం వ్యతిరేకించింది. ఇదీ ఈ సమస్య నేపథ్యం. ఇది 130 ఏళ్ల సమస్య. ఈ సరిహద్దుపై రెండు దేశాల మధ్య అనేక సంవత్సరాలుగా వివాదాలు నడుస్తున్నాయి. రేఖకు అటు ఉన్నది, ఇటు ఉన్నదీ ముస్లిం దేశాలైనప్పటికీ సమస్యను పరిష్కరించుకోలేకపోయాయెందుకు? రమారమి 2,670 కిలోమీటర్ల మేరకు డ్యూరాండ్ రేఖ విస్తరించి ఉంది. పాక్ లోని ఖైబర్ ఫంక్తూన్ క్వా, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లు, గిల్గిత్ బాల్టిస్తాన్ ప్రాంతం డ్యూరాండ్ రేఖ వైపు ఉన్నాయి. అఫ్ఘాన్‌లోని నిమ్రోన్, నంగనర్హ్, హెల్మెండ్, కాందహార్ తదితర 12 ప్రావిన్స్‌లు డ్యూరాండ్ రేఖ వైపు విస్తరించి ఉన్నాయి. ఇప్పటికీ డ్యూరాండ్ రేఖ వద్ద పాక్, అఫ్ఘాన్ దళాలు కత్తులు నూరుకుంటున్నాయి. ఉభయ దేశాల మధ్య సరిహద్దు వివాదంపై తాజాగా కిర్గిస్తాన్ రాజధాని బిష్ కెక్‌లో ఒక సదస్సు జరిగింది. సుదీర్ఘ చర్చలు జరిగినప్పటికీ సమస్య కొలిక్కి రాకపోవడం గమనార్హం. వాస్తవానిక గత ఏడాది తాలిబన్ల తండాలు అష్రఫ్ ఘనీ నాయకత్వంలోని పౌర ప్రభుత్వాన్ని కూలదోసి అధికార పగ్గాలు చేపట్టినప్పుడు పొరుగున ఉన్న పాక్ ఎంతో సంతోషించింది. తాలిబన్లు తాము చెప్పినట్లు వింటారని, సరిహద్దు సమస్య పరిష్కారమవుతుందని నాటి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ భావించారు. అదే సమయంలో పాకిస్థాన్ లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడే టీటీపీ (తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్) సంస్థ కార్యకలాపాలకు తాలిబన్లు అడ్డుకట్ట వేస్తారని ఆశించింది. సోదర ముస్లిం దేశం కావడం, కొత్త ప్రభుత్వాన్ని తక్షణమే గుర్తించినందున తాలిబన్లు తాము చెప్పినట్లు వింటారని పాక్ ఆశించింది. అయితే ఏడాది తిరిగేసరికి పాక్ అంచనాలు గతి తప్పాయి. టీటీపీ ఉగ్రవాద కార్యకలాపాలకు తాలిబన్ సర్కారు అడ్డుకట్ట వేయడం లేదు. అదే సమయంలో సరిహద్దు సమస్యపై రాజీ పడేది లేదని కొత్త సర్కారు స్పష్టం చేయడం ఇస్లామాబాద్ పాలకులకు మింగుడు పడలేదు. దీంతో ఉభయ దేశాల మధ్య స్నేహాన్ని పక్కనపెడితే ఏకంగా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ ఏడాది ఆరంభం నుంచి ఇప్పటివరకు దాదాపు వంద మంది సైనికులను పాక్ కోల్పోయింది. డ్యూరాండ్ రేఖ వద్ద పాక్ కంచె నిర్మాణాన్ని అఫ్ఘాన్ వ్యతిరేకిస్తోంది. ఒక్క ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే పాక్ కాల్పుల్లో 50 మంది పౌరులు, 20 మంది చిన్నారులు మరణించారని అఫ్ఘాన్ ఆరోపిస్తోంది. ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటామని కాబూల్ హెచ్చరించింది. ఈ మేరకు పాక్ దాడులకు ప్రతిగా ఏడుగురు సైనికులను అఫ్ఘాన్ దళాలు మట్టుబెట్టాయి. ఇటీవల కాలంలో అఫ్ఘాన్‌లో పాక్ వ్యతిరేకత పెల్లుబుకుతోంది. పాక్ వైఖరిపై తాలిబన్ల సర్కారు ఏకంగా ఐక్యరాజ్య సమితిలో ఫిర్యాదు చేసింది. ఉభయ దేశాల మధ్య దారుణంగా దెబ్బతిన్న సంబంధాలకు ఇది పరాకాష్టగా పేర్కొనవచ్చు. తాను పెంచి పోషించిన తాలిబన్ల తండాలు తనకే ముప్పుగా పరిణమించడంతో పాక్ పెద్దలు ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. తమ దేశంలో ఉగ్రవాద సంస్థ టీటీపీ (తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్) కార్యకలాపాలతో మంచి ఉగ్రవాదులు, చెడ్డ ఉగ్రవాదులు అంటూ ఉండరని ఉగ్రవాదులంటే ఉగ్రవాదులేనన్న విషయం ఇస్లామాబాద్ పాలకులకు అనుభవపూర్వకంగా అర్థమైంది. పాక్ కొత్త పాలకుడు షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉగ్రవాదాన్ని ఉపేక్షించ బోనని ప్రకటించారు. అంటే టీటీపీ కార్యకలాపాలపై ఉదాసీనంగా వ్యవహరించబోమన్న సంకేతం కూడా ఇందులో దాగి ఉంది. ఇది కాబూల్ పాలకులకు రుచించడం లేదు.

తాలిబన్ సర్కారు రావడంతో అఫ్ఘాన్‌లో భారత్ పాత్ర ముగిసినట్లేనని గత ఏడాది పాక్ అంచనాకు వచ్చింది. నాడు తాలిబన్ సర్కారును గుర్తించిన చైనా, రష్యాతో పాటు పాకిస్తాన్ కూడా ఉంది. ప్రపంచం లోని పలు దేశాలు తాలిబన్ సర్కారును గుర్తించలేదు. భారత్ కూడా అంతే. అది ఆ దేశ అంతరంగిక విషయమని పేర్కొంది తప్ప మరొక్క మాట మాట్లాడ లేదు. అయితే కాబూల్ పీఠంపై ఎవరున్నప్పటికీ, ఆ దేశంతో సన్నిహిత సంబంధాలను కోరుకుంటా మని, అఫ్ఘాన్‌కు అన్ని విధాలా సాయం అందజేస్తామని మాటిచ్చింది.

తాలిబన్ అధికారం చేపట్టిన ఏడాదిలోనే పాక్ – అఫ్ఘాన్ సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరుదేశాల అధినేతల మధ్య మాటామంతీ కూడా లేదు. పాక్ కొత్త ప్రధాని షెహబాజ్ సైతం కాబూల్‌తో అంటీ ముంటనట్లే ఉంటున్నారు. ఇదంతా పాక్ స్వయం కృతాపరాధమే అంటున్నారు అంతర్జాతీయ విశ్లేషకులు. అదే సమయంలో తాలిబన్ భారత్‌తో సంబంధాలపై సంయమనం పాటిస్తున్నారు. ఆచితూచి వ్యవహరిస్తున్నది. దీన్నిబట్టి చూస్తే ఒక దేశంతో మరో దేశం సంబంధాలు మతం, భాష ప్రాతిపదికగా ఉండవన్న విషయం బోధపడుతుంది. ఉభయుల ప్రయోజనాలు ఇమిడి ఉన్నప్పుడే ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడతాయి. అనంతర కాలంలో అవి బలోపేతమవుతాయి. ఈ విషయాన్ని ఇప్పటికైనా ఇస్లామిక్ శక్తులు గ్రహించడం మంచిది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

# విప్లవగీతికల ముషాయిరా

**17**57లో ప్లాసీ యుద్ధం జరిగింది. సరిగ్గా ఒక శతాబ్ద కాలానికి ఈస్టిండియా కంపెనీ పునాదులను పెకలిస్తూ జరిగినదే (మే 10, 1857) ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం. కంపెనీ పాలనకు చరమగీతం పాడిన ఈ మహా చారిత్రక ఘట్టంలో ఎందరో అజ్ఞాతవ్యక్తులు ఉన్నారు. కానీ బ్రిటిష్ వారు, ఆంగ్ల మానసపుత్రులు చరిత్ర గ్రంథాలలో ఆ వీరుల వ్యక్తిత్వాలను, త్యాగాలను కించ పరిచారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు అవుతున్నా నేటికీ ఆ మహనీయుల మీద అవే సంకుచిత అంచనాలు దర్శనమిస్తాయి. 1857లో ఒక చిన్న వర్గం మాత్రమే బ్రిటిష్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించి పోరాడింది కాబట్టి దాన్ని "సిపాయిల తిరుగుబాటు'గా



పిలవాలని ఆంగ్లేయుల సూత్రీకరణ. అది తప్పుడు చిత్రీకరణ అని వినాయక్ దామోదర్ సావర్కర్ వంటివారు చెబుతూనే ఉన్నారు.

వాస్తవానికి భారతజాతి మొత్తం కదిలి, ఈస్టిండియా కంపెనీ పాలనను మట్టి కరిపించింది కాబట్టి ఆ మహా ఘట్టాన్ని ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా పిలవడమే సమంజసం. ఈ తిరుగుబాటు బ్రిటిష్ వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసింది. విప్లవం అంటే వ్యవస్థలో పెద్ద మార్పు. అది 1857 నాటి పరిణామాలలో కనిపిస్తుంది. తరువాత కూడా ఎన్నో మార్పులకు ఆ చారిత్రక ఘటన కారణమైంది.

మంగళ్ పాండే ఉదంతం తరువాత మీరట్‌లో మే 10, 1857న తిరుగుబాటు చేసి ఢిల్లీ చేరుకొని చివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ను భారత చక్రవర్తిగా ఢిల్లీలో ప్రకటించారు. బ్రిటిష్ వారిని వ్యతిరేకించిన భారత్ లోని సంస్థానాధిపతులు ఒక్కొక్కరుగా జాఫర్‌ను రాజుగా అంగీకరించారు. వారిలో కాన్పూర్‌కు చెందిన నానా సాహెబ్ ఒకరు.

మరాఠా చక్రవర్తి 2వ బాజీరావుకు మగ సంతానం లేని కారణంగా నానాసాహెబ్‌ను దత్తత తీసుకున్నాడు. నానాసాహెబ్ చిన్ననాటి స్నేహితులైన తాంతియా తోపే, అజీముల్లాఖాన్, మణికర్ణికా తాంబేలు తనతోనే ఉన్నారు. డల్హౌసీ 'డాక్ట్రిన్ అఫ్ లాప్స్' (దత్తత స్వీకార సిద్ధాంతం) ప్రకారం నానాసాహెబ్ ను పెన్షన్‌కు అనర్హునిగా ప్రకటించారు. దానితో తన పెన్షన్ పరిష్కారం కోసం అజీముల్లా ఖాన్‌ను లండన్ పంపగా అతని ప్రయత్నం విఫలమైంది. లండన్ నుండి తిరిగి వచ్చిన అజీముల్లా ఖాన్ నానాసాహెబ్ మనసులో తిరుగుబాటు బీజాలు నాటారు.

తాంతియా తోపే, మణికర్ణికా తాంబేలను సైనికాధికారులుగా సైనిక సమీకరణ ప్రారంభించారు. అజీముల్లాఖాన్ "మదర్ ఇ వాటన్" "భారత్ కి జై" అనే నినాదంతో బయలుదేరారు. ఏ కోరికలూ లేకుండా కేవలం మాతృభూమి పై గల ప్రేమతో ప్రాణాలను తృణప్రాయంగా భావించి నిస్వార్థంగా తిరుగుబాటులో పాల్గొని ప్రాణాలను బలి ఇచ్చిన సామాన్యులు ఎందరో ఉన్నారు, అటువంటి వారిలో ఓ సాధారణ మహిళ బేగం 'అజీజున్' ఒకరు.

అజీజున్ ఉత్తరప్రదేశ్‌లోని బిత్తూరులో 1852 వ సంవత్సరంలో పుట్టారు. చిన్న వయస్సులోనే తల్లిని కోల్పోయింది. తండ్రి హసీనాఖాన్ పెంచి పెద్ద చేసాడు. ఈమె గొప్ప రూపసి. అంతకన్నా ఎక్కువగా దేశభక్తురాలు. తమ రాజు నానాసాహెబ్ అంటే గౌరవం. ఆనాటి ప్రసిద్ధ నర్తకి 'ఉమ్రావ్‌జాన్' బృందంలో చేరి మంచి నర్తకిగా, చక్కని వాక్చాతుర్యం గల వనితగా కీర్తి సంపాదించింది. వాటితో పాటు అపారమైన ధనాన్ని సంపాదించింది. బ్రిటిష్ సైన్యంలో సుబేదార్‌గా పని చేస్తున్న షంషుద్దీన్ అనే సైనికుడు అజీజున్‌ను ప్రేమించాడు. కానీ అజీజున్ అతని ప్రేమను అంగీకరించలేదు. కారణం అతనిపై ఇష్టం లేక కాదు, అతను బ్రిటిష్ సైన్యంలో పని చేస్తున్నాడని. ఆమెకు పరాయి పాలకులైన బ్రిటిష్ వారంటే విపరీతమైన ద్వేషం. బ్రిటిష్ సైన్యం వదిలి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటే ప్రేమను అంగీకరించగలనని చెప్పింది. వెంటనే అతడు బ్రిటిష్ సైన్యాన్ని వదిలి నానాసాహెబ్ సైన్యంలో చేరాడు.

'ఆమె హృదయం షంషుద్దీన్ కోసం ఎంతగా తపించిపోయిందో, అంతకంటే ఎక్కువగా భారత స్వాతంత్ర్యోద్యమం కోసం తపించిపోయేది'.

స్వదేశీ సంస్థానాలను అక్రమంగా ఆక్రమించు కొంటున్న కంపెనీ అధికారులంటే ఆమెకు అసహ్యం. పరదేశీయులు సాగిస్తున్న అధర్మాన్ని, అన్యాయాన్ని ఎదుర్కోవాలని ప్రగాఢంగా వాంఛించారు. ఆమె కోర్కె బలపడేకొద్దీ ఆమె సారంగమహల్‌లో జరిగే నృత్య వినోదాలను త్యజించి విలాస జీవితాన్ని వదిలి నానాసాహెబ్ పక్షాన నిలిచి వారి దుష్టచర్యలను ఎదుర్కోవాలని భావించింది. 1857 ఘటన అజీజున్‌కు ఆ అవకాశం ఇచ్చింది.

జూన్ 4, 1857న కాన్పూర్‌లో నానాసాహెబ్ తిరుగుబాటు ఆరంభమయ్యింది. జూన్ 7 న బ్రిటిష్ వారిపై సమర శంఖం పూరించాడు. హిందూ ముస్లింలను తేడా లేకుండా ధర్మాన్ని, దేశాన్ని రక్షించుకునేందుకు కాన్పూర్ ప్రజలంతా ఆయుధాలు చేపట్టాలని హిందీ, ఉర్దూ భాషల్లో పిలుపునిచ్చారు 'నానా'. ఈ పిలుపునందుకొన్న అజీజున్ తన సుఖమయ జీవితాన్ని వదిలి పరాయి పాలకులపై యుద్ధం చేసేందుకు అయన పక్షంలో చేరింది. మిత్రుడు షంషుద్దీన్ సహకారంతో ఆయుధాలు ఉపయోగించడం, గుర్రపు స్వారీ నేర్చుకుంది. ఆమె సైనిక దుస్తులు ధరించి రణరంగానికి సిద్ధమైంది.

అజీజున్ మాతృదేశభక్తి భావం గల యువతులను సమీకరించి 'మహిళా సైనిక దళం' ఏర్పాటు చేసింది. చక్కటి శిక్షణ గరిపి వీరు ఎటువంటి ఉపద్రవాన్నైనా ఎదుర్కొగలిగేట్టుగా ఆ దళాన్ని తీర్చిదిద్దారు. తుపాకీ పేల్చడం కత్తి తిప్పడం, గుర్రపు స్వారీలో శిక్షణ ఇచ్చి సుశిక్షితులుగా తయారు చేశారు. ప్రజల రక్షణతో పాటు, రాజ్య రక్షణ కోసం తమ ప్రాణాలను ఫణంగా పెడతామని శపథాలు చేయించి ఏ క్షణాన్నైనా యుద్ధరంగంలోకి దూకడానికి సిద్ధంగా ఉండాలని వారిని ప్రేరేపించారు. దీనికి తోడు సైనిక సమీకరణ బాధ్యత కూడా వీరికే అప్పచెప్పారు.

ఈమె తన బలగంతో ప్రతీ ఇల్లూ తిరుగుతూ 'మీ లాంటి యువకుల్లో రక్తం చల్లబడిపోయిందా? మీ పౌరుషం చచ్చిపోయిందా? మీ రక్తం ప్రతీకారేచ్ఛతో వేడెక్కడం లేదా? మన మోచేతి నీళ్లు తాగే కుక్కలు మనపై పెత్తనం చెలాయిస్తున్నాయి, వాటిని మనం మౌనంగా భరిస్తున్నాం. మన వీరత్వం, శౌర్యం, పరాక్రమం ఏమైపోయినాయి?" అని




ప్రశ్నిస్తూ యువకుల్లో రోషాగ్నిని ప్రజ్వలింపజేశారు.

పురుషులు ఎవరైనా యుద్ధ భయంతో సైన్యంలో చేరేందుకు నిరాకరిస్తే వారికి తానే స్వయంగా గాజులు తొడిగి వారిలో రోషాగ్ని రగిలించి తిరుగుబాటు బలగాలను బాగా పెంచింది. సమర యోధులకు ఆహారం, ఆయుధాలు సమకూర్చడం, నాయకులూ సైనికుల మధ్య సంధానకర్తగా వ్యవహరించడం, బ్రిటిష్ సైనికుల కదలికలపై నిఘా ఉంచి సమాచారాన్ని నాయకులకు అందజేయడం, తిరుగుబాటు వీరులకు ఏ లోటూ రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, ముఖ్యంగా గాయపడిన స్వదేశీ సైనికుల చికిత్సకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, ప్రాణాలకు తెగించి పోరాడుతున్న యోధులు అనాథలుగా ప్రాణాలు వదలడం పట్ల ఆమె కలత చెందారు. వారికి ధైర్యం ఇవ్వడం కోసం కాన్పూర్ పురవీధుల్లో కవాతు చేస్తూ ఉండేవారు.

సంపూర్ణ సైనికాధికారి దుస్తులతో పలు సైనిక చిహ్నాలు అలంకరించుకొని తుపాకీ ఓవైపు కత్తి మరో వైపు ధరించి కవాతులో పాల్గొనడం ఆమె అలవాటు. ఆమె రాక కోసం కాన్పూర్ పురవీధుల్లో 'నానా సాహెబ్ జిందాబాద్', 'బేగం అజీజున్ జిందాబాద్' అంటూ ప్రజలు నినదిస్తూ ఉండేవారు, ఆమె కార్యదక్షత, నానాసాహెబ్ పట్ల చూపుతున్న విధేయతను గమనించిన అజీముల్లాఖాన్ ఆమె సేవలను ఎంతగానో ప్రశంసించాడని నానక్ చాంద్ తన డైరీలో రాసుకొన్నాడు.

నానాసాహెబ్ కాన్పూర్‌లోని బ్రిటిష్ దళాలను తనకి లొంగిపోవాలని ఆదేశించాడు. ప్రాణాలతో ఉన్నవారిని హత్య చేసాడు. బ్రిటిష్ చరిత్రకారులు నానాసాహెబ్ 'బిబిఘర్'లో నరమేధం చేశాడని అక్కడినుండి ముగ్గురే తప్పించుకున్నారని, వందల సంఖ్యలో బ్రిటిష్ వారు మరణించారని తప్పించుకున్న మౌబ్రే థామస్ రాశాడు. తరువాత కాన్పూర్‌ను హేవలాక్ తిరిగి ఆక్రమించుకోగా నానాసాహెబ్, తాంతియాతోపే నేపాల్ అడవులకు పారిపోయి అక్కడే మరణించినట్లు చెప్పుకుంటారు.

హేవలాక్ ఆదేశాల మేరకు కల్నల్ విలియం కాన్పూర్ తిరుగుబాటుదారుల జాబితాను తయారు చేశారు. ఆ జాబితాలో మొదటి పేరు అజీజున్. ఆమెకు వ్యతిరేకంగా కాన్పూర్‌కు చెందిన జానకీ ప్రసాద్ సాక్ష్యం చెప్పాడు. తద్వారా ఆమెను దోషిగా ప్రకటించి హేవలాక్ ఎదుట దోషిగా నిలబెట్టారు. ఆమె సాహసకృత్యాలు విన్న ఆ అధికారి ఆమె రూపురేఖలను చూసి ఆశర్యపోయాడు. ఆమె అందచందాలను చూసి అవాక్కయ్యాడు. ఆమె గనుక అపరాధాన్ని ఒప్పుకొని క్షమాపణ అడిగితే మరణ శిక్ష ను రద్దు చేస్తానని హామీ ఇచ్చాడు. ఆమె నిరాకరించారు.

ఆమె ధైర్యాన్ని చూసి విస్తుపోయిన అధికారి "నీకేం కావాలి" అని ప్రశ్నించాడు. "నాకు బ్రిటిష్ పాలన అంతం అవడం కావాలన్నది" (I want to see the end of British Rule) ఆ ఘాటు సమాధానానికి జనరల్ హేవలాక్ ఆమెను కాల్చివేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. బ్రిటిష్ వారి తుపాకులు ఒక్కసారిగా ఘర్జించాయి, ఆమె సుకుమార శరీరం నుండి బుల్లెట్లు దూసుకుపోగా "నానాసాహెబ్ జిందాబాద్" అంటూ నేలకొరిగింది. బ్రిటిష్ చరిత్రకారులు ఆమె తన ప్రేమను బజారులో అమ్ముకుందని రాశారు. కానీ వాస్తవం 'ఆమె ప్రేమను స్వాతంత్ర్య సమరాంగణంలో దేశభక్తికి కానుకగా అర్పించింది'.

ఎన్నో రాజవంశాలు ఈ మట్టిలో పుట్టి, ఈ మట్టిలో పెరిగి, ఈ మట్టిలో కలిసిపోయాయి. ఖైదీగా రంగూన్ జైలులో గడిపిన చివరి ఢిల్లీ చక్రవర్తి తన భావాన్ని తన కవిత లో ఇలా చెప్పాడు.

"జాఫర్ నీవు ఎంతటి దురదృష్టవంతుడవిరా
నీవు ఎంతగానో ప్రేమించిన మాతృభూమిలో
నీ సమాధి కోసం రెండు గజాల నేలయినా మిగలలేదు". ★




**కాశింశెట్టి సత్యనారాయణ**
9704935660
విశ్రాంత చరిత్రోపన్యాసకులు


**Source:**


1. 1857 స్వరాజ్య సంగ్రామం – సావర్కర్ నవయుగ భారతి, హైదరాబాద్ P 88
2. Nana Saheb Peshwa and the War of Indipendance by Ananda Swaroop Mishra
3. భారత స్వాతంత్రోద్యమం – ముస్లిం మహిళలు by సయ్యద్ నసీర్ అహమ్మద్ P 53–59
4. Nayak Chand Dairy dated 1857 June 16
5. Encyclopedia of Muslim Biography Vol - I
6. భారత స్వాతంత్రోద్యమం – ముస్లిం ప్రజా పోరాటాలు by సయ్యద్ నసీర్ అహమ్మద్ P 14–15
7. The Story of Kanpoor by Manbray Thomas




# కాలం వెంట న

పత్రికా రచన అంటే చరిత్ర రచనకు మొదటి రాతప్రతి అంటారు. ఇవాల్టి రాజకీయ, సామాజిక పరిణామాలే రేపటి చరిత్ర. అంటే రేపటి చరిత్ర కారుడికి కావలసిన చారిత్రక ఆధారాలనూ, చరిత్ర రచనకు దిశనూ కూడా ఇవాల్టి పత్రికా రచయిత సిద్ధం చేసి పెడతాడు. ఒక పత్రిక బాధ్యతాయుతంగా రాసిన సంపాదకీయమంటే సమకాలీన ఘటనల మీద సమ్యక్ దృష్టితో చేసే వ్యాఖ్యానం. ఆ కాల ఖండపు ఆత్మ కోసం అన్వేషణ. పత్రిక సంపాదకీయ వ్యాఖ్యలో ఉండవలసినవే నాటి పరిణామాలలోని తాత్త్వికత, భవిష్యత్తు మీద అది ముద్రించనున్న జాడ. 'విద్యార్థి ఉద్యమానికి ఊపిరిలూదిన అక్షరం' సంపాదకీయ సంకలనాలు రెండూ కూడా ఆ క్రమంలో నిలిచేవే. ఏబీవీపీ దిక్సూచి 'సాందీపని' పత్రిక కోసం 1982-2013 మధ్య తుమ్మలపల్లి హరిహరశర్మ రాసిన సంపాదకీయాలివి. ఆ నాలుగు దశాబ్దాలూ భారతీయ సమాజాన్ని సంక్షోభాలతో, సంఘర్షణలతో ముంచెత్తినవే. ఎగసిపడిన ఉద్యమాలకీ, పతనమైన విలువలకీ కూడా అవి అద్దం పడతాయి. అలాంటి కాలాన్ని సంపాదకీయాల రూపంలో జాతీయతా దృష్టికోణం నుంచి అక్షరబద్ధం చేశారు హరిహరశర్మ. దారితప్పిన వర్గపోరాటాలు మేధో కాలుష్యంగా మారి విద్యాలయాలను ముంచెత్తిన కాలానికీ, అది లేవదీసిన పిడివాదాలకీ, విసిరిన శుష్క నినాదాలకీ దేశీయమైన చింతనతో శర్మ ఇచ్చిన సమాధానాలే ఈ సంపాదకీయాలు. ఆ అవసరాన్ని ఆయన గుర్తించిన తీరు గొప్పది. ఎందుకంటే ఆ పరిణామాలన్నీ మొట్టమొదట ప్రభావితం చేసేది విద్యార్థిలోకాన్ని, విద్యారంగాన్ని. విద్యారంగంలో మట్టి వాసన లేకుండా చేయాలన్న యోజన బలపడుతున్న కాలం. విద్యల తల్లి రూపాన్నీ, వందేమాతర గీతాన్నీ విద్యాలయాల నుంచి బహిష్కరించాలన్న దుందుడుకుతనం ప్రబలిపోయిన సమయమూ అదే. అందుకే ఈ పరిణామాలను సరైన రీతిలో అంచనా వేయడం, వాటిని విశ్లేషించి రేపటిపౌరులను సరైన పంథాలో నడిపించడం సమాజం పట్ల బాధ్యతనెరిగిన వారే చేస్తారు. శర్మ అదే చేశారు.

విద్యారంగంలో సంస్కరణలు, విద్యారంగ నిర్వహణలో లోపాలు, విద్యారంగం యువత బాధ్యత, విద్యార్థులు-సామాజిక స్పృహ, సామాజిక సమస్యలు అనే ఐదు విభాగాలుగా ఉన్న మొదటి సంకలనంలో 142 సంపాదకీయాలు ఉన్నాయి. విద్య, విద్యార్థులకు చెందని కొన్ని సంపాదకీయాలు లేకపోలేదు. అయినా అవి విద్యార్థులు తెలుసుకోవలసిన అంశాల మీద రాసినవి.

విద్యార్థి జీవితంలో ఆదర్శమే చోదకశక్తిగా ఉంటుంది. ఇప్పుడు అది లోపిస్తున్నదని శర్మ అభిప్రాయపడడం ఆశ్చర్యం కాదు. విద్యాలయాల పరిస్థితి ఏమిటి? వాటి నిర్వహణ ఎటు పోతున్నది? ఎన్‌టీఆర్ ముఖ్యమంత్రి అయిన కాలంలో ఆ ప్రశ్నలు బలంగా వినిపించాయి. అసలు విశ్వవిద్యాలయం అంటే ఏమిటో, అవి ఎందుకో ఆ ప్రభుత్వానికి తెలుసా అని కూడా శర్మ నిలదీశారు. తెలుగు విశ్వవిద్యాలయం, వేద విశ్వవిద్యాలయం ఇవన్నీ నిర్దేశిత లక్ష్యంతో లేవన్నదే ఆయన ఆరోపణ. అది నిజమని ఇప్పుడు తేటతెల్లమైంది. 'చరిత్రకు తప్పుడు వ్యాఖ్యానాలు' పేరుతో (డిసెంబర్ 2001) రాసిన సంపాదకీయం ప్రస్తావించదగినది. వామపక్ష భావజాలంతో చరిత్రను రాసేవారు జాతికి చేసే ద్రోహం ఎలా ఉంటుందో ఇందులో పరిచయం చేశారు. వీరు తయారు చేసి విద్యార్థి లోకం మీద




**విద్యార్థి ఉద్యమానికి ఊపిరిలూదిన**
**అక్షరం**
**సాందీపని సంపాదకీయాలు సంకలనం**
**(1982-2013), రెండు భాగాలు**

**సంకలనం:** కూరపాటి విజయ్‌కుమార్,
**ప్రతులకు: సాహిత్యనికేతన్**, బర్కత్‌పురా, హైదరాబాద్. ఫోన్ : 040-27563236. **సాహిత్య నికేతన్,** విజయవాడ. ఫోన్: 0866-6667421
**పేజీలు:** 248+242,
**వెల:** ఒక్కొక్కటి రూ.200/-

రుద్దిన పాఠ్యపుస్తకాలలోని కొన్ని అంశాలను తొలగించాలని సాక్షాత్తు ఎన్‌సీఈఆర్‌టీ ఆదేశించిన సందర్భంలో రాసిన సంపాదకీయమిది. చరిత్రలో జైన తీర్థంకరులు,ఆది శంకరుల ఉనికిని ప్రశ్నార్థకం చేసే దుస్సాహసం చేశారు, ఢిల్లీ కేంద్రంగా పనిచేసే కొందరు చరిత్రకారులు. ఇలాంటి అవాచ్యాలను ఎన్‌సీఈఆర్‌టీ తొలగించమనడం ఎంత అవసరమో శర్మ విశ్లేషించారు. చిత్రంగా ఇప్పుడు ఇలాంటి లోపాలను సరిదిద్ది, వామపక్ష పైత్యాన్ని తొలగించాలని కోరితేనే అది విద్య కాషాయీకరణ అన్న విమర్శగా మారుతున్నది. నూతన విద్యావిధానం, ప్రహసనప్రాయమైన గౌరవ డాక్టరేట్లు, మైనారిటీ విద్యా సంస్థల మీద కోర్టు తీర్పు, కాపిటేషన్ ఫీజు, సామాజిక శాస్త్రాలలో పరిశోధన వంటి అంశాల మీద శర్మ మొదటి భాగంలోని తొలి అధ్యాయంలో లోతుగా విశ్లేషించారు.

విద్యా సంవత్సరాన్ని కాపాడవలసిన అవసరం, డొనేషన్ల బెడద, ప్రశ్న పత్రాల లీకేజీ, మధ్యాహ్న భోజన పథకం వంటి అంశాలను రెండో అధ్యాయంలోను, క్విట్ ఇండియా స్ఫూర్తి, ఎన్నికలలో మన కర్తవ్యం, ర్యాగింగ్ సమస్య వంటి అంశాలను మూడో అధ్యాయంలోను చర్చించారు. నాల్గవ అధ్యాయం 'విద్యార్థులు-సామాజిక స్పృహలో', ఈ నాలుగు దశాబ్దాల కాలాన్నీ గందరగోళ పరిచిన కీలక అంశాలను చర్చించారు. చరిత్రనూ, చరిత్ర పురుషులనూ, హిందూ పునరుజ్జీవన నిర్మాతలను పరిహాసం చేయడం కూడా నాడు ఎక్కువ. వివేకానందుని గురించి ఒక అజ్ఞాని వ్యాసం రాస్తే ఎలా ఉంటుందో, ఆ తప్పు నుంచి బయటపడడానికి ఒక పత్రిక ఎంత తన్నుకులాడిందో చెప్పే సంపాదకీయం, 'పత్రికా నిర్వహణలో ఆత్మవంచన'. కుహనా సెక్యులరిజం, మిగిలి ఉన్న మెకాలే వారసత్వం గురించి సంపాదకీయాలు ఉన్నాయి. 'కేంద్ర సర్కారుకు మరో చెంపదెబ్బ' సంపాదకీయం ఆర్‌ఎస్‌ఎస్ మీద ఉదారవాదులకు, కాంగ్రెస్ వాదులకు పగ ఎందుకో చెబుతుంది. బాబ్రీ మసీదు పతనం తరువాత పీవీ నరసింహారావు ఆర్‌ఎస్‌ఎస్‌పై విధించిన నిషేధం చెల్లదంటూ స్పెషల్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు మీద వెలువరించిన సంపాదకీయమిది. అది ఆర్‌ఎస్‌ఎస్ మీద విధించిన మూడో నిషేధం. అంటే ఆర్‌ఎస్‌ఎస్ జోలికి వెళ్లినందుకు కేంద్రం చెంప మీద పడిన మూడో దెబ్బ. స్వదేశీ ఉద్యమం, ఏకాత్మతా యాత్ర, స్వతంత్ర భారత స్వర్ణోత్సవం, అయోధ్య వివాదం, తిరుమల రక్షణ, ఉమ్మడి పౌరస్మృతి వంటి అంశాల మీద సంపాదకీయ వ్యాఖ్యలు ఉన్నాయి.

రెండో సంకలనంలో కూడా 1982-2013 మధ్య జాతీయ పరిణామాలను చర్చించిన సంపాదకీయాలే ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, సామాజిక అంశాలు, కొందరు

కల్హణ

# డిచిన కలం

ప్రముఖులను స్మరిస్తూ రాసిన 135 సంపాదకీయాలు ఇందులో ఉన్నాయి. మన చుట్టూ ఉన్న సమాజం ఎలా ఉంది? నీ దేశంలో ఏం జరుగుతున్నది? నీ దేశాన్ని ప్రభావితం చేస్తున్న అంతర్జాతీయ పరిణామాలు ఏమిటి? ఇవి విద్యార్థులు తెలుసుకోవలసినవే. అలాంటి పరిజ్ఞానం విద్యార్థులకు అందించడమే ధ్యేయంగా ఈ సంపాదకీయాలు సాగాయి.

'దేశానికొచ్చిన రాజకీయ స్వాతంత్ర్యం దేశ ప్రజలకు జీవన స్వాతంత్ర్యంగా రూపొందడం లేదు' అన్నారు శర్మ, ఈ సంకలనంలో మొదటిగా కనిపించే సంపాదకీయంలో. శీర్షిక– 'ఎవరికి వచ్చింది స్వాతంత్ర్యం?' ఇది ఎన్నో ప్రశ్నలకు తావిచ్చే వ్యాఖ్య. స్వాతంత్ర్య పోరాటాన్నీ, దాని స్ఫూర్తినీ, సమర యోధుల త్యాగాలనీ దగా చేస్తూ సాగిన స్వతంత్ర భారత తొలినాటి ప్రయాణం మీద ఒక సమీక్షకు అవకాశం ఇస్తుందీ సంపాదకీయం. 39వ స్వాతంత్ర్య దిన వేడుకల గురించి కూడా ఒక సంపాదకీయం ఉంది. నిజమే, వేయేళ్ల బానిసత్వం తరువాత సాధించుకున్న స్వాతంత్ర్యానికి జాతి ఎంత విలువ ఇస్తున్నదో, స్వతంత్ర భారత పురోగతే అద్దం పడుతుంది. సావర్కర్ చిత్రపటావిష్కరణ పేరుతో రాసిన సంపాదకీయం కూడా అలాంటిదే. జాతీయ భావాల పట్ల వామపక్షాల ధోరణిని తూర్పార పట్టే రచన ఇది. జిన్నా సెక్యులరిస్టా అన్న సంపాదకీయం ఆనాటి ఇంకొన్ని వాస్తవాల వైపు విద్యార్థుల చూపును మరల్చగలుగుతుంది. ఎన్‌టిఆర్ బర్తరఫ్, ఇందిర మరణం, బోఫోర్స్ వివాదం, వైఎస్ మరణం, కసబ్ ఉదంతం, రాష్ట్రపతి ఎన్నికలు, బాలా సాహెబ్ ఠాక్రే, మ్యాచ్ ఫిక్సింగ్‌లు, గోధ్రా వివాదం–తదనంతర పరిణామాలు ఇలా ఆ నాలుగు దశాబ్దాలలోని కీలక ఘట్టాల మీద సంపాదకీయాలు ఉన్నాయి. అంతర్జా తీయ అంశాలలో 'సమైక్య జర్మనీ– భారతీయులకు ఒక పాఠం' చరిత్రలో జరిగిన లోపాలను సవరించుకునే క్రమాన్ని తెలియచెప్పింది. 'సాంస్కృతిక సమైక్యత రాజకీయ సిద్ధాంతాల పరిధిని మించినద'ని శర్మ స్పష్టం చేయడం వాస్తవికంగా ఉంది. జర్మనీ విభజన లాగే, 1947 నాటి భారత్ విభజన కూడా అసహజమైనదని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి పునర్ నిర్మాణం వెంటనే జరిగిపోతుందని ఆయన జోస్యం చెప్పలేదు. కానీ ఇందుకు మొదటి మెట్టుగా భారత్, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక కలసి ఒక ఆర్థికవేదికను ఏర్పాటు చేసుకోవచ్చునని సూచించారు.

వర్తమానానికీ, గతానికీ మధ్య సాగే ఒక అనంత సంభాషణే చరిత్ర అంటే అన్నారు తత్త్వవేత్తలు. ఆ సూత్రం బాగా అర్థమైన వ్యాఖ్యాత హరిహరశర్మ. కశ్మీర్ అంశం, 370 అధికరణ రద్దు, ఉమ్మడి పౌరస్మృతి అవసరం, దేశ సమైక్యత, ఉగ్రవాదం, భారత్–పాక్ సమస్య వంటి అంశాల మీద శర్మ విశేషంగా సంపాదకీయాలు వెలువరించారు. ఇవన్నీ స్వతంత్ర భారతజాతి గుండెల మీద కుంపట్ల మాదిరిగా తయారయ్యాయి. గతంలో జరిగిన తప్పిదాలను సవరించుకునే ప్రయత్నం మీద ఆయనలో తీవ్ర తపన కనిపిస్తుంది. ఈ రెండు సంకలనాలలో ఒక భాగం విద్యకు సంబంధించిన విషయాలతో, రెండో భాగంలో సామాజిక రాజకీయ అంశాలతో రాసిన సంపాదకీయాలు ఇచ్చారు. అలా ప్రతి విద్యార్థికి విద్య పట్ల శ్రద్ధ, దేశం పట్ల స్పృహ, బాధ్యత సమపాళ్లలో ఉండాలన్న శర్మ ఆశయాన్ని చక్కగా ప్రతిబింబించారు. అయితే ఇందులో ఎల్‌కె అద్వాణి రథయాత్ర, కార్గిల్ ఘర్షణ మీద సంపాదకీయాలు కనిపించలేదు. అవి ఆయన రాయకుండా ఉంటారా అన్న ప్రశ్న ఉండిపోతుంది. ఏమైనా, విద్యార్థులతో పాటు దేశ సమస్యల లోతుపాతులు తెలుసుకోవాలనుకున్న ప్రతివారు ఈ సంకలనాలను చదవవచ్చు. ★

తెలుగు రాయడం వేరు. తెలుగువారి నుడి–నానుడితో తెలుగు రాయడం వేరు. నుడి–నానుడితో రాసిన తెలుగు జీవంతో ఉంటుంది. మనసునంటుంది. నుడి–నానుడి, సామెతలు రాతకు తెలుగుదనాన్ని అద్దుతాయి. అనువాదాలని మరిపించే ఇవాళ్టి తెలుగు రాతను ఆ బాధ నుంచి తప్పించాలంటే నుడి నానుడి అవసరం. అందుకే వీటన్నిటినీ మనం కాపాడుకోవలసిందే. ఆ ప్రయత్నం గతం మీద ప్రేమతో కాదు. వాటికి గొప్ప ప్రయోజనం ఉంది. సామెత, నుడికారం వ్యక్తీకరించదలిచిన భావాన్ని స్ఫుటంగా ఆవిష్కరిస్తాయి. మాటనీ, రాతనీ కూడా రసాత్మకం చేస్తాయి. అలాంటి నుడికారాలు కొన్ని.

'తిట్టే నోరు తిరిగే కాలు' అన్నారు. దీని భావం– ఆ రెండూ కూడా ఎప్పుడూ ఊరుకోవు. అలాంటి నోటికి తిట్టడమే పని. అలాంటి కాలుకి తిరగడమే పని. ఆమె మెడలో ఏమీ లేవు అనడానికీ, నుడికారం ఉపయోగిస్తూ 'బోసిమెడ' అనడానికి ఎంతో తేడా ఉంది కదా! తన 'తల్లి పుట్టిల్లు మేనమామకి తెలియదా' అంటారు. మనకంటే ముందు కాలం నాటి విషయాలు, మన కంటే ముందుకాలం వాళ్లకి తెలియకుండా ఎలా ఉంటాయి? కొన్ని నుడికారాలలో కవిత్వం కూడా వెల్లివిరుస్తూ ఉంటుంది. ఇది చూడండి, 'ఊరంతా వెన్నెల, మనసంతా చీకటి'. దీని గురించి వివరించే పనే లేదు. ఇంకా– 'వెనుక నుయ్యి, ముందు గొయ్యి',

## నుడి–నానుడి

'రానివాళ్లను పిలువ వేడుక', 'చాప చిరిగినా చదరంత', 'కూటికి పేదగాని, గుణానికి కాదు', పురిట్లోనే సంధి కొట్టింది, వెలక్కాయ పురుడు విఘ్నేశ్వర చవితితోనే పోతుంది', 'చీర సింగారించుకునే సరికి మాటు మణిగింది', 'మూడు పువ్వులు ఆరు కాయలు', 'నడమంత్రపు సిరి నరం మీద పుండు', 'కొత్తొక వింత, పాతొక రోత', 'ఇల్లు ఇల్లాలికి గుడి, బడి పిల్లాడికి గుడి', 'అన్నం పెట్టినవాడికి సున్నం పెట్టాడు', 'పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చింది', కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి','వానకు తడిసి, ఎండకు ఎండి', 'కూడా రావద్దంటే, ఎత్తుకోమని ఏడ్చాడట', మొగుణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కింది' ... ఇలాంటివి ఎన్నో!

ఇలా కొన్ని పదాలతో కాకుండా, కేవలం ఒకటి రెండు పదాలతో కూడా గొప్ప భావాన్ని వ్యక్తం చేసే నుడికారాలు కూడా ఉన్నాయి. 'పడిగాపులు పడు' అంటే నిరీక్షణలోని హింసను చక్కగా ఆవిష్కరిస్తుంది. 'కొంగు బంగారం', 'దారీ తెన్నూ', 'తీరుబడి', 'రాలుగాయి', 'మిడిమేలపుదొర', 'పాకుడురాళ్లు', 'ముక్కు సూటిగా', 'ఆట విడుపు', 'గంగలో కలిసింది', 'బలిపీఠం', 'కొడిగట్టిన దీపం' ఇలాంటివి వందలాదిగా కనిపిస్తాయి.

ఒక మనిషి మంచి లక్షణం లేదా చెడు లక్షణం, లేదా ఒక పరిస్థితిని అక్షరం అక్షరం వర్ణించే పనిలేకుండా ఒక్క పదంతో ఆ భావాన్ని భర్తీ చేయగల పదాలే ఇవన్నీ. ఎంతో మంచి ప్రయత్నం వ్యర్థమైపోతే అదంతా చెప్పక్కరలేకుండా గంగలో కలసింది అన్న ఒక పదబంధంతో ఆ పరిస్థితిని ఆవిష్కరించే సౌలభ్యం ఉంది. దారీతెన్నూ లేకపోవడం అంటే దిక్కు తోచని పరిస్థితి ఎదురైనప్పుడు అనుకునే మాటే కదా! ఇవేవీ కూడా ఒక వర్గాన్నో, ఒక వయసు వారినో, స్త్రీలనో, పురుషులనో వెక్కిరించడానికి అనేవి కావు. అలా అని సామెతలు, నుడులు ఏ ఒక్క వర్గాన్ని విడిచిపెట్టలేదు కూడా. అందరినీ వెక్కిరిస్తాయవి. ప్రపంచానికి నీతులు చెబుతాయి. మంచిని ఆహ్వానిస్తాయి.

– బుద్ధవరపు వేంకటరత్నం, జాగృతి వ్యవస్థాపక సంపాదకులు

ఎదురుగా కనిపిస్తోంది గప్పీదొర బంగ్లా. కొండవాలులో కట్టారు. నేల మీద నుంచి కొండపైకి పెంచుకుంటూ పోయినట్టుంది. చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళుతుంటే ఎడం పక్కగా బాట పక్కనే ఉంది.

కాలిబాట దగ్గర నుంచి మెట్ల దాకా ఉన్న దారికి అటు ఇటు ఏటవాలుగా ఇటుకలు పాతారు. నాలుగు మెట్లు ఎక్కితే మొదట అటు ఇటు రెండు చిన్న చిన్న గదులు. మళ్లీ వాటి మధ్యలో పైకి మెట్లు. పెద్ద అధికారుల వెంట వచ్చే బంట్రోతులు – మన్య ప్రజల పరిభాషలో కోలగాళ్లు, ఈ గదులలో ఉంటారు. ఇంకో నాలుగు మెట్లు ఎక్కితే మళ్లీ రెండు గదులు, అటు ఇటు.. ఇవి కొంచెం పెద్దవి. ఇంకో రెండు మెట్లు ఎక్కితే నడవాలా ఉంది, అడ్డంగా. నాలుగు మద్ది కర్ర స్తంభాలు వేసి రెండడుగుల పందిరి వేశారు.

దాని మీద వెదురు చాపలు ఉన్నాయి. ఆ నడవా మధ్యలోనే ఉంది ఆ హాలులోకి ప్రవేశించే గుమ్మం. యమకూపమే అయినట్టు భయంగా భయంగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ హాలు దాకా వచ్చాడతడు. బగత కులంలో తన ఉన్నత స్థాయిని చెబుతున్నట్టు కాసెకోక గోచి పోసి కట్టుకున్నాడు పంచె. తలకి చిన్న పాగా. భుజాల నిండుగా కప్పుకున్నాడు పై గుడ్డ. చేతిలో వెదురు కర్ర. మెడలో వెండి కంటె. ముక్కు, చెవులకి వెండి పోగులు. పేరు కంకిపాటి బాలయ్య. ఎండు పదాలు అంటారంతా. పెద్దవలస ముఠాదారు. నలభయ్ ఏళ్లుంటాయి. హాల్లోనే ఉన్నాయి రెండు చెక్క టేబుళ్లు, వాటి ఎదురుగా నాలుగైదు కుర్చీలు. అయినా పద్దు పుస్తకాలు ముందేసుకుని దీక్షగా చూస్తున్నాడు పిళ్లే, నాపరాళ్ల నేల మీద. కొంచెం లోపలికి తొంగి చూశాడు ఎండు పడాలు. నులక మంచం మీద చొక్కా లేకుండా ప్యాంటుతోనే పడుకుని ఉన్నాడు బాస్టియన్. ఒంగుని పాదాలు ఒత్తుతున్నాడు కిష్టయ్య. తను దీక్షగా పనిచేస్తున్న సంగతి ముఖం గోడవైపు పెట్టుకుని పడుకుని ఉన్న బాస్టియన్ కు తెలియడానికన్నట్టు పైకి వినపడేటట్టు చదువుతున్నాడు పిళ్లే. "బిత్తార గంగన్న, కాకర మల్లయ్య, సూలా ఎర్రేసు, రావుల పెద్దపోతి, బితార ఎరుకలు, బిత్తార మరిడయ్య– అందరిదీ మర్రి పాలెము. పిట్టల ఎర్రేసు వీనిది బొంకులపాలెము. అంపూరు సన్యాసి.. వీడిదీ ఆ ఊరే. ఉనుము రామన్న దొర, ఊరు బౌడ, బూతా ఎర్రేసు, ఊరు మర్రి పాలెము, పోలోజు లక్ష్మడు, వీడిదీ ఆ ఊరే, వరికూటి బొడ్డు, వీడిది కూడా బౌడే కదా. ఉగ్గిరంగి రామన్న, ఊరు తాజంగి, లువ్వాబు పండుదొర, వీడిదీ తాజంగే. ఒనుము రామన్న దొర, ఈ బౌడ వానిని వాళ్ల దగ్గరనే ఉంచాలి... ఒక్కొక్కళ్లు నాలుగేసి రోజులు... ఇవ్వవలసిన బియ్యం... కూలీ... రూపాయిన్నర..." అపైకి చదువుతూనే ఊటకలంతో ఏవో గుర్తులు పెడుతున్నాడు. వాళ్లంతా రోడ్డు పనిలో ఉన్నారు. "దండాలు బాబూ!" గుమ్మం బయటి నుంచే అన్నాడు ఎండుపడాలు, ఒక నిమిషం తరువాత. తలెత్తి చూశాడు పిళై. తరవాత కిష్టయ్య కొంచెం వంగి గుమ్మం బయటకి చూశాడు. బాస్టియలో చిన్న కదలిక.

కానీ లేవలేదు. ఏమిటన్నట్టు చూశాడు పిళ్లే. "బెస్టీను దొరవారికి ఓ పాలి కనిపించి పోదామని...!" నీళ్లు నమిలాడు ఎండుపడాలు. నెమ్మదిగా లేచి వచ్చాడు పి. "ఎండు పదాలు! ఇదిదా ఏం పని? పైగా ముఠాదారువి. " దర్పంగా దబాయించడం మొదలెట్టాడు పిళ్లే. తను మన్యంలోనే ఎంతో విలువైన పెద్దవలస ముఠాదారు. కొన్ని గ్రామాలు సమూహమే మురా.

దానికి తాను అధిపతి. అలాంటిది తనని






# లంబసింగి రోడ్డు

డా॥ గోపరాజు నారాయణరావు

ఓవర్సీయర్ అలా పిలవడం లోపల బాధగా ఉంది. "నీ మూలంగా బాస్టియన్ దొరవారు మాట పడినారు." అన్నాడు పిళ్లే. "నా తప్పేముంది బాబూ!" అన్నాడు ఎండుపడాలు. "నీవు కాట్రగడ్డ– పెద్దవలస రోడ్డు రోడ్డు పని తీసుకున్నావు. 60 గొలుసుల దూరం. అంటే ఒన్ను

మైలు. వంద రూపాయలు అడ్వాన్సుగా తీసుకుంటివి. కదా?!" అన్నాడు పిల్లె. "అంతే!" అన్నాడు ఎండుపడాలు.



"ఎండుపడాలు! నీవు ఆ వందరూపాయల్లో యాభై రూపాయలు జేబులో వేసుకుంటివి. అంటే సర్కారు వారి సొమ్ము నిండా మేస్తివి! రోడ్డు పని అయిపోయిందని చూపించి మిగతా ధనం కోసం వెంట పడుతున్నావ్. అసలు ఆ వందరూపాయల పని కూడా లేదక్కడ! అంటే నీకు అడ్వాన్సుగా ఇచ్చిన సొమ్ము కూడా దండగే " అన్నాడు పిళ్లే. "ఏంటిసామి అంటన్నారు? నేను సర్కారు సొమ్ము తిన్నానా? పొరపాటున కూడా జరగదు" ధీమాగా, పౌరుషంతో అన్నాడు పడాలు. "నువ్వు ఇలాగే అంటావు. రోడ్డు నాసిగా ఉందని మొన్న నర్సీపట్నం నుంచి వచ్చిన ఇంజనీరు సారు చెప్పి పూడ్సినాడు. నీ వల్లన బాస్టియన్ దొరవారికి నిండా చెడ్డ పేరు వచ్చింది. రాదా మరి!" అన్నాడు పిళ్లే, బాస్టియన్‌కి వినిపించే టట్టు, తీవ్రంగా. నాలుగు రోజుల క్రితమే వేసుకున్న పథకం మాట పొల్లుపోకుండా చకచకా సాగుతోంది. "బాబూ! నాకు ఆ రోడ్డు పనిలో ఐదు రూపాయలు కూడా మిగల్లేదు! సత్తెం చెబుతున్నా!" నిజాయితీగా, నిబ్బరంగా చెప్పాడు ఎండుపడాలు. "మరి, ఇంజనీరు ఎందుకంత చీదరించుకున్నాడ్రా ? తల కొట్టేసినట్ట యింది నాకు." హఠాత్తుగా ప్రత్యక్షమై బిగ్గరగా అన్నాడు బాస్టియన్. "దండాలు దొరా! సత్తె పెమానం. నాకు ఐదు రూపాయలు కూడా మిగల్లేదు. ఇంకా డబ్బులియ్యాల్సినోళ్లున్నారు. అయినా పని బాగా లేదని ఎలా అంటారు దొరా! ఏంటి లోపం?" తెగించినట్టు అన్నాడు పడాలు. "రెండు దోసిళ్ల కంకర కూడా వాడలేదన్నాడు ఇంజనీరు. ఇదేకదరా అసలు సత్యం?" ఇంకా పెద్ద గొంతుతో అన్నాడు బాస్టియన్. తన మీద నింద వేయడం, అంత అగౌరవంగా సంబోధించడం చూస్తుంటే ఎండు పదాలు గుండె మండిపోతోంది. " చారెడు కంకర కూడా మిగలకుండా రోడ్డేయించాను దొరా! అది నా ఊరి నుంచి వేసుకున్న రోడ్డు. నా ఇంటి పనిలా నేనే దగ్గరుండి చేయించాను." అన్నాడు ఎండుపడాలు. "అదే కదా నేనూ అంటన్నాను. ఘనత వహించిన ప్రభుత్వం వారి సొమ్ము నీ ఇంటికే వాడుకున్నావు. కంకర, ఇసక అమ్ముకున్నావు. నా దగ్గరా కనికట్టు. దొంగ నాకొడకా! మళ్లీ మిగిలిన రూపాయలు ఇమ్మంటూ పదిసార్లు నా చుట్టూ తిరగడం!" అన్నాడు బాస్టియన్. "దొరా! ఇది మర్యాద కాదు. మూడు మాసాల నుంచి తప్పించుకుంటన్నారు. ఇప్పుడు ఎవరో రోడ్డు బాగా లేదని చెప్పారంటన్నారు. నన్ను ఇంకా ఇలాగే తిప్పితే ఇంక కలెటు బాబుకి ఫిర్యాదు చేయక తప్పదు." అన్నాడు ఎండు పడాలు ఉక్రో షంతో. "నీ తల్లి.... నాకే మర్యాదలు నేర్పేటంతో డివయ్యావురా!" అంటూ ఎండు పదాలు గూబ మీద సాచి కొట్టాడు బాస్టియన్. "ఏంట్రా! దొర మీదకే ఎల్లన్నావ్! ఏంట్రా?" పడాలే బాస్టియన్ మీద తిరగబడినట్టు హఠాత్తుగా మధ్యలోకి చొరబడి అరిచాడు కిష్టయ్య. అదే సమయంలో ఒక్క ఉదుటన ఎండు పదాలుని మద్ది స్తంభం వరకు తోసుకుంటూ వెళ్లి హఠాత్తుగా రెండు చేతులు వెనక్కి విరిచి పట్టుకున్నాడు.

పిళ్లే వచ్చి పడాలు పై గుడ్డతోనే చేతులు కట్టేశాడు. కుపితుడైపోయాడు ఎండు పడాలు. ఇంత పని చేస్తారని అతడు ఊహించలేదు. నిస్సహాయతతో కళ్లంట నీళ్లు ఉబికాయి. తల పాగా మెడ మీద జారిపోయింది. "కొండోడివి, కొండోడిలా ఉండాలి. అడివి నా కొడకా! నరికేస్తాను నా కొడకా! నీయమ్మ... ఒక్క పైసా ఇవ్వను. ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో!

దొరతనాన్ని నిలదీయడానికొచ్చావా? ఎన్ని గుండెలా?" అంటూ మళ్లీ ముఖం మీద బలంగా గుద్దాడు బాస్టియన్. "ఒరేయ్ ఎండు పదాలు! నిన్ను ఈ క్షణంలో బొక్కలో ఏయించీగల్ను. లాగరాయి పితూరీలో రాజద్రోహులకి బియ్యం ఎలా చేరిందో నాకు తెలియదనుకుంటన్నావా? జెర్రాల దారి దోపిడీలో పోయిన బియ్యం అదేనని నాకు ఎరిక లేదని నీపిచ్చి నమ్మకం. కదరా! దీని మీద ఆరా తీయిస్తాను. నేను ఊరుకోను. నువ్వూ, ఆ బట్టి పనుకుల గంతన్నగాడు జెర్రాలలో ఏం చేశారో కూడా తెలుసురా నాకు. నా మీదకొచ్చి బెదిరిస్తావా? ద్వీపాంతరం పోతావ్ ! అండమాను జైలు తెలుసా?

అక్కడికి పంపించేస్తాను.” పిచ్చి కోపంతో పదాలు పీక మీద చేయి వేసి గట్టిగా వెనక్కి నొక్కాడు, కట్టేసి ఉన్న ఆ స్తంభానికేసి. ఉక్కిరి బిక్కిరయ్యాడు పదాలు. తేరుకోవడానికి రెండు నిమిషాలు పట్టింది ఎండు పదాలుకి. అదే సమయంలో అతనికి జ్ఞానోదయం కూడా అయింది. ఇదంతా ముందే వేసుకున్న పథకం. కాంట్రాక్టు సొమ్ము మొత్తం కాజేయాలనుకున్నారు. అంతే. ఆ రోడ్డు పని పరీక్షించడానికి ఏ ఒక్కరూ రాలేదు. ఆ ముఠాలో తనకి తెలియకుండా ఆ పని జరగదు కూడా. ఐదారు నిమిషాలు గడిచాయి మౌనంగా. సర్వశక్తులు ఉడిగిపోయినట్టు, పూర్తిగా ఓటమిని అంగీకరిస్తున్నట్టు, “మన్నించు దొరా! ఇక మీ కాడికి రాను. నన్ను వదిలేయండి! అదే చాలు. మీకు దణ్ణవెడతాను” అన్నాడు ఎండుపదాలు. “ఒళ్లు దగ్గర పెట్టుకుని బతకండి! ఒకటి గుర్తెట్టు కోండ్రా కొండ నాకొడకల్లారా! మమ్మల్ని ఎదిరించి బతకడం

మీ వల్ల కాదు. వదిలిపెట్రా ఈణ్ణి ! ” అరిచాడు బాస్టియన్, కిష్టయ్య కేసి చూసి కట్టు విప్పమన్నట్టు సైగ చేస్తూ.

* * *

“డిప్యూటీ తహసీల్దారు గారు! ఒక్క నిమిషం.” ఉదయం ఎనిమిది గంటల ప్రాంతం. గెస్ట్ హౌస్‌లో తన గది నుంచి బయటికొచ్చి మెట్లు దిగబోతుంటే వినిపించింది. అది డాక్టర్ మూర్తి గొంతు. అప్పటికే డాక్టర్ మూర్తి కూడా బయటకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. “మీరూ వస్తున్నారా? ఎక్కడ దింపించ మంటారు?” అన్నాడు బాస్టియన్. “మీరు రోడ్డు పని చేయిస్తున్న చోట, చిట్రాళ్ల గొప్పు దగ్గర దింపిస్తారా, ఇవాళ!” అన్నారు డాక్టర్ మూర్తి, కాస్త చనువుగా. “అక్కడికి మీరెందుకు?” అడిగాడు బాస్టియన్, కంగారు కనపడనీయకుండా. “చెకప్. వేరే పనేం ఉంటుంది నాకు?” అన్నారు మూర్తి.

“డిప్యూటీ తహసీల్దారు గారు! ఒక్క నిమిషం.” ఉదయం ఎనిమిది గంటల ప్రాంతం. గెస్ట్ హౌస్‌లో తన గది నుంచి బయటికొచ్చి మెట్లు దిగబోతుంటే వినిపించింది. అది డాక్టర్ మూర్తి గొంతు. అప్పటికే డాక్టర్ మూర్తి కూడా బయటకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. “మీరూ వస్తున్నారా ? ఎక్కడ దింపించ మంటారు?” అన్నాడు బాస్టియన్. “మీరు రోడ్డు పని చేయిస్తున్న చోట, చిట్రాళ్ల గొప్పు దగ్గర దింపిస్తారా, ఇవాళ!” అన్నారు డాక్టర్ మూర్తి, కాస్త చనువుగా. “అక్కడికి మీరెందుకు?” అడిగాడు బాస్టియన్, కంగారు కనపడనీయకుండా. “చెకప్. వేరే పనేం ఉంటుంది నాకు?” అన్నారు మూర్తి.

“అక్కడ మెడికల్ చెకప్ ఏమిటి డాక్టర్ గారు! సాధ్యం కాదు. మీరు అటు రాకండి! కావాలంటే ఓ రోజు నేను సెలవు ఇచ్చి మీకు చెబుతాను సరేనా!” అన్నాడు నమ్మకంగా బాస్టియన్. “ఇప్పుడయితే కుదరదు అంటారు, అంతేనా!” అన్నాడు మూర్తి. – డాక్టర్ ని రోడ్డు పని దగ్గరకి రాకుండా చేయడమే ప్రథమ కర్తవ్యంగా ఉన్నవాడు బాస్టియన్. “కచ్చితంగా అంతే. రోడ్డు పని ఆగ డానికి వీల్లేదు డాక్టరు గారు. అందుకోసం వాళ్లని వదిలిపెట్టడం సాధ్యంకాదు. మీరు అర్థం చేసుకోవాలి. మీరు మా పనికి అడ్డురాకుండా ఉంటే మంచిది. రావద్దని కూడా చెబుతున్నాను.” అంటూనే వెళ్లిపోయాడు బాస్టియన్. కొంచెం బాధగా అనిపించింది డాక్టర్ మూర్తికి. అంత కటువైన సమాధానం ఆయన ఊహించలేదు.




* * *

“రాత్రి నువ్వు చెప్పిన ఆ కత నీ నోరు కాదు, నెగళ్లు చెప్పినట్టుందయ్యా! ఊహూ! అదీకాదు, నెగళ్ల నుంచి లేచిన మంటల నాలికలు పాడినట్టుం దయ్యా!'' మంచినీళ్లు తాగుతున్న ఉగ్గిరంగి రామన్నతో అన్నాడు, అప్పుడే అక్కడికి వచ్చిన ఆ నడి వయసు పురుషుడు. అతడు కూడా మంచినీళ్లకే వచ్చాడు. పేరు గారంగి లింగాలు. రాళ్లు మోస్తాడ తడు. ఈ రోడ్డు పనిలో అతడికి అదే అప్పగించారు. మట్టిలో ఇరుక్కుని ఉండే చిన్నా పెద్దా రాళ్లను పెళ్లగించే క్రోబార్, అంటే వంకర గునపం చేతిలోనే ఉంది. ఏ వస్తువు తీసుకున్నా, మళ్లీ జాగ్రత్తగా నాలుగుసార్లు చెప్పి తిరిగి అప్పగించాలి. లేకపోతే కూలిడబ్బుల్లో కోత తప్పదు. రాత్రి ఆ కథ విన్నప్పటి నుంచి మనసు ఉప్పొంగిపోతోంది లింగాలుకి.

“నువ్వూ ఇన్నావు కదా! మరేటనుకుంతన్నావు!” అన్నాడు గర్వంగా రామన్న, కొద్ది నీళ్లు తీసుకుని జులపాలకి రాసుకుంటూ. “నీ పేరు ఉగ్గిరంగి రామన్న అని గుర్తుంది! తమరిది ఏ ఊరేంటి” అడి గాడు లింగాలు, అటు ఇటు చూసి. మళ్లీ కిష్టయ్యో, పిల్లయ్యో చూస్తే గొడవ. “తాంజగి” నీళ్లు తాగి కుండ మీద ముంత పెడుతూ అన్నాడు రామన్న. “నిజమే సుమా! ఎప్పుడో కొండసంతలో నిన్ను సూసినట్టే ఉంది! మీకు బాగా దగ్గరే కదా సంత!” అన్నాడు లింగాలు, అదో ఆరాధనతో..

క్రితంసారి రోడ్డు పనికి వస్తే పని బాగోలేదని లింగాలుకి రూపాయి కత్తిరించాడు పిళె. రాళ్లు తీసుకెళ్లి వేరే చోట పడేసి రావడానికి నైపుణ్యం ఏం ఉంటుందో అర్థం కాలేదు అతడికి. ఈసారి జాగ్రత్తగా పనిచేస్తే ఆ రూపాయితో పాటు, ఈ దశలో చేసిన పనికి కూడా కూలీ చేతికొస్తుందని లింగాలు ఆశ. రామన్నకి నలభయ్ ఏళ్లుంటాయి. చెట్టు కొట్టే పనిలో ఉన్నాడు. “రోజూ ఓ కత చెప్పు బాబు!” అన్నాడు లింగాలు, అర్థిస్తున్నట్టు. “మీరంతా ఓపిగ్గా కూకుంటే చెప్పకుండా ఉంటానా! ఇదిగో, లింగాలు! అయన్నీ మన మన్నెపోళ్ల కతలు. మన తాతముత్తాతల వీరగాదలు. సత్తె ప్రేమానం. నిజంగా జరిగాయి.” ఉత్సాహంగా అంటూ కింద పెట్టిన గొడ్డలిని అందుకుని అక్కడ నుంచి వెళ్లాడు రామన్న. లింగాలు కూడా తిరిగొచ్చి రాళ్లు పెళ్లగిస్తున్నాడు.

దారుణమైన శ్రమతో ఒళ్లంతా పచ్చి పుండులా ఉంటుంది సాయంత్రానికి. బాస్టియన్ తిట్లు, దానితో వచ్చే ఒత్తిడితో మనసుకి వాతలు పెట్టినట్టు ఉంటుంది. వ్యక్తం చేయలేని బాధ. చెప్పుకోవడమూ

వాళ్లకి రాదు. పైగా అందరిదీ ఒకే రకం బాధ. ఒక సమూహం బాధ అది. ఎవరికి చెప్పుకుని ఏం లాభం? అందుకే కుమిలిపోతూ ముడుచుకుని ఉండి పోతున్నారు. కానీ రాత్రి పది పన్నెండు మంది కలిసి నెగళ్లు వెలిగిస్తుంటే అనుకోకుండా ఆ గాథ చెప్పాడు రామన్న. అది విన్నాక అందరిలోను ఏదో ఉత్సాహం. మనసులు తేలికపడ్డాయి.

రామన్నకి ఎన్నో పాట లొచ్చు. అవి ఎలా పుట్టాయో కూడా చెబుతాడతడు. మన్యం పండుగల గొప్పదనం చెబుతాడు. ఎన్నో కథలు కూడా చెబుతాడు. పసరు వైద్యం కూడా చేస్తాడు. ఇవన్నీ కొండవాళ్ల పూజారులు, అంటే శివసారుల లక్షణాలు. ఏదో రాయి బాగా లోతుకి ఉంది. గట్టిగా లాగుతున్నాడు లింగాలు.

రామన్న చెప్పినది నిజంగా జరిగిన కథంటే మరీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది అతడికి. రంప దేశంలో జరిగిందట.

నూట పాతికేళ్ల క్రితం గాథంట. కానీ నిన్న మొన్న జరిగినట్టే చెప్పాడు రామన్న.

లింగాలు వంకర గునపంతో పెళ్లగిస్తుంటే భూమి పొరలలో నుంచి బయటకొస్తున్న రాయిలాగే రాత్రి రామన్న చెప్పిన కథ అతడి మనసు పొరలని చీలుస్తున్నట్టే ప్రతిధ్వనిస్తోంది... కతంటే కతా మరి! ‘రంప దేశం... అంటే తెలుసా?’ అంటూ మొదలుపెట్టాడు



కత రాత్రి రామన్న. ‘రాముడి పాదం నుంచి పుట్టిందే రంపదేశం... అక్కడ జరిగిందిది... దట్టమైన మబ్బు కింద మసక మసకగా ఉంది మన్యం. నల్లమబ్బు కమ్మిన ఆకాశం కింద ఏదో జంతువును మింగిన కొండచిలవలా స్తబ్దుగా కూడా ఉంది. కొండలని తాకుతున్న నలుపు తెలుపు మబ్బులు దూదిపింజల్లా చెదిరిపోవడం కనిపిస్తోంది దూరానిక్కూడా. ఉదయం నుంచి ఉరుముతూనే ఉంది ఆకాశం. ఆగకుండా చినుకులు పడుతూనే ఉన్నాయి. అలాంటి వాతావరణంలోనే హఠాత్తుగా వినిపించింది తుడుము నాదం. అది కొత్తపల్లి ఊరి బారికదే. ఊరి మధ్యగా ఉన్న ఆ పెద్ద రావి చెట్టుకింద నిలబడి ఉన్నాడతడు. నాలుగైదు నిమిషాలు ఎడతెరిపి లేకుండా వాయించాడు ఆ చర్మవాద్యాన్ని, రెండు కర్రలతో. చల్లదనం వల్ల కాబోలు తుడుము కంగుమనడం లేదు.

కానీ అలాంటి సమయంలో చాటింపంటేనే అందరిలోను ఏదో ఉత్కంఠ.

తాటాకు గొడుగులు వేసుకుని అక్కడికి వచ్చారు కొద్దిమంది. కొందరు పెద్ద పెద్ద ఆకులు నెత్తి మీద కప్పుకుని చెట్టుకిందకి వచ్చి ఆకు మీది నీళ్లు దులిపి, వణుకుతూనే నిలబడ్డారు. చివరిగా ముక్తాయింపు అన్నట్టు రెండు దెబ్బలు వేసి బిగ్గరగా అన్నాడు, బారిక.

‘కొత్తపల్లి, ఇందుకూరిపేట గ్రేమాల ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా... ఈ రంప దేశం చేతులు మారి కుంఫిణీ వారికి దాఖలైంది.

అందుకే రెండు సిపాయీల దండ్లు ఇక్కడి వచ్చాయని, వారిని చూసి గ్రేమ ప్రజలు భయ పడక్కర లేదని తెలియచేయడమైనది. దండ్లు ఇక్కడే ఉంటాయి. కవాతులు కూడా చేస్తాయి. ప్రజల జోలికి రావని దండ్ల పెద్దదొర సందేశం. కాబట్టి తెలియ చేయడమైన దహోయ్...!’ ★


## జాగృతి/స్వర్గీయ ఎం.డి.వై. రామమూర్తి స్మారక నవలల పోటీ



**జాగృతి ఆధ్వర్యంలో ఎం.డి.వై. రామమూర్తి స్మారక**
**‘నవలల పోటీ- 2022’కి రచయితలను ఆహ్వానిస్తున్నాం.**

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : **3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.**

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 03 జూన్, 2022**

# 'మత్తు' వదిలించే



మా ఇంట్లో పనిచేసే 50 ఏళ్ల రమణి భర్త మద్యానికి బానిస. కాలేజీకి వెళ్లే ఇద్దరాడపిల్లలు, 80 ఏళ్ల తల్లి బాధ్యత. ఈ కుటుంబ భారాన్ని మోయడానికి నాలుగు ఇళ్లల్లో పనిచేసుకుంటోంది. భర్త పైసా ఇవ్వడు. తాగొచ్చి రమణిని, పిల్లల్ని కొట్టి, ఆ నాలుగు డబ్బులు తీసుకుని పోతాడు. తాగుబోతు తండ్రి వలన ఆ ఆడపిల్లలు తలెత్తుకోలేకపోతున్నారు. ఇదంతా చూసి పోరంబోకు కుర్రాళ్ల వేధవ్వేషాలు. నానా యాతనా పడాల్సి వస్తోందమ్మా అంటూ విలపించింది. పోలీసులకు చెప్పినా ఆ మొగుడు భయపడడు. ప్రభుత్వం నడిపే మందుషాపులోనే కొనుక్కుని తాగుతాడు. ఎన్ని చట్టాలున్నా మనిషిలో మార్పు రానిదే ఏం లాభం అంది. ఆమె అన్నమాట నా మనసుని కలిచివేస్తోంది. ఇది కేవలం ఆ ఒక్క కుటుంబం కథ కాదు. నేడు ప్రతి 10 కుటుంబాలలో 5 కుటుంబాలు మద్యం కారణంగా చితికి పోతున్నాయి. అనారోగ్యం, ఆర్థిక బాధలు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో వచ్చే నాసిరకం, కల్తీ మద్యం తాగి వేలాది మంది మరణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలే జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి దాదాపు 20 మందికి పైగా చనిపోయారు. మద్యానికి బానిసైన వ్యక్తి పతన ప్రస్థానం కేవలం అతనికి మాత్రమే పరిమితం అవకుండా అతని కుటుంబం, సమాజం, చివరికి దేశంపై కూడా ప్రభావాన్ని చూపుతుంది.

అలాగే మత్తుమందులు కూడా. ఇటీవల పెదదోర్నాలలో ఇంటర్ చదివే అమ్మాయికి మీరావలి (19) అనే అబ్బాయి శీతలపానీయంలో మత్తు మందు కలిపి ఇచ్చి, నగ్న చిత్రాలు తీశాడు. అతని స్నేహితుడు రసూల్ (22) సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేశాడు. 17 ఏళ్ల సూరజ్ ప్రభుత్వోద్యోగి కొడుకు. ఖరీదైన బైకు, విలాసవంతమైన జీవితం, చేతినిండా డబ్బు, చెడు స్నేహాలు. వెరసి, మాదక ద్రవ్యాలకు బానిసయ్యాడు. మత్తులో అతివేగంగా వాహనం నడిపి కన్నవారికి కడుపుకోత మిగిల్చాడు. భాగ్యనగరంలో పోలీసులు మాదక ద్రవ్యాల ఆరోపణతో 150 మందిని అదుపులోకి తీసుకు న్నారు. అంతా పరువు కలిగిన వాళ్లే.

ఈ మత్తుపదార్ధాల చరిత్ర చూస్తే, 1807 నాటికి చైనాకి ఇంగ్లండ్ తేయాకు బాకీ క్రింద ఒక కోటి పది లక్షల పౌండ్లు కట్టాల్సి రాగా, వ్యూహం ప్రకారం చైనాకు, భారత్‌కు నల్లమందు అలవాటు చేసింది బ్రిటిష్ ప్రభుత్వం. భారత్‌లో 1930 ప్రాంతంలోనే బలవంతంగా పదిలక్షల ఎకరాలలో నల్లమందు పంట పండించి, 7000 దుకాణాలలో అమ్మి, ఖజానా నింపుకున్నారు. ఒకదశలో నల్లమందును నిషేధించిన చైనా పైన 1839-60 మధ్య రెండు సార్లు యుద్ధాలు (ఓపియం వార్) కూడా చేసింది ఇంగ్లండ్. అలా మొదలై పాఠశాల విద్యార్థుల వరకూ వ్యాపించింది. యువత జవసత్వాలను నిర్వీర్యం చేస్తూ, ఉన్మాదులుగా తయారు చేస్తున్న ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను, వాడకాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. మరోపక్క విద్రోహశక్తులు మాదకద్రవ్యాలను విక్రయించి, ఆ సొమ్ముతో భారత వ్యతిరేక కార్యక్ర మాలు చేపడుతున్నారు.

నిరుద్యోగ యువత, మత్తుకి బానిసై, తేలికగా వచ్చే సంపాదనకు అలవాటుపడి దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి సంఘ వ్యతిరేక కార్య కలాపాలు చేస్తూ పెద్ద సమస్యగా పరిణమించారు. నరేంద్రమోదీ ప్రభుత్వం మత్తు పదార్థాల నియంత్రణ చట్టాలను సవరిస్తూ, కఠిన నిబంధనలు రూపొంది స్తున్నప్పటికీ అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరి అధికారుల అండదండలతో, సమాజంలోని పేరున్న ప్రముఖులు, వారి సంతానం కేసుల్లో చిక్కుకున్నప్పటికి కూడా, శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారు.

మద్యపానం, మాదకద్రవ్యాలను నియంత్రించే బాధ్యత ప్రభుత్వానిదా లేక సమాజానిదా? వెంటనే సమాధానం చెప్పలేం. కానీ తరచి చూస్తే ఇద్దరిదీ కూడా. కాలాన్ని బట్టి అబ్కారీ చట్టాలు మారుతు న్నాయి. మద్యంపై సమాజం తీరును బట్టి ప్రభుత్వ నిర్ణయాలు, రాజకీయ వ్యూహాలూ మారుతుంటాయి.

**సామాజిక ఆమోదం**

మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న ఆదాయపు వనరులు, ప్రపంచీకరణ, అంతర్జాల ప్రభావం, ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావడం, ఉద్యోగం, వ్యాపారం, స్వేచ్ఛ, సంపాదనే పరమోద్దే శంగా ఉన్న తల్లితండ్రుల దృష్టి, నేటి సినిమాలు చాలామందిని మద్యానికి బానిసలను చేస్తున్నాయి. వీటికి తోడు పండుగలు, పుట్టిన రోజులు, కార్పొరేట్ కంపెనీ సమావేశాలు, కులాచారం- ఇవి కూడా ఆ అలవాటుకు చాలామందిని చేరువగా తీసుకు పోతున్నాయి. దుకాణాలు, బార్లు, ఫ్యామిలీ రెస్టా రెంట్లు పెరిగాయి. పైగా మద్యపానానికి సామాజిక ఆమోదం పెరిగింది. మహిళా సమాజంలోకీ నెమ్మదిగా విస్తరించింది. భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలలో మహిళల భాగస్వామ్యం అతి కీలకమైనది. కానీ కొన్ని అసాంఘిక శక్తుల వలన, ఉదారవాదం మాటున భారతీయతపై దాడి చేస్తున్న విద్రోహుల ప్రోద్బలంతో కొంతమంది మహిళలు భారతీయ కుటుంబ వ్యవస్థకు చేటు చేస్తున్నారు. కొన్ని టీవీ సీరియళ్లు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయి.

ఆల్కోపాప్స్‌ను అంటే పండ్లరసం లా ఉండి 4% ఆల్కహాలు ఉన్న రెడీ టు డ్రింక్ ద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువకులు ఎక్కువ మంది బానిసలవుతున్నారు. కర్షక, కార్మిక వర్గాలు ఖరీదైన మద్యం కొనలేవు. దీనితో కల్తీ సరుకు కొంటారు. ఆరోగ్యకరమైన ఆహారం తినలేరు. ఫలితం తీవ్ర అనారోగ్యం. అదుపు తప్పిన మద్యం వినియోగం వల్ల రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. మద్యం వ్యాపారులకు, ప్రభుత్వానికి పెద్దమొత్తంలో సొమ్ము సంపాదించి పెట్టవచ్చును కానీ, సమాజాన్ని నష్టం. ప్రజల ఉత్పాదకతను దెబ్బతీస్తుంది. విలువైన మానవ వనరులను బలహీనపరుస్తుంది.

**జాతీయ పరిస్థితులు - గుణపాఠాలు**

1888-1920 మధ్య కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం కల్లు, సారా వ్యాపారంతో పాటు విదేశీ మద్యం అమ్మకాలను తమ నియంత్రణలో ఉంచుకుని, ప్రోత్సహించిన కారణంగా అదే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. భారతదేశంలో మద్యాన్ని నిషేధించాలన్న డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలంలోనే మొదలైంది. విదేశీ మద్యం వినియోగాన్ని నాటి నాయకులు ఒక మహమ్మారిగానే

# మరో పోరుకు కదలాలి!



సాదినేని యామినీశర్మ

భావించారు. భారతీయత మీద, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై, ఆచార వ్యవహారాలపై దాడిగా అభివర్ణించారు. స్వదేశీ, సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాల్లో మద్యపాన నిషేధం పిలుపు భాగమైంది. దేశ జనాభాలో ఐదో వంతు మద్యం మత్తులో ఉన్నారని స్వయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. 1935లో భారత ప్రభుత్వం అబ్కారి వ్యవహారాలను రాష్ట్రాలకు బదలాయించింది. మద్రాసు, బొంబాయి, యునైటెడ్ ప్రావిన్సులలో ప్రయోగాత్మకంగా మద్య నిషేధం విధించాయి.

**జనతా ప్రభుత్వ ప్రయత్నం**

జాతీయ స్థాయిలో మద్యపాన నిషేధం అమలు చేసేందుకు 1977లో ప్రధాని మొరార్జీ దేశాయ్ నాయకత్వంలోని జనతా ప్రభుత్వం ఒక ప్రయత్నం చేసింది. జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాత్రమే నిషేధం అమలైంది. నిషేధం వల్ల రాష్ట్రాలు నష్టపోయే రాబడిని కేంద్రం భరిస్తుందని కూడా మొరార్జీ హామీ ఇచ్చారు. అవినీతి, దొంగవ్యాపారులు, రాజకీయ నేతల అపవిత్ర కూటమి వల్ల ఆ ప్రతిపాదన కూడా వీగిపోయింది. ఎందుకంటే, చివరకు దొంగ మద్యం ఆయుర్వేదిక్ మందుల రూపంలో కూడా మార్కెట్లోకి వచ్చింది.

మద్రాసు రాష్ట్రంలో మద్య నిషేధం బిల్లు తీవ్ర వ్యతిరేకత నడుమ ఆమోదం పొందింది. 1943లో నిషేధం ఎత్తి వేశారు. ఆ తర్వాత లక్షద్వీప్, గుజరాత్, బిహార్, నాగాలాండ్, మిజోరాం లాంటి రాష్ట్రాలు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేశాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు పాక్షిక నిషేధ చట్టాలను తీసుకువచ్చాయి. కొన్ని సందర్భాల్లో చట్టాలను సడలించాయి. హరియాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిషేధ చట్టాన్ని తీసుకువచ్చి, అమలు చేయలేక ఉపసంహరించుకున్నాయి. గుజరాత్‌లో నిషేధం అమలు అవుతోంది. ఇక బిహార్‌లో 2016 నుండి నిషేధం అమలవుతోంది. అది సత్ఫలితాలను ఇస్తోందని కొన్ని సంస్థలు తెలిపాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో మద్యం -నిషేధం**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ హయాంలో 'వారుణి వాహిని' ద్వారా సారా అమ్మకాలను ప్రభుత్వమే చేపట్టింది. వారుణివాహిని విధానానికి ప్రభుత్వ సహకారం ఉండడంతో, గ్రామీణ ప్రాంతాలలో కల్లు, సారాయి విరివిగా అమ్మేవారు. 1992లో మహిళల నాయకత్వంలో వచ్చిన సారా వ్యతిరేక ఉద్యమ ప్రభావం రాజకీయాలపై పడింది. సారాయిని సరఫరా చేసేవారి పైన, విక్రయించే వారిపైన దృష్టి పెట్టి, మహిళలే స్వయంగా పోరాటం నడిపారు. నడపటం ప్రారంభించారు. 1995లో సారాయి నిషేధం వచ్చింది.

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యపాన నిషేధాన్ని కొనసాగించడం కష్టతరంగా భావించారు. మద్యం ద్వారా వస్తున్న ఆదాయంపై ఆధారపడాల్సి వచ్చి, 1997లో నిషేధాన్ని ఎత్తివేశారు. నిషేధం ఎత్తివేయడానికి ప్రభుత్వం చెప్పిన కారణం రూ. 960 కోట్ల బడ్జెట్ లోటు. అదే చంద్రబాబు నాయుడు, తరవాత 1999, 2014లో ముఖ్యమంత్రి అయినపుటికినీ, మద్యపాన నిషేధం తీసుకు రాలేకపోయారు. ఆయన ప్రభుత్వ హయాములోనే బడ్డీ కొట్లు కూడ బెల్టు షాపులుగా మారి విచ్చలవిడిగా మద్యం అందుబాటులోకి వచ్చింది.

**ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం - మద్యపాన నిషేధం**

నవరత్నాలలో ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది సంపూర్ణ మద్య పాన నిషేధం. మద్యం నియంత్రణకు కొన్ని చర్యలు చేపట్టామని వైఎస్ జగన్ ప్రభుత్వం చెబుతున్నా, వాస్తవం వేరేగా ఉంది.



పొరుగు రాష్ట్రాల నుండి మద్యం దొంగ రవాణా అవుతోంది. అధికార పార్టీ నేతలు మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తూ, కుబేరులు అవుతున్నారని పత్రికలు గగ్గోలు పెడుతున్నాయి. చిత్రం ఏమిటంటే, గడిచిన రెండు సంవత్సరాలుగా కొవిడ్ ప్రభావం ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు మద్యం పైవచ్చే ఆదాయం పెరిగిందని సాక్షాత్తు ప్రభుత్వమే లెక్కలు చెప్తోంది. చిరకాలంగా పాలకులు, ప్రభుత్వాలు మద్యాన్ని ఒక ఆదాయ వనరులాగానే చూస్తున్నాయి. ఆదాయానికి ఇతర మార్గాలను అన్వేషించలేక పోయాయి. సంక్షేమ పథకాల పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రాంతీయ పార్టీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం మాత్రమే కాదు, రాష్ట్రాల మానవ వనరులను, ప్రభుత్వ ఆస్తులను కూడా నష్టపరుస్తున్నారు.

**సామాజికపరివర్తన-ఉద్యమ సమయం**

చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వాలు ముందు ప్రజలు మద్యపానాన్ని,మత్తుపదార్థాలను తమంతట తాము తగ్గించుకొనే దిశలో కృషి చేయాలి. అలాగే నిషేధం కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. సామాజిక పరివర్తనకు చెందిన అంశం. సమాజంలో ఇంతగా ఆమోదం పొందిన మద్యాన్ని/మత్తు పదార్థాలని నిషేధించాలంటే నిజాయితీగా, చిత్తశుద్ధితో, ఇతర ఆదాయ మార్గాలను అన్వేషించి, అభివృద్ధితో సంక్షేమాన్ని అందించినప్పుడు మాత్రమే సాధ్యం. ప్రస్తుత ఏపీ ప్రభుత్వం 2019 అక్టోబర్లో మద్య విమోచన ప్రచార కమిటీలను వేసి, రెండేళ్లలో రూ. 3.5 కోట్ల నిధులను వెచ్చించింది. కానీ ఆ కమిటీ సమాజంలో పెద్దగా మార్పు తెచ్చినట్టు కనిపించడం లేదు. అయినా ఆ కమిటీ చైర్మన్ పదవీ కాలాన్ని పొడిగించారు. డీ అడిక్షన్ సెంటర్లను నెలకొల్పి, వాటి ద్వారా ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి. సమాజాన్ని మేల్కొల్పే చర్యలు చేపట్టాలి. ప్రస్తుత సమాజంలో కొంతమంది భారతీయ మూలాలను, విలువలను, ఆదర్శాలను, సంస్కృతీ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను మర్చిపోయారు. దీనితో మద్యం అలవాటు పెరుగుతున్నది.

ఏ దేశానికైనా యువతే బలం. ఏ దేశంలో అయితే యువత ఉన్నత ఆశయాలు, ఆలోచనలు కలిగి అవి కేవలం వారి ఉన్నతికి మాత్రమే పరిమితం కాకుండా సమాజం, దేశ పురోభివృద్ధికి ఉపయోగపడేలా ఉంటాయో ఆ దేశ భవిష్యత్తు గొప్పగా ఉంటుంది. భారత యువత కూడా అటువంటి ఉన్నత లక్ష్యాలను, ఆకాంక్షలను ఏర్పాటు చేసుకుని, ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాది వేసుకుంటూ సమాజం కోసం పనిచేస్తారో అప్పుడు మాత్రమే ఈ భరతమాత కోసం, భారతీయుల కోసం, మనందరి కోసం మహనీయులు చేసిన బలిదానాలకు సార్థకత లభిస్తుంది. సమాజానికి పట్టిన మత్తుని వదిలించడానికి మరో పోరాటం మొదలవ్వాలి. ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి, చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. ప్రజల ఆలోచన, ప్రభుత్వ భాగస్వామ్యంతో సామాజిక పరివర్తన ద్వారా మాత్రమే మత్తుపదార్థాల వినియోగం, మద్యపాన నిషేధం సాధ్యం అవుతుంది. మరి మన ఆంధ్ర రాష్ట్రంలో ఏ మేరకు ఈ ప్రయత్నాలు సఫలం అవుతాయో వేచి చూడాల్సిందే. ★



# తాంబూలం

***“లేత పచ్చ ఆకులు/రేయి నల్ల వక్కలు/ వెన్నెలంటి సున్నము/ఈ మూడు కలిసి మెలిసి పండినపుడే/తాంబూలం అరుణమందారం అదే కళ్యాణం”*** అన్నాడో సినీకవి.

***“భారతీ వదనాంబుజ భ్రాజమాన కలిత కర్పూర తాంబూల కళల గూడ/ బంధురంబులు నీ మంజు భాషణములులలిత గుణధుర్య! ఏనుగు లక్ష్మణార్య!”*** ఏనుగు లక్ష్మణకవి రచనలు సరస్వతీదేవి వదనంలా ప్రకాశిస్తో, కలిత కర్పూర తాంబూల కళలతో కూడిన మంజుభాషణాలుగా ఉంటాయని ఓ చాటుకవి ఆ మహాకవిని ప్రస్తుతించాడు.

హంస వింశతి కావ్యంలో అయ్యలరాజు నారాయణామాత్యుడు “కప్పురంబుల క్రోవి యక్కాంత మోవి” అంటాడు. కర్పూరం ఆమె నోటికి అలవాటై పోయి, తాంబూలం వేసుకోకపోయినా ఆమె నోరు కర్పూరపరిమళమే వెదజల్లుతుందన్నమాట.

శ్రీనాథుడి చాటువుల్లో కప్పురభోగి వంటకం అనే పదం కనిపిస్తుంది ఇప్పటి బాస్మతి రైస్ లాగా ఒక రకం ధాన్యం పేరు కప్పురభోగి.

కర్పూర పరిమళం ఉండేదేమో తెలీదు. నిరంతరం కప్పురవిడెములు సేవించేవాళ్లు కప్పుర భోగులే! ఎవరి భోగంవారిది.

“ఆకువక్కా తెచ్చి ఈయవే అయ్యగారొచ్చారు” అని పనీపాటా లేకుండా తిరిగే వ్యక్తుల్ని వ్యంగ్యంగా అనటం ఉంది. ఆకు వేసుకోవటం అంటే తాంబూలం వేసుకోవటం అని! నెరజాణల్ని ఆకులో మిడత అంటారు. ఆకుమడుపులు అంటే అందం గానూ సందేశాత్మకంగానూ మడిచిన తమలపాకుల చిలుకలు. చిలక అంటే తాంబూలం. “హెచ్చు వాసన వక్కలిచ్చి చుట్టిన యాకు మడుపు లీదివి రెడునడ పదాని...” అని ఉత్తర రామాయణంలో ఒక వర్ణన కనిపిస్తుంది. “అడకత్తెరలో పడటం” అంటే కష్టాల కోరల్లో చిక్కుకోవటం. వక్కల్ని కత్తిరించే కత్తెరని అడకత్తెర అంటారు. “ఆ యంబుజ న్నేత్ర నన్ను నడగోల్యాజనియున్’’ పద్మాల్లాంటి కళ్లున్న అమ్మాయి నన్ను అడకత్తెరలోకి నెట్టేసింది లాంటి ప్రయోగాలున్నాయి.

“తాంబూలము దయసేయు”, “తాంబూలము వెట్టు” అంటే తనమీద నమ్మకం ఉంచి తగిన పనిని అప్పగించమని కోరటం.

పనుల్ని తప్పించుకునే వాళ్లకు ఇందులో లోతు అర్థం కాదు. “నాకుం దగిన కెలసంబుగంటి దీని కింతకు మైకొంటి దాంబూలంబు దయసేయుమని” కుమార సంభవంలో ఒక వర్ణన కనిపిస్తుంది.

“తాంబూలముపై ఆసగొలుపు” అంటే రతికి ప్రేరేపించటం. నాగవల్లికా దళములకై యాస గొలుపనేని లాంటి కవిప్రయోగాలున్నాయి– తాంబూలం అలవాటు చేస్తే చాలు విప్రనారాయణుడి లాంటి నిష్ఠాగరిష్ఠుడు కూడా పాదాక్రాంతుడౌతాడన్న మాట.

**దొంతెర విడెము**

పల్లవి: “దొంతెర విడెముతో నా చెంతకు రాకురా నీకు నా యాన

అనువల్లవి: ఇంతకూ నే తాళగలనా? ఏర విజయరాఘవ!”

ఇది క్షేత్రయ్య పదం. ఇందులో దొంతెర విడెముతో తన చెంతకు రావద్దంటోంది నాయిక. క్షేత్రయ్య పదాల్ని సంస్కృతీకరిస్తూ గిడుగు సీతాపతి ఈ “దొంతెర విడెము’’ పదాన్ని ‘ద్విగుణ తాంబూలం’’ అని అనువదిం చారు. రెండు వేర్వేరు గుణాలున్న తాంబూలాల్ని “దొంతెర విడెము” అన్నాడు క్షేత్రయ్య. భోజనం అనంతరం తాంబూలం వేసుకోవటం ఆంధ్రులకలవాటు. ఈ తాంబూలాల్లో రతిసమర్థతని పెంచే తాంబూలాలు, రతి అనంతరం అలసటను తీర్చే తాంబూలాలు రెండు రకాలూ ఉన్నాయి. “సంయోగాత్ పూర్వం కస్తూరీమద సంయుక్త తాంబూల చర్వణం సంయోగాంతే కర్పూరయుత తాంబూల చర్వణమ్ సూచితమ్” అని ఫుట్ నోట్సులో గిడుగు సీతాపతిగారే ఒక వివరణ ఇచ్చారు, స్త్రీ పురుషుల సంయోగానికి ముందు కస్తూరీ మృగమద సంయుక్తమైన తాంబూలాన్ని, సంయోగం ముగిశాక కర్పూర తాంబూలాన్ని వేసు కోవాలనే ఒక లోకోక్తిని ఉదహరించారు. సంయోగ నాంతర కర్పూర తాంబూలం తేవద్దని నాయిక కోరుతోందంటే ఆమె అభీష్టం ఏమిటో తేలికగానే బోధపడుతోంది. భుక్తాయాసం ఉంటే రతిసమర్థత తగ్గుతుంది. తాంబూలం వలన కంఠపర్యంతం తిన్నా భుక్తాయాసం కలక్కుండా చేస్తుంది. అది పరోక్షంగా లైంగికత పెరిగేలా తోడ్పడుతుంది. కర్పూరం, కస్తూరి లాంటివి కలిపి తాంబూలాన్ని నిత్యౌషధం అన్నారు.

**నెల్లూరు కొమ్మల కర్పూర తాంబూలం**

***“నీతావి నెమ్మోవి నిలుచుఁబో! కంచి వా/ ల్గంటుల మొనపంటి గంటి గుఱుతు***

***నీ వాలుగన్నుల నెరయుబో! నెల్లూరి/కొమ్మల కపురంపు దమ్మరసము...”*** తావి అంటే పరిమళం. మొనపంటి ఆమె ముఖంపై నిలిచిన కర్పూర తాంబూల పరిమళాన్ని హంసవింశతి కావ్యంలో 16వ శతాబ్దికి చెందిన అయ్యలరాజు నారాయణ మాత్యుడు వర్ణిస్తాడు. నెల్లూరు స్త్రీలు వేసుకునే కర్పూర తాంబూల రసం వెదజల్లే పరిమళ సోయగాన్ని వర్ణించాడు.

“కర్పూర తాంబూల రసరంజిత ధార సంపుటితో గనుదమ్ముల మీద ముద్దు వెట్టించినాడు” అని వ్రాశారు సి.వి. సుబ్బన్న శతావధాని హంస వింశతి కావ్యాన్ని పరిష్కరిస్తూ!

కంచి చంచలాక్షులు రతి సమయంలో పంటితో కొరుకుతారట. చెన్నపట్నం చెలువలు గోళ్లతో బరుకు తారట. నెల్లూరి నారీమణులైతే ఏకంగా పాదాన్ని తెచ్చి ప్రియుడి నుదుటే పెడతారట. వెల్లూరి సుందరి కెంపు పస పెన్నలో కలవాలంటుంది హంసవింశతి విమర్శ.



**తాంబూలం వేయని నోరు హీనము**

*"తమలము వేయని నోరును/విమతులతో జెలిమిజేని వెతబడు తెలివిన్*

*గమలములు లేని కొలకును/హిమధాముడులేని రాత్రి హీనము సుమతీ"* తాంబూలం వెయ్యని నోరు, బుద్ధిలేని వాళ్లతో స్నేహం చేసి కష్టాలపాలయ్యే తెలివి, కలువలు లేని కొలను, చంద్రుడు లేని రాత్రి హీనమైన వంటాడు సుమతీ శతకకారుడు. దీన్నే కొద్దిగా మార్చి:

***"వీడెము సేయని నోరును/జేడెల యధరామృతంబు జేయని నోరున్/ బాడంగరాని నోరును/బూడిద కిరువైన పాడుబొందర సుమతీ"*** తాంబూలం వెయ్యని నోరు, స్త్రీల అధరామృతం గ్రోలని నోరు, కమ్మగా పాడటం రాని నోరు దేనికీ తగలబెట్టనా... అన్నం తగా హీనమైనవిగా భావించా డాయన. మొత్తం మీద తాంబూలం వెయ్యకపోతే నోరే కాదని గట్టి తీర్మానమే కనిపిస్తుంది. సభాగౌరవాలు పొందని వారికి, స్త్రీ సాంగత్యానికి నోచుకోనివారికి, కుదుటైన సంసార సౌఖ్యం లేనివారికి, కమ్మని కూడు దొరకని వాడికి, తాంబూలం తినే అదృష్టం ఉండదు. ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అనురాగం, ఆత్మీయతలిస్తుంది తాంబూలం. తాంబూలాన్ని వేసుకోవటం, ఇవ్వటం రెండూ యోగాలే!

**చెట్టూ తీగె చెట్టాపట్టాల్**

"మన కనురక్తి హెచ్చునిదె మందని కంఠముగౌ ఉగిలించి ని

క్కిన ఫణిరాజవల్లి యెతిగింపగనో యన బూగముల్బరం

బున బడు మట్టచే జెఱకు ముత్తియముల్ప్రి టిలించి, తద్రసం

బనిశము వదు నంతిక తలాంతిక జూర్ణము జేయునప్పురిన్"

ఆముక్తమాల్యద కావ్యంలో కృష్ణదేవరాయలవారి వర్ణన ఇది.

విల్లిపుత్తూరులో చెరకుతోటలు, పోకతోటలు, వాటిని పట్టుకు పాకిన తమలపాకుల తోటలున్నాయి, ఈ పోకమాకు(వక్కచెట్టు)లకు తమలపాకుల తీగలు ప్రాకటం స్త్రీపురుషుని కంఠాలను నిక్కి కౌగిలించుకొని పైకెగబాకినట్టుగా ఉంది. "మనమధ్య అనురాగం పెరగడానికి ఇదిగో ఒక మందు చూపిస్తా" నన్నట్టుగా పోకచెట్టు నుండి రాలిపడ్తున్నాయిట వక్కలు, చెరకు గడలు విరిగిపోతూ అందులో నుండి ముత్యాలు ప్రక్కనే బెల్లం వండే పొయ్యిలో పడి సున్నంగా మారుతున్నాయంటాడు. పోకతోటలు, చెరకు తోటలు, ఆ ప్రక్కనే బెల్లం వండే పొయ్యిలు... ఇదీ దృశ్యం! ముత్యాలభస్మం అంటే ఖరీదైన సున్నం. ముత్యాల సున్నం కలిసిన తాంబూలం నోటికి రాగాన్ని (ఎరుపు) మనసుకు అనురాగాన్నీ (ప్రేమ) కలిగిస్తుంది.

**తెల్లాకులు-నల్లాకులు**

*"పలుకుం దొయ్యలి మోవి కాంతికెన యౌ బాగాలు నయ్యింతిచె/క్కుల బోలుం దెలనాకు లయ్యువిద పల్కుల్ వంటి కప్రంపు ప*

*ల్కులతో గూడిన వీడియం బొసగె నాకున్ పద్మనాభార్చునా/కల నా పావన హస్త కంకణ ఝణత్కారంబు తోరంబుగన్"*

'పలుకుల దొయ్యలి' అంటే సరస్వతీదేవి పెదవుల కాంతితో తులతూగే 'బాగాలు' అంటే వక్కలు, ఆ దేవతామూర్తి చెక్కిళ్లను పోలిన తెల్లని తమలపాకులు, ఆ చదువుల తల్లి పలుకులవంటి పచ్చకర్పూరపు పలుకలతో కూడిన తాంబూలాన్ని వేదాద్రి మంత్రి పవిత్ర హస్తాలతో చేతి కంకణాలు ఘల్లుఘల్లుమని మోగుతుండగా అందించాడట. కవులకు రాజులు, ఇతర అధికారులు తాంబూలా లివ్వటం మనకు తెలిసినదే! దాన్ని ఈ పద్యంలో



రికార్డు చేశాడు తెనాలి రామకృష్ణుడు!

విజయనగర కాలంలో తెల్లనాకుల్ని గౌరవ ప్రదమైనవిగా భావించేవారు, తెల్లాకులు ఎన్ని తిన్నా రుచిగా ఇంకా కావాలనిపించేలా ఉంటాయి. బాధ్యతలు అప్పగించేప్పుడు, విజయాన్ని సాధించి నందుకు గౌరవించేప్పుడు, స్నేహపూర్వక ఒడంబడికల్ని చేసుకున్నప్పుడు ప్రభుత్వాధినేతలు తెల్లనాకుల తాంబూల గౌరవం ఇచ్చేవారు. కానీ, శ్రీనాథుడి కాలంలో లేత ఆకుపచ్చ రంగు మిసమిసల తమల పాకుల్ని ఇష్టపడేవాళ్లని అప్పటి సాహిత్యాధారలను బట్టి అర్థం అవుతుంది.

శ్రీనాథ యుగం తరువాత రాయల యుగంలో తెల్లాకులే గౌరవప్రదమైనవి అయ్యాయి. నల్లాకులు వేరే ఉన్నాయి. చాలా ఘాటుగా ఉంటాయి. కింద తరగతి పనివారు నల్లాకు, కొంచెం సున్నం నలిపి,ఒక వక్కతో కలిపి. నోటిలో పెట్టుకొని, ఆ ఘాటు ననుభవిస్తూ ఆకలి తెలియకుండా మధ్యాహ్నం దాకా పని చేస్తుంటారని చెప్తారు. రాజకాంతలు, ధనవంతుల




కళారత్న డా॥ జి.వి. పూర్ణచందు

9440172642


యువతులు కమ్మకస్తూరి గుళికల్ని పెట్టుకుని చప్పరించేవాళ్లని పారిజాతాపహరణంలో నంది తిమ్మన రాశాడు (2-61).

**తాంబూలసత్రం**

రాయన భాస్కరమంత్రి అనే గొప్ప దాత, సాహిత్య పోషకుడు, సాహితీ వేత్త తన దానశీలతతో ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించినవాడుగా చరిత్రకెక్కాడు. ఎవరూ చెయ్యని రెండు విశేష సేవలు ఆయన్ని చిరస్మరణీయుణ్ణి చేశాయి.

***"జలకమాడుట కింట జలసృష్టి సత్రంబు/ తాంబూల సత్రంబు ధన్యులకును"*** కట్టించాడట. దాతలెందరో ఊరికి ఉపకారంగా బావులు తవ్వించారు. చెరువులు తవ్వించారు, కాలువలు తవ్వించారు. కానీ, స్నానాలు చేయటం కోసం రాయన భాస్కరుడు జలసృష్టి సత్రాన్ని, అలాగే ధన్యుల కోసం తాంబూల సత్రాన్ని కట్టించాడట! ధన్యులంటే సెలబ్రిటీలే! సత్రము అంటే ఒక యజ్ఞం. నిరంతర దానం అని దాని అర్థం. కాళిదాసు రఘువంశంలో "తమధ్వరే విశ్వజితి క్షితీశం నిశ్శేష విశ్రాణిత కోశజాతం" అంటూ ఒక శ్లోకం ఉంది. విశ్వజిత్ అనే సత్రయాగాన్ని చేసి రఘుమహారాజు ఏమీ మిగుల్చుకోకుండా తన సంపద నంతా దానధర్మాలు చేసేశాడట. దాన ధర్మాలతో కూడిన సేవా కార్యక్రమాలను 'సత్రం' అంటారు. ఉచిత భోజన, వసతి సౌకర్యాలుండే ఆవాసాల్ని సత్రశాలలంటారు. వాటిని మనం ధర్మ సత్రాలంటున్నాం ఇప్పుడు.

సత్రంబడులలో నిరంతర ఉచిత విద్య దానంగా అందుతుంది కాబట్టి, 'సత్రంబడి' అనేది సార్థక నామధేయి. జలసృష్టి సత్రం, తాంబూల సత్రాలు కూడా ఇలాంటివే! కవి పండితులు, ఇతర రంగాలలో ప్రసిద్ధులు, వీరులు, మేధావులను గౌరవించేందుకు రాయన భాస్కరుడు చేసిన ఏర్పాటు ఇది. సత్రం అనేది ఒక వ్యవస్థ. నిర్వహణా యంత్రాంగం, నిధులు కూడా వాటికి సమకూర్చినప్పుడే అది సత్రం అవుతుంది. గౌరవించదగిన వ్యక్తులకు తాంబూల గౌరవం కలిగించే ఏర్పాట్లున్నది తాంబూలసత్రం.

(సశేషం)

## కథ

గాంధీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ మీటింగు ఏర్పాటు చేశారు అధ్యక్షులు. కమ్యూనిటీ హాలులో నలుగురు మాత్రమే ఉన్నారు. అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఓ సభ్యుడు.

“కాలనీ వాట్సప్ గ్రూప్‌లో మెస్సేజ్ పెట్టాను.. ఇంతవరకు పదిమంది కూడా రాలేదు..” అధ్యక్షుడు అసహనంగా అన్నాడు.

“ఆదివారం సాయంత్రం అందరికీ అనుకూలంగా ఉంటుందని ఆలోచించి సమయం నిర్ణయించాం. అయినా ఎప్పుడూ ఇలాగే లేట్ చేస్తారు.” కార్యదర్శి అందుకున్నాడు.

“నేనూ నలుగురికి ఫోన్ చేసి చెప్పాను.. వస్తామన్నారు, ఆలస్యంగా రావడం అలవాటయి పోయింది. కొద్ది సేపు చూద్దాం..” అన్నాడు కోశాధికారి. “చెప్పిన సమయానికి మీటింగ్ మొదలు పెట్టాలి అందరూ వచ్చేదాక ఆగాలంటే ఎలాగ? మాకూ పనులున్నాయి..” ఉన్న ఒక్క సభ్యుడు, రమేష్ గారు, అన్నారు ప్రతిపక్ష సభ్యుడిలా.

“ సారీ రమేష్ గారు... విందు అంటే పరిగెత్తుకు వస్తారు కాని, మీటింగ్ అంటే మెల్లగా బయలు దేరుతారు. మరో పది నిమిషాలు చూసి మొదలు పెడదాం...” కోశాధికారి సర్దిచెప్పాడు.

“ పదిమంది కూడా లేకుండా ‘కోరమ్’ ఎలా అవుద్ది? కొంతమందికి ఫోన్ చేద్దాం..” కార్యదర్శి ‘రూలింగ్’ ఇచ్చారు. తలో ఇద్దరికి ఫోన్లు చేయ సాగారు.

పదినిమిషాల్లో ఇద్దరు.. మరి కాసేపటికి నలుగురు.. అర్థగంటకి మేమూ వచ్చాం అన్నట్లు మరి కొంతమంది వచ్చారు.

“ఇంత లేటుగా వస్తే ఎలాగండి? మీటింగ్ ఉందని వాట్సప్‌లో పెట్టాను కదా! చూసుకోలేదా! వీధిలో పందులున్నాయి.. కుక్కలున్నాయి.. అని ఫోటోలు పెడతారు... రిమైండర్ 1, రిమైండర్ 2 అని గుర్తు చేస్తారు కూడా... మరి మీటింగ్ పెట్టినప్పుడు టైంకి రావాలి కదా!” అధ్యక్షుడు అరిచాడు.

“ఫోటోలు పెట్టకూడదంటే ఇక నుంచి పెట్టం... డైరెక్ట్‌గా మున్సిపాలిటీ వాళ్లకే పెడతాం.. అసోసియేషన్ ఉంది కదా అని పోస్ట్ చేశాం.. దానికీ దీనికీ ముడి పెడతారెందుకు? కాస్త పనుండి లేటయింది, కావాలని చేస్తామా...? ఇష్టం వచ్చినట్లు మాట్లాడకండి..” నారాయణ గారు శివతాండవం చేశారు.

“ఫోటోలు పెట్టొద్దని కాదు. మీటింగ్‌కి టైముకి రావాలన్న రెస్పాన్సిబిలిటీ ఉండాలని చెబుతున్నా!” అధ్యక్షులు కూడా తగ్గట్లేదు.

“మీ ఒక్కరికే ఉందా రెస్పాన్సిబిలిటీ? మాకు లేదా? ఇంతకుముందు నేను అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎన్ని పనులు చేయలేదు! ప్రతి దానికి మీటింగులు పెట్టానా?” సందు దొరికిందని నారాయణగారు తన



# గుంతలు

## మోహన్ దాసరి

గత వైభవాన్ని తవ్వుతున్నాడు.

"ఇప్పుడు అవన్నీ ఎందుకు సార్? మీరు ఏమీ చేయలేదని ఎవరన్నా అన్నారా? ఆగండి, ఇంకో ఇద్దరు వస్తే మొదలుపెడదాం..." కార్యదర్శి చల్లబరిచే ప్రయత్నం.

దేశం మొత్తంలో ఉన్నన్ని రాజకీయాలు ఒక్క కాలనీలోనే అగుపడుతాయి. ఎప్పుడైతే కాలనీ అసోసియేషన్ ఎన్నికలు మొదలు అయినాయో... అప్పుడే గ్రూపులు మొదలయ్యాయి. అంతెందుకు? ఐక్యంగా ఉన్న కాలనీని పదవుల కొసమే రెండు భాగాలుగా సౌత్ కాలనీ - నార్త్ కాలనీ అని ఫేజ్-1, ఫేజ్-2 అని విడగొట్టిన మహానుభావులు ఉన్నారు. ఒక్కో గ్రూప్ ఒక్కో రాజకీయ పార్టీకి సపోర్ట్ చేస్తాయి. ఎలక్షన్ అప్పుడు వీళ్ల హడావుడి అంతా ఇంతా కాదు... పార్టీలకు కూడా గ్రూపులు బాగా పనికి వస్తున్నాయి.. పనులు మాత్రం అలాగే ఎక్కడి వక్కడ అలాగే ఉండిపోతున్నాయి.



"ఇక మొదలుపెడదాం సార్.. ఇప్పటికి గంట గడిచింది" కార్యదర్శి అధ్యక్షులతో అన్నారు. "సరే మొదలుపెడదాం... ఇంతకాన్నా ఎక్కువ వచ్చేలా లేరు" అని అధ్యక్షులు లేచి నిలబడి మొదలుపెట్టాడు.

"గౌరవ సభ్యులకు నమస్కారములు.. మీ అందరికి తెలిసిన విషయమే... కొన్ని రోజుల నుంచి అదేపనిగా వర్షాలు కురుస్తున్నాయి. సిటీ అంతా గందరగోళంగా ఉంది. మన కాలనీకి కూడా ఇబ్బంది వచ్చింది. రోడ్లు బాగా దెబ్బతిన్నాయి... మొన్న వెల్కం బోర్డు దగ్గర గుంతలో స్కూటీ పడిపోయి ఓ అమ్మాయికి బాగా దెబ్బలు తగిలాయి.. హాస్పిటల్‌లో జాయిన్ అయ్యింది.. రాత్రిపూట ఎవరు వచ్చినా భయంగా ఉంది. ఏమైనా జరుగవచ్చు.. కాబట్టి ఈ విషయం చర్చించడానికి అందరిని మీటింగ్‌కు పిల వడం జరిగింది." సుధీర్ఘ ఉపన్యాసం, ఆనందంగా ఇస్తున్నాడు అధ్యక్షుడు. సభ్యులకే చిరాకుగా ఉంది..

"కార్పొరేటర్‌కు ఫోన్ చేస్తే సరిపోద్ది కదా... లేదా మున్సిపల్ ఆఫీస్‌కు చెప్పండి.. మీటింగ్ ఎందుకు?" ఒక సభ్యుడు వెటకారంగా అన్నాడు.

"అధ్యక్షులు మాట్లాడిన తర్వాత అందరికి అవకాశం ఉంటుంది. అప్పుడు మాట్లాడండి. సభ్యు లకు క్రమశిక్షణ ముఖ్యం" ఉపాధ్యక్షుడి హెచ్చరిక.

"క్రమశిక్షణ గురించి మీరే చెప్పాలి" అని అందు కున్నాడు ఇంకో సభ్యుడు. "నీకు లేదనే చెప్పాను" అన్నాడు ఉపాధ్యక్షుడు.

"నీకు అని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడ తారా... మీటింగుకి పిల్చింది మమ్మల్ని అవమానించ డానికా...?" అంటూ కొపంగా వాకౌట్ చేశాడు సభ్యుడు.

"దయచేసి మీటింగ్‌లోని ఎజెండాకు సంబంధిం చిన విషయాలు ఒకరి తరువాత ఒకరు మాట్లా డుదాం.. ఓపిక పట్టండి.. మీ టర్మ్ వచ్చినప్పుడు మీ అభిప్రాయం చెప్పండి. దయచేసి సభ్యులు మధ్యలో మాట్లాడవద్దు.." చల్లబరచడానకి కార్యదర్శి ప్రయత్నం. "మేము మున్సిపాలిటీకి చెప్పాం..కానీ ఫండ్స్ లేవంటున్నారు.. కరోనా కాలంలో మనం అధికారుల చుట్టూ తిరిగేటట్లు లేదు. కావున కాలనీ వాసులు అందరం కొంత షేర్ చేసుకొని గుంతలు పూడుద్దామని నా ఆలోచన. ప్రతి సభ్యుడు కనీసం రెండువందలు వేసుకుంటే కాలనీ రోడ్ల మీదున్న గుంతల్ని మట్టితో నింపి ప్రమాదాలు కాకుండా చూడొచ్చు. సభ్యులు తమ అభిప్రాయాలు తెలుప గలరు ధన్యవాదాలు" అధ్యక్షుడు చెప్పి కూర్చున్నాడు.

మాజీ అధ్యక్షుడు లేచి, "చిన్న చిన్న పనులను కూడా చేయించలేవా... అసోసియేషన్ దగ్గర డబ్బులు లేవా... ప్రతి నెలా ప్రతి ఇంటికి వంద రూపాయలు వసూలు చేస్తున్నారు కదా! అవన్నీ ఏం చేసినట్లు?" అన్నాడు.

కార్యదర్శి లేచాడు సమాధానం చెప్పడానికి. అధ్యక్షుడు కల్పించుకొని "ప్రస్తుతం బ్యాంక్ అకౌంట్‌లో బ్యాలెన్స్ లేదు... జెండా వందనానికి నా జేబులోంచి పెట్టుకున్నాను.. నెల నెలా వసూలు కావట్లేదు. చాలామంది సభ్యులు ఇవ్వట్లేదు"

"అందరి దగ్గర వసూల్ చేయనప్పుడు మీకు పదవులెందుకు" మాజీ అధ్యక్షుడు అందుకున్నాడు. "మీరు మాకు అప్పచెప్పినపుడు బ్యాంక్ బ్యాలెన్స్ 'జీరో' నే" అధ్యక్షుడు వెటకారంగా మాట్లాడాడు... "మేం చాలా పనులు చేశాం. కానీ మీలాగా చందాలు వసూలు చేయలేదు" మాజీ అధ్యక్షుడు నారాయణ లేచాడు.

"సభ్యులు శాంతంగా మాట్లాడవలసిందిగా మనవి. ఇప్పటి సబ్జెక్ట్ మాత్రమే మాట్లాడండి" ప్రధాన కార్యదర్శి చాలా మెల్లగా, ఓపిగ్గా చెప్పాడు.

"ఎన్నికలప్పుడు అన్ని పనులు చేస్తానని, ఏం చేయలేదని మా మీద ప్రచారం చేశారు కదా... ఇప్పుడు మీటింగ్‌లు పెట్టి వసూల్ చేస్తారా....?" నారాయణ ఆగేటట్లు లేదు.

"అవును. చెప్పినట్లు పనులు చేశాం.. ఎం.ఎల్.ఏ.తో మాట్లాడి నాలుగు రోడ్లు వేయించాం. కనబడట్లేదా..?" అధ్యక్షుడు ఊరుకుంటాడా మరి?

"మీ ఇంటి చుట్టూ వేయించుకున్నారు... మా వైపు రోడ్డు కోసం ఎన్నిసార్లు అడిగాం...?" మాజీ ఉపాధ్యక్షుడు లేచాడు. చిన్న మోస్తరు అసెంబ్లీ లాగానే ఉంది వ్యవహారం.. వాతావరణం...

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**

"మా మనుమడు ఆన్‌లైన్ క్లాసులు అని దినమంతా మొబైల్ పట్టుకునే ఉంటాడు.. కొద్దిగా బద్ధకం పోవాలని తీసుకువచ్చాను."
"అసోషియేషన్ బద్ధకాన్ని గుర్తుచేశారు, మీరు గొప్పవారు సార్.." మాజీ అధ్యక్షుడు చురక అంటించాడు.



"ప్లీజ్.. ప్లీజ్... ఇప్పుడు ఉన్న సమస్య గురించే మాట్లాడండి.. డబ్బులు లేకుండా ఈ పనే కాదు ఏ పనీ చేయలేం.. కాబట్టి సహకరించండి" కోశాధికారి బాధగా చెప్పాడు.

"వినాయక చవితి డబ్బులు ఉన్నాయిగా.. అవి ఖర్చు పెట్టవచ్చు కదా!" ఒక సభ్యుడు లేచి అన్నాడు.

"దేవుని డబ్బులు ముట్టరాదని తీర్మానం ఉంది.. ఆ అమౌంట్ వేరే దానికి ఖర్చు చేయరాదు" అన్నాడు కార్యదర్శి. "కాలనీ కోసం దేవుడు సహాయం చేయడా? తీర్మానం చేసింది మనమే కదా.. మారుద్దాం..' సభ్యుడు సూచన చేశాడు.

"అలా కుదరదు. మాటమాటకి తీర్మానం మార్చడం కుదరదు.. వినాయక చవితికి డబ్బులు ఇచ్చిన దాతలు అభ్యంతరం చెప్పవచ్చు" అధ్యక్షుడు క్లారిటీ ఇచ్చాడు.

"అసలు ఎస్టిమేషన్ వేశారా? ఎన్ని గుంతలు ఉన్నాయి.. ఎంత డబ్బు అవసరం అవుతుంది? తెలుసుకోవాలిగా.. ఊరికే చందాలు అంటే ఎవరిస్తారు.. గణేష్ చతుర్థికే నాలుగు సార్లు తిప్పు కుంటారు.. ఒక పద్ధతి ఉండాలిగా... ఎవరు నమ్ముతారు.." ఒక పెద్దమనిషి చాలా పద్ధతిగా చెప్పాడు.

"మీటింగ్ అయిన తరువాత వెళ్లి చూసి ఒక కమిటీ వేద్దామని అనుకున్నాము.. ఇప్పుడే వెళదాం పదండి... పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మీకు కూడా తెలుస్తుంది.. పదండి.. చూసి వచ్చాక మాట్లాడుకుందాం.." అధ్యక్షుడు అందర్నీ "పదండి" అంటూ లేపాడు...

అందరూ కలిసి ఒక దండులా కదిలారు.

కాలనీ అసోసియేషన్ వాళ్లు కలిసి వస్తున్నారంటే.. కాలనీ వాసులు భయపడతారు... మళ్లీ ఏం చెప్పి డబ్బులు అడుగుతారో... చాలామంది తలుపులు కూడా వేసుకుంటారు. చూస్తే వాళ్లతో కలిసి వెళ్లవలసి వస్తుందని.. చాలామంది సభ్యులు మీటింగులంటే తప్పించుకుంటారు. కొందరు మాత్రమే 'సంఘం'లో బాధ్యతతో వ్యవహరిస్తారు.

కాలనీ ప్రవేశం దగ్గర ఉన్న 'వెల్‌కం టూ గాంధీనగర్' బోర్డు దగ్గరకి చేరుకున్నారు. అక్కడి దృశ్యం చూసి అందరూ ఆశ్చర్యపోయారు.

ఒక వృద్ధుడు, ఒక పిల్లవాడు కలిసి అక్కడ ఉన్న గుంతలను పూడుస్తున్నారు. వాటిపైన మట్టి కప్పుతున్నారు. అది చూసిన అధ్యక్షుడు.. "ఎవర తను? ఎప్పుడూ చూడలేదు" అని కార్యదర్శిని మెల్లగా అడిగాడు. "రోడ్డు నెంబర్ 5లో కొత్తగా వచ్చాడు. రిటైర్డ్ టీచరట" కార్యదర్శి చెప్పాడు.

"నమస్కారం సార్! మీరు ఒక్కరే చేస్తున్నారు. మమ్మల్ని పిలిస్తే వచ్చేవాళ్లం కదా!" మాజీ అధ్యక్షుడు ముందే అవకాశాన్ని అందుకున్నాడు. తమ గ్రూప్‌లో కలిపేసుకోవచ్చునని.

"అందరికీ నమస్కారం.. చిన్న పనే కదా సార్! నిన్న సాయంత్రం చూసాను. రోడ్డు పక్కన కొన్ని రాళ్లు కూడా ఉన్నాయి.. ఇందులో వేసి మట్టి నింపాను. కొన్నిరోజుల వరకు ఉంటుంది. ఎవరూ పడి దెబ్బలు తగుల్చకోకుండా ఉంటారని, చిన్న ప్రయత్నం అంతే!" సంస్కారం నిండిన గొంతుతో చెప్పారు రిటైర్డ్ టీచర్.

"పెద్దలు, మీకు ఇబ్బంది ఎందుకు సార్? మేమున్నాం కదా! దీని గురించే జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకున్నాం. మున్సిపాలిటీ వాళ్లక్కూడా ఫిర్యాదు ఇచ్చాను" అధ్యక్షుల వారు తన 'గుంత' పూడ్చుకుంటున్నారు.

"ఫరవాలేదు సార్! నేను ఖాళీయే కదా.. ఏదో.." ఆ పెద్దాయన మాట తీరు, సంస్కారం అందర్నీ ఇబ్బంది పెడుతోంది. "చిన్నబాబుకు కష్టం కదా సార్!" కార్యదర్శి కూడా వంత పాడడం మొదలు పెట్టాడు.

"మా మనుమడు ఆన్‌లైన్ క్లాసులు అని దినమంతా మొబైల్ పట్టుకునే ఉంటాడు. కొద్దిగా బద్ధకం పోవాలని ఇలా తీసుకువచ్చాను."

"అసోసియేషన్ బద్ధకాన్ని గుర్తుచేశారు, మీరు గొప్పవారు సార్!" మాజీ అధ్యక్షుడు చురక అంటించాడు.

"అయ్యో, నా ఉద్దేశం అదికాదు. పిల్లలకు పనుల గురించి కాస్త చెప్పాలనే. అన్నీ పుస్తకాలు చెప్పవు కదా! రేపటి రోజున తను ఓ చోట ఇల్లు తీసుకుంటాడు కదా! అప్పుడు ఈ అనుభవం పనికి వస్తుంది. అన్ని సమస్యలు పైవారే తీర్చరు కదా! మనమూ కొన్ని పనులు చేసుకోవాలి" పంతులు క్లాస్ సమ్మగా అంటుకుంది అందరికి.

"మొత్తానికి గుంతలు మీరే పూడ్చి, ఇంటింటికీ తిరిగే పని అధ్యక్షుల వారికి తప్పించారు." మాజీ ఉపాధ్యక్షులు వదలడం లేదు.

"అంత పెద్ద మాటలెందుకు సార్! అందరూ ఉద్యోగాలు చేసుకొనే వారే కదా! ఎన్నో పనులు ఉంటాయి. మీరు చేసేవి మీరూ చేస్తారు." ఎవ్వరినీ బాధపెట్టడం మాస్టారుకు ఇష్టంలేదు. మాస్టారు ఎంత సౌమ్యంగా చెప్పినా అధ్యక్షులు, మాజీ అధ్యక్షుల మధ్య వాగ్యుద్ధం ఆగడం లేదు.

కాలనీలో మెంబర్స్ వెల్‌ఫేర్ కంటే ఈ మాటల యుద్ధమే తీవ్రంగా ఉంది.

దేవుడా! కాలనీ గుంతలు మాస్టారు పూడ్చాడు.. మరి, మనుషుల మనసులలోని గుంతలు ఎప్పుడు పూడుస్తావో...? ★



**భారత మహిళా హాకీలోకి ఉత్తరప్రదేశ్‌లోని నిరుపేద కుటుంబం నుంచి ఓ మెరుపుతీగ దూసుకొచ్చింది. దక్షిణాఫ్రికా వేదికగా ముగిసిన 2022 ప్రపంచ జూనియర్ మహిళల హాకీలో ప్రకంపనలు సృష్టించింది. ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారిణి అవార్డు గెలుచుకొని దేశానికే గర్వకారణంగా నిలిచింది. 18 ఏళ్ల వయసులోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ముంతాజ్ జీవితం వడ్డించిన విస్తరి ఏమాత్రం కాదు....**



# వారేవ్వా! ముంతాజ్!

భారత హాకీతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అవినాభావ సంబంధం ఉంది. పురుషుల, మహిళల విభాగాలలో ఎందరో గొప్పగొప్ప క్రీడాకారులను అందించిన ఘనత ఉంది. ఘనచరిత్ర, పేదరికం కలిసి సహజీవనం చేసే దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ నుంచి అంతర్జాతీయ మహిళా హాకీ తెరమీదకు వచ్చిన ముంతాజ్ ఖాన్ గురించే ఇప్పుడు అందరూ చర్చించుకొంటున్నారు.

**పేదరికాన్ని జయించి... కష్టాలు అధిగమించి...**

ఒలింపిక్స్‌లో మన దేశానికి ఎనిమిది బంగారు పతకాలు సంపాదించిపెట్టిన భారత హాకీ క్రీడలో ఓ వెలుగు వెలిగిన చాంపియన్ క్రీడాకారుల కథలు, వెతలు ఒకే తీరుగా ఉంటాయి. అయితే నవతరం యువతి ముంతాజ్ జీవితమూ దానికి భిన్నమైనది ఏమాత్రం కాదు. లక్నో నగరంలోని తోప్ కానా బజార్ ప్రాంతంలో నివసించే తొమ్మిదిమంది సభ్యుల ఓ నిరుపేద కుటుంబంలో నాలుగో సంతానమే ముంతాజ్ ఖాన్. ఆమె తల్లిదండ్రులు హఫీజ్ ఖాన్, కైజర్ జహాన్ తమ కుటుంబాన్ని పోషించడానికి కూరగాయల బండినే నమ్ముకొన్నారు.

రెండుపూటలా కడుపునిండా భోజనం లేకున్నా తన ఆరుగురు తోబుట్టువులతో కలిసి పెరిగిన ముంతాజ్‌కు బాల్యం నుంచి ఆటలంటే చెప్పలేని ఇష్టం. వీధివీధి తిరుగుతూ కూరగాయలు అమ్మే తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూనే పదేళ్ల వయసులోనే హాకీస్టిక్ చేతబట్టింది.

**రహస్యంగా హాకీ సాధన...**

హాకీ ఫీల్డ్‌లో ముంతాజ్ మెరుపువేగంతో పరుగెడుతూ స్టిక్‌తో బంతిని నియంత్రించిన తీరు చూసిన అక్కడి శిక్షకుడు ముచ్చట పడిపోయారు. అమ్మానాన్నలకు తెలియకుండా రహస్యంగా సాధన చేస్తూ వచ్చిన ముంతాజ్‌కు లక్నోలోని కేడీసింగ్ బాబు స్టేడియంలోని స్పోర్ట్స్ హాస్టల్‌లో చేరే అవకాశం వచ్చింది. అయితే అమ్మానాన్నలు తీవ్రంగా నిరుత్సాహపరచినా...తన అక్క ప్రోద్భలంతో దరఖాస్తు పూర్తి చేసి... హాస్టల్‌లో ప్రవేశం సంపాదించింది. ఓవైపు చదువు, మరోవైపు హాకీలో సాధన చేయటంలో ముంతాజ్ సఫలమయ్యింది.

స్పోర్ట్స్ హాస్టల్ జీవితం పదేళ్ల చిన్నారిలో పట్టుదలను పెంచింది. హాకీ ఆటలో రాణించాలన్న తపన ముందుకు తీసుకువెళ్లింది. కొద్దిమాసాల శిక్షణతోనే ఉత్తరప్రదేశ్ సబ్ జూనియర్ జట్టులో చోటు సంపాదించింది.

సబ్ జూనియర్ స్థాయిలో సత్తా చాటుకోడం ద్వారా యూపీ జూనియర్ జట్టులో కీలక సభ్యురాలిగా మారిపోయింది. చత్తిస్ ఘడ్ వేదికగా జరిగిన 2014 జూనియర్ నేషనల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కినా వయసు తక్కువంటూ ముంతాజ్‌ను పక్కనపెట్టారు. అయినా నిరాశ పడకుండా తన సాధన కొనసాగించింది.

2017లో నిర్వహించిన జాతీయ జూనియర్ శిక్షణ శిబిరంలో పాల్గొనడం ద్వారా ముంతాజ్ తన ఆటకు మరింత పదును పెట్టుకొంది.



**బంగారుపతకంతో బోణీ..**

2018లో జరిగిన ప్రపంచ యువజన ఒలింపిక్స్‌లో భాగంగా నిర్వహించిన హాకీ (ఫైవ్-ఏ- సైడ్)లో బంగారు పతకం సాధించడంతో ముంతాజ్ జీవితమే మారిపోయింది.



క్రీడా కృష్ణ, 84668 64969

తమ కూతురు సాధించిన ఘనతను చూసి కుటుంబసభ్యులు మురిసిపోయారు.

దక్షిణాఫ్రికాలోని పోచెఫ్స్ట్రూమ్ వేదికగా జరిగిన 2022 ప్రపంచ జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనే అవకాశం ముంతాజ్‌కు దక్కింది. సెమీ ఫైనల్లో చోటు కోసం జరిగిన పోటీలో దక్షిణ కొరియాను 3-0తో చిత్తు చేయడంలో ముంతాజ్ ప్రధానపాత్ర వహించింది.

కాంస్య పతకం కోసం ఇంగ్లండ్‌తో జరిగిన పోరులో ముంతాజ్ రెండుగోల్స్ సాధించినా భారత్‌కు 2-5 తో ఓటమి తప్పలేదు. భారత్ నాలుగోస్థానంతో సరిపెట్టుకొన్నా ముంతాజ్‌కు అత్యుత్తమ ప్లేయర్ అవార్డు దక్కింది.

రానున్న రోజుల్లో ముంతాజ్ ఇదే జోరు కొనసాగించగలిగితే.. భారత సీనియర్ జట్టులో చోటుతో పాటు.. ఇండియన్ రైల్వేస్‌లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించడం ఖాయంగా కనిపిస్తోంది.

తన ఉద్యోగంతో తొమ్మిదిమంది సభ్యుల తమ కుటుంబకష్టాలు తీరిపోవాలని కోరుకొంటున్న ముంతాజ్ లక్ష్యం నెరవేరాలని కోరుకొందాం.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# ఉద్దానంలో హైందవ శంఖారావం



**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్‌కి ఈశాన్యంలో ఉన్న ఉద్దానంలో సంఘం ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా ఏప్రిల్ 24న కవిటి ఖండ (కవిటి, ఇచ్ఛాపురం మండలాలు) మహా సాంఘిక్ హైందవ శంఖారావం పేరుతో జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో 1378 గణవేశ్‌ధారీ స్వయం సేవకులు పాల్గొన్నారు. రెండు మండలాలకు సంబంధించిన 33 పంచాయితీలలోని 120 గ్రామాల నుండి 1248 గణవేశ్‌ధారీ స్వయంసేవకులు పాల్గొన్నారు. ముఖ్యంగా కాపాసుకుద్ధి నుండి 200కి పైగా, సోన్నాపురం (ఒరిస్సా రాష్ట్రం), కొత్తపాలెం గ్రామాల నుండి 100కి పైగా, మరో 5 గ్రామాల నుండి 50కి పైగా, 10 గ్రామాల నుండి 25-50 మంది, సోంపేట, కంచిలి, పలాస, ఇతర ప్రాంతాల నుండి 130 మంది చొప్పున స్వయంసేవకులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డి.ఎస్.పి. ఎస్.వి.వి. ప్రసాదరావు, ప్రముఖ వ్యాపారవేత్త ఎం. గవరయ్య, పాల్గొన్నారు. ముఖ్య వక్తగా ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో దేశ రక్షణ కోసం హిందూ సంఘటన అత్యావశ్యకం అని తెలిపారు. హిందువుల ఐక్యతే సర్వ మానవాళి శ్రేయస్సును నిర్ణయిస్తుందని ఉద్ఘాటించారు. చిన్న చిన్న దోషాలను సరి చేసుకుంటూ హిందు సమాజాన్ని జాగృతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క హిందువుపై ఉన్నదని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ.డా॥ బి. అశోక్ బాబు, మండల నాయకులు కడియాల ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు హాజరయ్యారు. సంఘ జ్యేష్ఠ కార్యకర్తలు గొనప దాసప్ప, బల్లెడ కృష్ణారావు, విభాగ్ సంఘచాలక్ డి.వి.వి. కృష్ణంరాజు, విభాగ్ కార్యవాహ కె.వి. రమణ, సహ కార్యవాహ డి.వి. రమణమూర్తి, జిల్లా సంఘచాలక్ పి.వి రమణమూర్తి, జిల్లా కార్యవాహ కె. లింగరాజు, ఇతర సంఘ పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, రైతులు కుటుంబాలతో పాల్గొనడం విశేషం. ★

# సేవికా సమితి - ప్రశిక్షణ

**కామారెడ్డి :** రాష్ట్ర సేవికా సమితి ప్రారంభిక్ శిక్షావర్గ ఏప్రిల్ 25 నుండి ప్రారంభమై మే 01 వరకు కామారెడ్డిలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ వర్గలో కామారెడ్డి, ఇందూర్, జగిత్యాల జిల్లాల నుండి 186 మంది సేవికలు పాల్గొన్నారు. శ్రీమతి శ్రీపాద రాధ (ప్రాంత కార్యవాహిక), సింధూ దీది, ప్రచారిక (ప్రాంత సంపర్క్ ప్రముఖ్), ఉమా (ప్రాంత సేవా ప్రముఖ్) కాంచన (ప్రాంత తరుణి ప్రముఖ్) వర్గలో మార్గదర్శనం చేశారు. ముగింపు కార్యక్రమంలో సేవికలు వివిధ శారీరక అంశాలను ప్రదర్శన చేశారు ★






# శిశుమందిర్ విద్యార్థికి అంతర్జాతీయ ఖ్యాతి






**కరీనగర్ :** కరీనగర్‌కు చెందిన రఘు సాగి శిశుమందిర్‌కే ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిపెట్టాడు. ఎందరో మహామహులు సైతం ఫోర్బ్స్ సీఐవో జాబితాలో స్థానం దక్కించు కోవడం చాలా కష్టం. అలాంటిది రఘు సాగి ఆ ఘనత సాధించి అంతర్జాతీయంగా తాను విద్యనభ్యసించిన శిశుమందిరానికి వన్నె తెచ్చాడు. రఘు సాగి తన ప్రాథమిక విద్యను వరంగల్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో పూర్తి చేసి, జగిత్యాలలోని గీతా విద్యాలయం (సరస్వతి శిశుమందిర్ అనుబంధం)లో హైస్కూల్ విద్యను పూర్తిచేశారు. ★

# సేవాభారతి ఆధ్వర్యంలో ఉచిత టెట్ శిక్షణ తరగతులు




**ఇందూరు/కామారెడ్డి :** టెట్ పరీక్ష రాసే అభ్యర్థులకి ఉచిత శిక్షణ తరగతులను ఏప్రిల్ 25న ఇందూరులో, మే 1న కామారెడ్డిలో సేవాభారతి ప్రారంభించింది.

మోడ్రన్ స్కూల్ కార్యదర్శి సాయిప్రసాద్ ఇందూరు కార్యక్రమానికి, జిల్లా సంఘచాలక్ బొడ్డు శంకర్ కామారెడ్డి జిల్లా శిక్షణా తరగతుల ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న నగర సంఘచాలక్ కొమిరెడ్డి స్వామి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణలు, శిక్షణ ఇచ్చే అధ్యాపకులు తమ కాలంలో లేవని ఈరోజు సేవాభారతి వల్ల ఎంతో అనుభవం కలిగిన గొప్ప గురువుల ద్వారా అభ్యర్థులకు చక్కని సదవ కాశం కలుగుతున్నదని నిర్వహణ చేస్తున్న సేవా భారతి బృందాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ్ వాసు, విభాగ్ సేవా ప్రముఖ్ వంగల వేణుగోపాల్, సేవా భారతి కార్యదర్శి రచ్చ తిరుపతి, ఇప్పకాయల సుద ర్శన్ శిక్షణా తరగతుల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇందూరు జిల్లా శిక్షణ కేంద్రంలో 160 మంది, కామారెడ్డి జిల్లా శిక్షణ కేంద్రంలో 150 మంది అభ్యర్థులు రోజూ శిక్షణ పొందుతున్నారు. 40 రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణలో జిల్లాలోని అపార అనుభవం కలిగిన ప్రభుత్వ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వ నున్నారు. ★






## తెలుసుకుందాం

# చిలుకూరు బాలాజీ దేవాలయం

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామంలో ఉంది. బాలాజీ వెంకటేశ్వరుని అనేక నామాల్లో ఒకటి. ఈ ఆలయం పెద్ద ఆర్భాటాలు లేకుండా, సాదా సీదాగా ఉంటుంది. భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకొంటారు. ఇక్కడ మొక్కుకుంటే వీసా తొందరగా వస్తుందని చాలామంది నమ్మకం. అందుకే ఇక్కడి బాలాజీని వీసా బాలాజీ అని కూడా పిలుస్తారు. ఇక్కడ ప్రదక్షిణలు చేయడం ఒక ముఖ్య ఆచారం. భక్తులు మొదటిసారి వచ్చినప్పుడు పదకొండు సార్లు ప్రదక్షిణలు చేస్తారు. తమ కోరికలు తీరిన తరువాత ఇంకోసారి వచ్చి 108 సార్లు ప్రదక్షిణలు చేసి, తమ మొక్కు తీర్చుకొంటారు.



## కథ

# తల్లి కోసం

దండకారణ్యం అడవులలో ఒక తెల్ల ఏనుగు ఉండేది. అది చాలా ఉత్తమ గుణాలు గల ఏనుగు. ఆ ఏనుగు తల్లి ఉండేది. దానికి కళ్లు కనిపించేవి కాదు. ఆ తెల్ల ఏనుగు తన తల్లిని చాలా బాగా చూసుకునేది. అరణ్యమంతా తిరిగి రుచికరమైన పళ్లను తెచ్చి తల్లికి ఇచ్చేది. అన్ని రకాల సేవలు చేసేది.

ఒకనాడు తెల్ల ఏనుగు ఆహారం కోసం వెళ్లినపుడు దానికి మానవుడి ఏడుపు వినిపించింది. తెల్ల ఏనుగు ఆ మనిషి వద్దకు వెళ్లి కారణం అడిగింది. అప్పుడు ఆ మానవుడు, “నేను ఈ అడవిలో దారి తప్పి ఇటుగా వచ్చాను. మూడు రోజులుగా తిరుగుతూ ఉన్నా నేను వెళ్లాల్సిన దారి తెలియడం లేదు” అన్నాడు. అప్పుడు ఏనుగు మనిషి అడవి చివరన ఉన్న అతని గ్రామం వరకు దారి చూపించింది. మనిషి ఊరికి వెళ్లగా అక్కడ రాజ భటుడు “రాజుగారి ఏనుగు మరణించింది. ఒక అపురూపమైన, రాజుగారికి యోగ్యమయ్యే ఏనుగును ఎవరు చూపిస్తారో వాళ్లకి బహుమతి ఇస్తారు” అని ప్రకటించడం విన్నాడు. తెల్ల ఏనుగు జాడ తెలుసుకున్నాడు కాబట్టి బహుమతికి ఆశపడి,



## పద్యం

తెలియని మనుజుని సుఖముగ
తెలుపం దగు, సఖతరముగ తెలుపగ వచ్చున్
దెలిసిన వానిన్ తెలిసియు
తెలియనినరు దెల్ప బ్రహ్మదేవుని వశమే

**భావం :** ఏమీ తెలియని వానికి సులభంగా తెలుపవచ్చు. చక్కగా తెలిసిన వానికి సమాధానం చెప్పుటా మరింత సులభం. అల్పజ్ఞానంతో తనకు అన్నీ తెలుసునని గర్వపడే వానిని సృష్టికర్త అయిన బ్రహ్మ కూడా రంజింపజేయలేడు.

## శ్లోకం

సతాం ధనం సాధుభిరేవ భుజ్యతే
దురాత్మభిర్దుశ్చరితాత్మనాం ధనమ్।
శుకాదయశ్చూతఫలాని భుంజతే
భవంతి నింబాః ఖలు కాకభోజనాః॥

**భావం :** మంచివారి ధనం సత్పురుషులకు ఉపకరిస్తుంది. దురాత్ముల ధనం దుశ్చరితులకు పనికొస్తుంది. ఎలాగంటే మామిడిపండ్లను చిలుకలు తింటాయి. వేపపండ్లను కాకులు తింటాయి.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఆరోగ్యమే | ప్రాణదానం |
| తులసి | వైద్యశాల |
| వంటిల్లే | మాధవ సేవ |
| రక్తదానం | మహా భాగ్యము |
| మానవ సేవయే | మన ఆరోగ్య దేవత |

సమాధానాలు : ఆరోగ్యమే–మహా భాగ్యము; తులసి–మన ఆరోగ్య దేవత; వంటిల్లే–వైద్యశాల; రక్తదానం–ప్రాణదానం; మానవ సేవయే–మాధవ సేవ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### తల్లాప్రగడ ప్రకాశరాయుడు

పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు గ్రామంలో జన్మించాడు. ఆయన ఒక భారతీయ సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, రచయిత. అతను ప్రముఖ గాంధేయవాది, బ్రహ్మోయిజం విశిష్ట ఘాత. ప్రకాశరాయుడు అత్యున్నత స్వీయత్యాగం, వ్యక్తిగత నిబద్ధత, నిశ్శబ్ద సామర్థ్యం, ప్రచారధోరణిని (దర్పం) నివారించాలనే ఆశయంతో జీవించారు.



(1893 ఏప్రిల్-1988 ఫిబ్రవరి)

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అత్యంత లోతైన సరస్సు?
2. టిబెట్ సమీపంలో ఏది ఉద్భవించింది?
3. భారతదేశంలో అత్యంత వేగవంతమైన రైలు ఏది?
4. ఇటీవల తెలంగాణలో ప్రపంచ వారసత్వ హోదా పొందిన దేవాలయం?

సమాధానాలు : 1. బైకాల్ సరస్సు, 2. బ్రహ్మపుత్ర, 3. గతిమాన్ ఎక్స్‌ప్రెస్, 4. రామప్ప దేవాలయం.

## మెదడుకు మేత

గోడమీది బొమ్మ,
గొలుసుల బొమ్మ,
వచ్చి పోయేవారికి
వడ్డించు బొమ్మ

జవాబు: తేలు



రాజభటులకు సమాచారం అందించాడు. వారు ఆ తెల్ల ఏనుగును వలవేసి పట్టారు. రాజధాని నగరానికి తెచ్చారు. ఆ ఏనుగుకు ఎంతో మర్యాద చేశారు. పుష్పాలతో అలంకరించారు.

గొప్ప గొప్ప ఫలాలు పెట్టారు కాని ఆ తెల్ల ఏనుగు ఒక్కదానిని కూడా ముట్టుకోలేదు. తన గుడ్డి తల్లిని ఎవరు చూసుకుంటారు? అని బాధపడింది. 'ఏనుగు ఏమీ తినడం లేదు' అనే సమాచారం రాజుగారికి అందింది. రాజుగారే స్వయంగా వచ్చి ఏనుగును పలకరించాడు. అప్పుడు ఏనుగు "నాకు ఈ రాజ భోగాలు వద్దు, అడవిలో నా తల్లి ఉంది. నా తల్లిని చూసుకోవడంలో నాకు సుఖముంటుంది" అని చెప్పింది.

ఏనుగు మాటలు విని రాజు కరిగిపోయాడు. వెంటనే తెల్ల ఏనుగును మరలా అడవికి పంపే ఏర్పాటుచేశాడు. తెల్ల ఏనుగు తన తల్లికి సేవలు చేస్తూ హాయిగా అడవిలో ఉండిపోయింది. ★

## మంచిమాట

ఇవ్వడం నేర్చుకో..
తీసుకోవడం కాదు..
సేవ అలవర్చుకో..
పెత్తనం కాదు..

– రామకృష్ణ పరమహంస



# వారఫలాలు

09-15 మే 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ముఖ్యమైన కార్యక్రమాలు సమయానికి పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. ఆశించిన రాబడి దక్కి అవసరాలు తీరతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రశాంతంగా గడిచిపోతుంది. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు అనూహ్య విజయాలు కలిగే అవకాశం. 10,11 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. దూర ప్రయాణాలు. శివస్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కుతాయి. ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. పరిచయాలు మరింత పెరుగుతాయి. భూవివాదాలు పరిష్కార దశకు చేరతాయి. సోదరులతో సఖ్యత నెలకొంటుంది. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్య సమస్యలు. లక్ష్మీ నృసింహస్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

మీ నిర్ణయాలు కుటుంబసభ్యులు వ్యతిరేకిస్తారు. తరచూ ప్రయాణాలు సంభవం. విద్య,ఉద్యోగావకాశాలు నిరాశ పరుస్తాయి. దూరపు బంధువులను కలుసుకుంటారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. భూవివాదాలు కొంత గందరగోళంగా మారవచ్చు. స్వల్ప ఆరోగ్య సమస్యలు. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, కళాకారులకు ఒత్తిడులు తప్పవు. 11,12 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలబ్ధి. ఆంజనేయ దండకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కొత్త వ్యక్తులతో పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. సమాజసేవలో భాగస్వాములవుతారు. వాహన యోగం. అందరిలోనూ ప్రత్యేక గౌరవం పొందుతారు. వ్యాపారులు అనుకున్న లాభాలు దక్కించుకుంటారు. ఉద్యోగులకు సమర్థతను నిరూపించుకుంటారు. రచయితలకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 14,15 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. ఈశ్వరారాధన మంచిది.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ద్విగుణీకృత ఉత్సాహంతో ముందడుగు వేసి విజయాలు సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. వ్యాపారస్తులు పెట్టుబడులు అందుకుంటారు. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు విదేశీ పర్యటనలు. 9,10 తేదీల్లో మానసిక అశాంతి. ఆరోగ్యభంగం. ఆదిత్య హృదయం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. కొన్ని సమస్యలను నేర్పు, ఓర్పుతో పరిష్కరించుకుంటారు. వివాహయత్నాలు కొలిక్కి వస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేసే వీలుంది. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రోత్సాహం. 14,15 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

అనుకున్న ఆదాయం సమకూరుతుంది. అయితే ఖర్చులు కూడా పెరుగుతాయి. నిరుద్యోగుల ప్రయత్నాలు కొంతమేర ఫలిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు అందుతాయి. 13,14 తేదీల్లో ప్రయాణాలు వాయిదా వేస్తారు. కష్టమే తప్పితే ఫలితం కనిపించదు. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

పట్టుదల, నేర్పుతో ఎంతటి కార్యాన్నైనా చక్కదిద్దుతారు. ఆశించిన రాబడి పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు క్రమేపీ తొలగుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో మరింత అనుకూల పరిస్థితులు. రాజకీయవేత్తలు, కళాకారులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. శారీరక రుగ్మతలు. శ్రీరామరక్షాస్తోత్రం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. చిన్ననాటి స్నేహితులతో కష్టసుఖాలు పంచుకుంటారు. సమయానుసారం నిర్ణయాలు తీసుకుని అందర్నీ ఆశ్చర్యపరుస్తారు. వ్యాపారులు మరింత ఉత్సాహవంతంగా ముందుకు సాగుతారు. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. 10,11 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్యసమస్యలు. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. వాహనాలు, భవనాలు కొనుగోలు ప్రయత్నాలు కలసివస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు హోదాలు రాగలవు. ఉద్యోగులకు కొన్ని సమస్యల నుంచి ఊరట లభిస్తుంది. కళాకారులు, క్రీడాకారులకు శుభవార్తలు అందుతాయి. 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు క్రమేపీ తొలగుతాయి. పరిచయాలు విస్తృతమవుతాయి. వాహనాలు, భూములు కొంటారు. ఉద్యోగులు ప్రమోషన్లతో ఉత్సాహంగా గడుపుతారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, కళాకారులకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 14,15 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధువులతో విభేదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

అనుకున్న కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కాగలవు. ఆప్తుల సలహాలు పొంది ముందడుగు వేస్తారు. ఆస్తుల వ్యవహారాలలో సమస్యలు తీరి లబ్ధి పొందుతారు. ఆదాయానికి మించి ఖర్చులు తప్పకపోవచ్చు. విద్యార్థులకు ఊరటనిచ్చే ప్రకటన రావచ్చు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారస్తులకు లాభాలు సంతృప్తినిస్తాయి. 9,10 తేదీల్లో దుబారా వ్యయం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి. ★

# పదరసం-365

## ఆధారాలు

**అడ్డం**

1. మీ చేతుల్లోని, మీరు చూస్తున్న పత్రికే! (3)
3. పెద్ద, అధికము, గరిమ (2)
4. దిన, వార, పక్ష, మాసాలుగా ఉంటూ అక్షరప్రియుల నలరించేది (3)
6. స్నేహితుడు, దోస్త్ (3)
7. ఛాయ (2)
8. అడవిలో సింహం, పులి నివసించే స్థలం (2)
10. శివుడు, మన్మథుడు (3)
12. సూర్యుడు (2)
14. పరిమళము (2)
15. ఇందులో ఓడిపోయిన ప్రత్యర్థి ముందు అవమానం (4)
18. వెళ్లుట, శకరహిత శకటిక (2)
20. ఉరిశిక్ష అమలు పరచువాడు (3)
22. ఉప్పు సైంధవందీ ఉంటుంది (3)
24. బాపువలె పేరొందిన ఓ తెలుగు చిత్రకారుడు. తనూ లేడు! (2)
27. అటునుంచి ఉద్యానవనం (2)
28. మశకము అటుగా వచ్చింది (2)
30. శతము (2)
32. తుహినము (2)
34. లక్ష్మి (2)
36. హత్య చేయబడినప్పుడు ఒక్కోసారి పొదల్లో దొరికేది (2)
38. తమిళంలో మంచినీరు తన్నడంతో సంబంధం లేదు స్మీ! (3)
39. మన్మథపత్ని (2)
40. కవిత్వం (3)

**నిలువు :**

1. ఇందిరాగాంధీ కాలంలో బ్యాంకులకు జరిగింది (3)
2. చీకటి (4)
4. ఎండా వానలు రెంటికీ రక్షణకు ఉపయుక్తమయ్యేది (3)
4. సూర్యాస్తమయ దిశ (4)
5. నాగమాత (3)
9. నాగలి (3)
10. ఈ గోపాలకృష్ణయ్య అచ్చమైన స్వచ్ఛమైన రాజకీయ దురుధరునిగా ఖ్యాతికెక్కిన వారు (4)
11. తలక్రిందయిన ఫలము (2)
13. వేశ్య, విటురాలు (2)
14. తండ్రి తండ్రయినా, తల్లి తండ్రయినా వరుసకిదే! (2)
16. భూతము (2)
17. తడబడుచు మాట్లాడు వ్యాధి (2)
19. మొల, నడుము (2)
21. ఉపశాఖ (3)
23. తడబడిన తోరణం (3)
25. పలుచనిది (2)
26. నాగచైతన్య నుండి విడిపోయిందంటున్న హిరోయిన్ ఓ బేబి (3)
29. ఉల్లిది, రవ్వది, మసాలది ఏదయినా తినేదే! (2)
31. సుగుధ పత్రం (3)
33. ఆడపిల్లలు సెల్వార్ కమిజ్‌ల మీద మెడలో ధరించేది (2)
35. యంత్రము (2)
37. నెపము (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | | ✠ | 4 | | 5 |
| | ✠ | 6 | | | ✠ | 7 | | ✠ | |
| | ✠ | | ✠ | 8 | 9 | ✠ | | ✠ | |
| ✠ | 10 | | 11 | ✠ | | ✠ | 12 | 13 | ✠ |
| 14 | | ✠ | 15 | 16 | | 17 | ✠ | 18 | 19 |
| 20 | | 21 | ✠ | | ✠ | | ✠ | ✠ | |
| ✠ | 22 | | 23 | ✠ | ✠ | ✠ | 24 | 25 | ✠ |
| 26 | ✠ | 27 | | ✠ | 28 | 29 | ✠ | 30 | 31 |
| 32 | 33 | ✠ | 34 | 35 | ✠ | 36 | 37 | ✠ | |
| 38 | | | ✠ | 39 | | ✠ | 40 | | |

**పదరసం – 365**

పేరు : ..............................................................................................

చిరునామా:..............................................................................................

..............................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 మే 23 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 361 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 ఉ | గా | 2 ది | ✠ | 3 వే | ప | ✠ | 4 ప | చ్చ | 5 డి |
| న్న | ✠ | 6 రి | బ్బ | ను | ✠ | 7 ఏ | ను | ✠ | మ |
| తి | ✠ | సె | ✠ | 8 త | 9 అ | వం | పు | ✠ | ము |
| ✠ | 10 ది | న | 11 ము | ✠ | హ | ✠ | 12 న | 13 గ | ✠ |
| 14 బా | న | ✠ | 15 ని | 16 వా | రి | 17 త | ✠ | 18 ద | 19 యు |
| 20 కా | మ | 21 న | ✠ | క్కు | ✠ | న్యి | ✠ | ✠ | త్వం |
| ✠ | 22 డీ | మ | 23 ర | ✠ | ✠ | ✠ | 24 శో | 25 భ | ✠ |
| 26 ఆ | ✠ | 27 కం | ప | ✠ | 28 మై | 29 నా | ✠ | 30 వా | 31 న |
| 32 మ | 33 గ | ✠ | 34 ము | 35 ది | ✠ | 36 నా | 37 తి | ✠ | వ |
| 38 ని | తం | బం | ✠ | 39 శ | శి | ✠ | 40 కో | కి | ల |

**విజేతలు:** సి.గిరిజా శంకరరావు, ఎ.వి.ఎస్.శాస్త్రి, బి.ఇందు శేఖర్–హైదరాబాద్, వి.రామలింగాచారి, వి.శివలాస్య–యాదగిరిగుట్ట, వి.పద్మరంగనాథ్–నిజామాబాద్, పి.సీతా మహాలక్ష్మి, కె.అల్లీరాణి–తిరుపతి, జి.ఆదినారాయణరెడ్డి–కడప, ఎస్.లక్ష్మీదేవి–కర్నూలు, డా॥బి.ధన్వంతరి–మచిలీపట్నం, టి.వెంకాయమ్మ–ఒంగోలు, ఎన్.సుభాష్ చంద్రబోస్–విశాఖపట్నం, జి.రవీంద్ర–చిత్తూరు, సి.హెచ్.దేవలక్ష్మి–నిర్మల్, యు.శ్రీలక్ష్మీనాగజ్యోతి, టి.పి.సుబ్రహ్మణ్యశర్మ–నెల్లూరు, కె.కాంతామణి–భువనేశ్వర్, వి.భాస్కరయ్య–చెన్నై, రవిశంకర్–బెంగుళూరు.

**బహుమతి పొందిన విజేత: రవిశంకర్-బెంగుళూరు.**




అరుణ

కమ్యూనిజం, నక్సలిజం అనేవి ఇవాళ అవుట్ డేటెడ్ అనే విషయం అందరూ అంగీకరించేదే. ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ అన్నట్టుగా ఆ సిద్ధాంతాలను వెండితెరపై చూపించి, మురిసిపోయే ప్రయత్నం చేస్తున్నారు కొందరు దర్శకులు. చిరంజీవి, రామ్‌చరణ్ నటించిన 'ఆచార్య' చిత్ర దర్శకుడు కొరటాల శివ సైతం ఇప్పుడు ఆ జాబితాలో చేరాడు. ధర్మస్థలి అనే ప్రాంతంలో అధర్మం చోటు చేసుకున్నప్పుడు నక్సలైట్ నాయకుడు 'ఆచార్య' వచ్చి ఎలా ధర్మసంస్థాపన చేశాడన్నది ఈ చిత్ర కథ. దేశం, ధర్మం అంటే పట్టని నక్సలైట్లకు భుజకీర్తులు తగిలించి, తరించే పనిచేశాడు కొరటాల శివ. దాంతో ఇది మెగాభిమానులనే కాదు, సగటు సినీ ప్రేక్షకుడిని సైతం మెప్పించలేకపోయింది.



# అభిమానుల ఆశలపై నీళ్లు చల్లిన ఆచార్య

కథ విషయానికి వస్తే జీవధార నదికి ఓవైపున పాదఘట్టమనే అటవీ ప్రాంతం ఉంటుంది. మరో వైపును ధర్మస్థలి వుంటుంది. అందులో కొలువైన ఘట్టమ్మ తల్లి, వనమూలికలకు నెలవైన పాదఘట్టాన్ని దుర్మార్గుల పరం కాకుండా కాపాడుతుందని అక్కడి గిరిజనుల నమ్మకం. దాదాపు ఎనిమిది వందల సంవత్సరాలుగా వారు ఆ ప్రాంతంలోనే నివాస ముంటూ, మూలికా వైద్యం చేస్తూ జీవితాన్ని గడుపుతుంటారు. టెంపుల్ టౌన్ అయిన ధర్మస్థలిని తన హస్తగతం చేసుకోవడానికి స్థానికుడైన బసవ (సోనూసూద్) కొంతకాలంగా ప్రయత్నిస్తుంటాడు. అతని ప్రయత్నాలకు అక్కడి గురుకుల విద్యార్థి సిద్ధా (రామ్‌చరణ్) అడ్డుపడుతుంటాడు. అలానే పాద ఘట్టం అటవీ ప్రాంతంలోని భూగర్భ ఖనిజాలపై కన్నేసిన రాథోడ్ (విష్ణు సేన్ గుప్తా) ఎలాగైనా అక్కడి గిరిజనులను బయటకు పంపేసి ఆ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తుంటాడు. ఈ క్రమంలో సిద్ధా అడ్డును వారు తొలగించేస్తారు. ఇక తమకు ఎవరూ అడ్డులేరని భావించి, విర్రవీగుతుండగా, ఆచార్య (చిరంజీవి) ధర్మస్థలిలోకి అడుగుపెడతాడు. బసవ మనుషులు చేసే అమానుషాలకు చెక్ పెడతాడు. అతని గురించి ఆరా తీసిన వారికి సిద్ధా (రామ్‌చరణ్) కోరిక మేరకు ఆచార్య ఇక్కడకు వచ్చాడని తెలుస్తుంది. అసలు సిద్ధా ఏమైపోయాడు? అతనికి ఆచార్యకు ఏమిటీ సంబంధం? ఈ ప్రాంతాన్ని కాపాడటానికి వారెందుకు ప్రయత్నించారు? అనేది మిగతా కథ.

అడవుల్లో ఉండే నక్సలైట్లు వాటినే దోచు కుంటూ, అక్కడ ఉండే గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో చంపేస్తున్నారు. అలానే గిరిజనులు చేసుకునే ప్రతి వ్యాపారంలోనూ వాటాలు డిమాండ్ చేస్తున్నారు. ఎవరైనా బయటి వ్యక్తి అడవుల్లోకి వ్యాపార నిమిత్తం అడుగుపెడితే, పర్మిషన్స్ రూపంలో నయానభయానా కోట్ల రూపాయలు దండుకుంటు న్నారు. అడవులను సొంత ఆస్తులుగా భావించి, నక్సలైట్లు చేస్తున్న ఆగడాలకు అంతులేదు. అయితే ఇప్పుడు అది తగ్గింది. అలాంటి నక్సలైట్లను గిరిజన సానుభూతి పరులుగానూ, వారి సహాయకులుగానూ తెర మీద చూపించడం ఒక వింత. అది సరిపోదన్న ట్టుగా ధర్మమంటే, దేశమంటే పట్టని నక్సలైట్లు ధర్మస్థలి అనే ప్రాంతంలో అన్యాయం జరిగితే అక్కడకు వచ్చి ధర్మాన్ని కాపాడినట్టు చూపించడం మరో వింత. ఇలాంటి వింతలను వెండితెరపై చిత్రాతిచిత్రంగా దర్శకుడు ఆవిష్కరించడంతో జనం అర్థంకాక అయోమయానికి గురవుతున్నారు.

నిజంగా ఓ ధర్మక్షేత్రంలో అన్యాయం జరిగితేనో, గిరిజన ప్రాంతం అక్రమార్కుల కబ్జాలోకి వెళ్ళిపోతుం టేనో నక్సలైటే వచ్చి కాపాడినట్టు చూపించాల్సిన పనిలేదు. ఏ సాధారణ పౌరుడిగానైనా నాయకుడిగా చూపించవచ్చు. అలా చేసి ఉంటే... హీరో పాత్రకు మరింత గౌరవం ఏర్పడేది. కానీ తమ సిద్ధాంతాలకు, ఆచారణలకు విరుద్ధంగా ఇందులో చూపించేసరికి జనం జీర్ణించుకోలేకపోయాను. ఇక చిరంజీవి లాంటి వ్యక్తికి బలమైన విలన్‌ను ఇందులో పెట్టలేదు. గురుకులం విద్యార్థులతోనూ, బసవతోనూ, చివరిలో రాథోడ్‌తోనూ అతను పోరాడినట్టు చూపించినా... సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఓ బలమైన ప్రత్యర్థి లేకుండా పోయాడు.

చిరంజీవి, రామ్ చరణ్ తొలిసారి పూర్తి స్థాయి పాత్రలను ఇందులో చేశారు. దాంతో సహజంగానే వారి పాత్రల మధ్య బలమైన బంధం ఉండాలని అభిమానులు కోరుకుంటారు. కానీ ఓ నక్సలైట్ కొడుకుకి, దళ నాయకుడికి మధ్య ఉండే బంధాన్నే చూపించారు. పైగా ఇరవై యేళ్ళ పాటు ఓ గూడెంలో పెరిగిన కుర్రాడిపై ఆచార్య అపారమైన ప్రేమ చూపించడం అనేది అసహజంగా ఉంది. రాథోడ్ మైనింగ్ వ్యాపారాలకు గతంలోనే ఆచార్య దళం చెక్ పెట్టిందని మాటల మధ్యలో చెప్పినా, ఆ అంశా లను బలంగా చూపించలేదు. ఆచార్య తాజా వైరం సిద్ధా మరణం కారణంగానే అన్నట్టుగా చూపించారు. అలాంటప్పుడు వారి మధ్య ఏదో ఒక ఎమోషనల్ బాండింగ్‌ను చూపించాల్సింది. దర్శకుడు ఆ పని చేయలేదు. నటీనటుల విషయానికి వస్తే చాలామందే ప్రముఖ నటీనటులు ఇందులో ఉన్నారు. వారిని సరిగా దర్శకుడు ఉపయోగించు కోలేకపోయాడు. సన్నివేశాలన్నీ అతుకుల బొంతగా వుండటంతో ఎలాంటి ఫీల్ ప్రేక్షకుడికి కలగదు. సాంకేతిక నిపు ణుల పనితనం అడవికాచిన వెన్నెల చందంగా మారి పోయింది. బలహీనమైన కథ, కథనాలు అభిమానుల ఆశలపై నీళ్ళు కుమ్మరించాయి. చిరంజీవి, రామ్ చరణ్ ద్వితీయార్థమంతా తెర మీద కనిపించినా, ఒక్క సన్నివేశం కూడా ఆకట్టుకునేలా లేకపోవడం ఈ సినిమాకు సంబంధించిన పెద్ద మైనస్. కమ్యూ నిజాన్ని, నక్సలిజాన్ని జనం ఎలా అయితే తిరస్కరిం చారో... 'ఆచార్య' పట్ల అదే వైఖరి ప్రదర్శిస్తున్నారు. వెండితెరపై మన హీరోలు లాల్ సలామ్ అని నినది స్తేనూ, కామ్రేడ్ అంటూ దొంగ ప్రేమ చూపిస్తేనూ ప్రేక్షకులు అక్కున చేర్చుకోరని 'ఆచార్య' ఫలితంతో మరోసారి రుజువైంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



జై శ్రీరాం
జై తెలంగాణ
శ్రీ తరుణ్ చుగ్
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి
ముఖ్య అతిథిగా పాల్గొంటారు
ప్రజా సంగ్రామ యాత్ర
రెండవ విడత ప్రారంభంమై ప్రజలను
ఉత్తేజితులను చేస్తూ విజయవంతంగా సాగుచున్న
ప్రజాసంగ్రామ యాత్ర
శ్రీ బండి సంజయ్ కుమార్, ఎం.పి.
చేపట్టిన రెండవ విడత "ప్రజా సంగ్రామ యాత్ర"ను విజయవంతం చేద్దాం
ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేద్దాం
భారతీయ జనతా పార్టీ
తెలంగాణ
భారత్ మాతాకీ జై
ఈ పాదయాత్రలో మీరు కూడా భాగస్వాములు కండి
6359 119 119 నెంబర్‌కు మిస్డ్ కాల్ ద్వారా నమోదు చేసుకోండి
www.prajasangramayatra.com

From:
JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda,
Hyderabad-500027
web : jagritiweekly.com

Publishing on Every Thursday
Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023
RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 28

స్కూల్ ఎడ్యుకేషన్‌లో ప్రభంజనం!
రెసిడెన్షియల్ స్కూలింగ్‌లో సంచలనం!!





ఇపుడు... యన్. కేశవరెడ్డి
స్వీయ పర్యవేక్షణలో...

సరికొత్త ఉత్సాహంతో,,, రెట్టించిన ఆత్మవిశ్వాసంతో...

కేశవరెడ్డి విద్యాసంస్థలు
ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ

తెలుగు రాష్ట్రాలలో 30 అద్భుతమైన స్కూల్ క్యాంపస్‌లు

ఆంధ్రప్రదేశ్ : కర్నూలు : వెంకటరమణ కాలని - 9100032842, 9000978699, సంకల్‌బాగ్ - 9618605123, చిత్తారిస్ట్రీట్ - 9849590406, మేడమ్‌స్ట్రీట్ - 9100032810, ఓల్డ్ క్రిష్ణానగర్ - 9652709444, న్యూ క్రిష్ణానగర్ - 9652709666, శ్రీ లక్ష్మీనగర్ - 9100032806.
నంద్యాల : బాలాజీ కాంప్లెక్స్ - 9959234449, టెక్కె - 7893790606, పాణ్యం - 9000202999.
అనంతపురం : మారుతినగర్ - 7702999049, సాయినగర్ - 9989850099, వడియం పేట - 9618573444.
తిరుపతి : మామండూరు - 7893070222, యం.ఆర్.పల్లి - 9963840999, జయానగర్ - 9618619345, చంద్రగిరి - 7893977723.
చిత్తూరు : న్యూ బాలాజీ కాలనీ - 9100032807, మురుగాని పల్లి - 9100032808, మదనపల్లి : నిమ్మనపల్లి - 7893079444.
కడప : ఎన్.జి.ఓ. కాలనీ - 9701344948. ప్రొద్దుటూరు : వై.యం.ఆర్. కాలనీ - 9618514234, రాజమండ్రి : ధవళేశ్వరం - 7893098883.
శ్రీకాకుళం : ఎచ్చెర్ల - 9618994345, అరసవల్లి - 7893092111, అంపోలు - 9701344952.
తెలంగాణ : హైదరాబాద్ : బాచుపల్లి - 9100032844. మహబూబ్‌నగర్ : అప్పనపల్లి - 9618605345.
వికారాబాద్ : మన్నెగూడ - 7893074111. సంగారెడ్డి : కంది - 9100032843.

అడ్మిషన్లు జరుగుచున్నవి